ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY


అమరావతి

విజయవాడ

20

★★★★★

బుధవారం 2 ఆగస్టు 2017





మీటరెక్కిన జలం

భూగర్భ జలాల్లో పెరుగుదల

- సాధారణ స్థాయిని దాటిన వర్షపాతం
- 20.40 శాతం అదనపు వర్షం
- ఫలిస్తున్న ప్రణాళికలు

6 లో



ఇటీవల కురిసిన వర్షాలు, పట్టిసీమ నుంచి పరుగులు తీసుకుంటూ వస్తున్న గోదారమ్మ 'కృష్ణా'లో భూగర్భ జలాలను ఒక మెట్టు పైకి ఎక్కించాయి. వేసవిలో బావురమన్న బోర్లలో ఇప్పుడు కాస్తోకూస్తో జల కళ కనిపిస్తోంది. జిల్లాలో భూగర్భ జలాల మట్టం సరాసరిన 9.87 మీటర్లకు చేరింది. భూగర్భ జలశాఖ అధికారులు మంగళవారం రీడింగ్ తీసే సరికి జూలై నెల కంటే 1.51శాతం పెరుగుదల కనిపించింది. ఈసారి జిల్లాలో సాధారణ స్థాయికి మించి అదనంగా వర్షపాతం నమోదైంది. గడచిన ఏడాదితో పోల్చి చూస్తే ఈసారి వర్షపాతం ఆశాజనకంగానే కనిపిస్తోంది.

రెండొందలు ఇవ్వలేదని..

బాలింతపై యాసిడ్

- మామూళ్లపర్వంలో ఘోరం
- బెజవాడ ప్రభుత్వాస్పత్రిలో ప్రసవం
- సేవలకు డబ్బులు ఇవ్వలేదని దాడి



యాసిడ్ పడి బాలింత కాలికి గాయం

- మెయిన్‌లో ▶

పర్యవేక్షణ ఏదీ!

- తీసిన సిల్టు ఎక్కడ వేస్తున్నారు?
- ఇష్టానుసారంగా కాంట్రాక్టర్లు
- వర్షాకాలంలో మొదలైన డీసిల్టు



తీసి వదిలేసిన...

డ్రెయిన్‌లో పేరుకుపోయిన సిల్టు...

వర్షాకాలానికి మూడు నెలలు ముందుగా ప్రణాళికలు వేసి కనీసం రెండు నెలల ముందయినా ప్రారంభించాల్సిన డీసిల్టు పనులు సరిగ్గా వర్షాకాలంలో మొదలయ్యాయి. ఇప్పటివరకు ఏం చేశారు? అనేది పక్కన పెడితే ఈ వర్షాకాలంలో సిల్టు పనులు చురుగ్గా ముందుకు సాగుతాయా? అన్నదే అసలు ప్రశ్న. తీసుకున్న కాంట్రాక్టులో 50 శాతానికి మించి పనులు జరగడంలేదన్నది కార్పొరేషన్ వాదన. కానీ బిల్లులు మాత్రం వంద శాతం విడుదలవుతాయి. అసలు తీసిన సిల్టు ఎక్కడ వేస్తున్నారు? తీస్తున్నారా? లేదా? అన్న దిశగా ఏ అధికారి పర్యవేక్షించడం లేదు.

12



ఫుల్‌గా...

● ప్రతికూలంలోనూ తగ్గని మద్యం అమ్మకాలు ● మెరుగ్గానే జూలై ఆదాయం ● ఇంకా పూర్తిస్థాయిలో ప్రారంభం కాని షాపులు 9

ముఖ్యమంత్రిని తప్పుదోవ పట్టిస్తున్నారు

● ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ట్రెజరర్ కేపీ రావు 7

చెత్త బతుకులు

- కాలవ గట్లపైనే జీవితాలు.. పట్టించుకోని అధికారులు
- వీఎంసీ వీరికి పెట్టిన ముద్దు పేరు ర్యాగ్‌పిక్కర్లు
- ఆ రోజు కడుపు నింపుకునేందుకు వెతుక్కుంటున్న శ్రమజీవులు


ఇదే వీరి దినచర్య...

ఆంధ్రజ్యోతి, విజయవాడ : నగరంలో వేల మంది ర్యాగ్ పిక్కర్స్ రోడ్లపై కాగితాలు ఏరుకుంటూ పొట్ట తిప్పలకు పాట్లు పడుతున్నారు. రహదారులను శుభ్రం చేస్తూ నగర వాసులకు ప్రత్యక్షంగా సాయపడుతున్నారు. ఏరుకునే చెత్తలో దొరికే పాడయిన ఆహార పదార్థాలు తదితరాలు ఏరుకుని తినడమే వారికి తెలుసు. కాగితాల సేకరణకు తోపుడు రిక్షాలు అందించాలని కార్పొరేషన్ చుట్టూ, కమిషనర్ చుట్టూ తిరిగి కాళ్ల అరిగిపోయాయంటూ ర్యాగ్ పిక్కర్స్ వాపోతున్నారు.

కనీస సాయం అందక

ర్యాగ్ పిక్కర్స్ అని వినేందుకు ఓ అందమైన పేరు తప్ప ఏ సాయం తమకు అందడం లేదని వారు కన్నీరుమున్నీరవుతున్నారు. పోలీసుల నుంచి ఎదురయ్యే వేధింపుల నుంచి రక్షణ నిమిత్తం ఆరు నెలల క్రితం గుర్తింపు కార్డులను అందించారు. కార్పొరేషన్ నుంచి కనీస వేతనం కోరుతూ ఎన్ని సార్లు అర్జీలు పెట్టుకున్నా.. కనకరించని వీఎంసీ అధికారులు ఆ అర్జీలను బుట్టదాఖలుచేశారు. కనీసం తోపుడు రిక్షాలు అయినా అందించాలంటూ దీనంగా అడుగుతున్న వారి వైపు నిలబడే నాయకులే కరువయ్యారు.

ముప్పై ఏళ్లుగా ఈ చెత్తే ఆధారం



ముప్పై ఏళ్లుగా ఈ చెత్త సేకరణే ఆధారం. ఉండటానికి ఇళ్లులేవు. గతంలో అరండల్ పేటలోని కాలువగట్లపై ఉండేవాళ్లం. 15-16 ఏళ్ల క్రితం ఆ ఇళ్లు పీకేశారు. ఈ కాలువగట్లపైనే ఉంటున్నాం. పాత వంతెనలపై నిద్ర.

- పెద్దల మరియా, ర్యాగ్ పిక్కర్

పిల్లల్ని అంగన్‌వాడీ స్కూళ్లలో వదులుతాం



నెలకు రూ.నాలుగు వేలు వస్తాయి. అంగన్‌వాడీ స్కూల్లో పిల్లల్ని వదిలి పనులకు వెళ్తుంటాం. నెలకు ఎంతో కొంత జీతంగా ఇప్పించాలని కార్పొరేషన్‌కు కాగితాలు పెట్టుకున్నాం. కానీ సమాధానం లేదు. **- దాసరి తిరుపతమ్మ**

నీడలేని దుస్థితి

ఆ బడుగు జీవులు కాలువ ఒడ్డున ఉన్న చెట్ల నీడన తల దాచుకుంటున్నారు. పసిబిడ్డలను వీధి కుక్కల పక్కన కూర్చోబెట్టి పనులకు వెళ్తున్నారు. కుక్కలతోనే ఆ పసికందుల సావాసం. కనీసం ఇళ్లు కేటాయిస్తే తలదాచుకుంటామంటూ బతిమాలుతున్నా కనికరం చూపించడం లేదని వాపోతున్నారు.

జీవన విధానం

ఉదయం 4.30 గంటలకు మొదలయ్యే జీవన యానం.. సూరీడు నడినెత్తికి వచ్చే వరకు సాగుతూనే ఉంటుంది. అప్పటివరకు కాగితాలను, చెత్తను సేకరిస్తూ, వచ్చిన వాటితోనే ఆ రోజు గడిచేది. ఒకరికి నలుగురు తోడైతే తలా ఓ రూపాయి కూడగట్టుకుని రెండు పూటలకూ సరిపడేలా వంట చేసుకుంటారు. ఎపుడయినా నీచు ఆహారాలు తినాలనిపిస్తే మాత్రం ఏ మార్కెట్ వద్దకో వెళ్లి అడుగు బొడుగు మిగిలిన మాంసపు వ్యర్థాలతో నాన్-వెజ్ వండుకుని తింటుంటారు.


నగరం వారి సామ్రాజ్యం. చెత్తే లక్ష్మీ ప్రసాదం. కాలువ గట్లే వాళ్లకు ఇంద్రభవనాలు, నడిరోడ్డే పట్టె మంచాలు. చెత్త సేకరణ ద్వారా వచ్చే ఆదాయమే జీవనాధారం. దక్కిన మెతుకులే పంచభక్షపరమాన్నాలు. సాయమందించడమే తప్ప తీసుకోవడం తెలీని ఆ శ్రమజీవులకు నగర పాలక సంస్థ పెట్టిన ముద్దుపేరు ర్యాగ్ పిక్కర్స్. తినేందుకు తిండి లేక, ఉండేందుకు నీడ లేక పుట్టిన పసి పిల్లలను వీధి కుక్కల పక్కన కూర్చోబెట్టి తెచ్చిన చెత్తను నాలుగు మెతుకులుగా మార్చుకునేందుకు ఆ కష్టజీవులు నానాయాతన పడుతున్నారు. రేషన్‌కార్డులు లేవు, ఓటరుకార్డులు తప్ప, ఉండేందుకు ఇళ్లులేవు. నిద్రలేచింది మొదలు నగరాన్ని శుభ్రపరిచే ఆ కడుపులకు కనీసం రేషన్ బియ్యం ఇచ్చేదిశగా కూడా అధికార యంత్రాంగం అడుగులు వేయడంలేదు. పాపం కష్టపడుతున్నారు అంటూ జాలి చూపి ఐడీ కార్డులను మాత్రం అందజేశారు.


సేకరించిన చెత్తను గ్రేడింగ్ చేస్తూ...


డంపింగ్ యార్డ్‌లో చెత్త ఏరుకుంటూ...


డంప్‌యార్డ్‌లో పేరుకున్న చెత్త

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 11 నుంచి నుంచి సెప్టెంబర్ 21 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : సెప్టెంబర్ 12 నుంచి అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ ఒకటి వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాల కారణంగా ఎటువంటి సేవా టికెట్లు దర్శనాలు, జారీచేయబడవు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

స్టాంపు పేపర్ల విక్రయంలో

మాజీ వెండర్ అక్రమాలు

• మృతి చెందిన వెండర్ పేరిట వేలాది నాన్‌జ్యుడీషియల్ స్టాంపు పేపర్లు
• కోడలి పేరుతో స్టాంపు వెండర్ లైసెన్స్ వినియోగం • షాపుపై విజిలెన్స్ దాడులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

సస్పెండైన స్టాంపు వెండర్ ఒకరు మరణించిన వెండర్ సంతకాలు ఫోర్జరీ చేసి వేలాదిగా నాన్ జ్యుడిషియల్ స్టాంపు పేపర్లు విక్రయిస్తుండగా విజయవాడలో విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు అందిన సమాచారం మేరకు మంగళవారం విజయవాడ గాంధీనగర్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వంద అడుగుల దూరంలో ఉన్న ఒక స్టాంపుల విక్రయదారుని షాపులో తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో పలు ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. వక్కలగడ్డ విఠల్‌రావు ఏడాది క్రితం స్టాంప్ పేపర్లను అధిక ధరలకు విక్రయించడం, పాత స్టాంప్ పేపర్లను విక్రయించడంతో ఆయన వెండర్ లైసెన్సును సస్పెండ్ చేశారు. ఇప్పుడు అతను తన కోడలు గాయత్రి పేరుతో ఉన్న స్టాంపు వెండర్ లైసెన్సును అక్రమంగా వినియోగించుకుంటున్నాడు. దీంతో పాటు గుడివాడలో స్టాంప్‌వెండర్‌గా ఉంటూ, మూడేళ్ల క్రితం చనిపోయిన జస్వంతరావు సంతకాన్ని ఫోర్జరీ చేస్తూ, అతనే స్టాంపులు అమ్ముతున్నట్లుగా కొనుగోలు దారులను నమ్మించి స్టాంపు పేపర్లను విఠల్‌రావు విక్రయిస్తున్నాడు. ఈ విషయం విజిలెన్స్ దృష్టికి రావడంతో విజిలెన్స్ ఎస్పీ రవీంద్రనాథ్, డీఎస్పీ విజయపాల్, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ సంజీవరెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసరావు తదితర సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ సందర్భంలో కొత్తగా ముద్రించిన వివిధ డినామినేషన్ల స్టాంపు పేపర్లు వేలాదిగా కనిపించాయి. వీటిలో చాలా వాటిపై చనిపోయిన జస్వంతరావు విక్రయించినట్లు రాసి ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా డీఐజీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈ స్టాంపు పేపర్లు రిజిస్ట్రేషన్లకు రావని, అగ్రిమెంట్లు రాయించుకుంటారని చెప్పారు. తాము చలానా కట్టారా? లేదా? అనేదే చూస్తామని తెలిపారు. స్టాంపులపై నంబర్లను చూడడం జరుగుతుందని, అప్పుడు అవి నిజమైనవా కావా అని తెలుస్తుందన్నారు. విఠల్‌రావు నంబర్లను మార్చి వేస్తున్నట్లుగా కూడా గుర్తించామని విజిలెన్స్ అధికారులు తెలిపారు. విఠల్‌రావుపై క్రిమినల్ కేసు నమోదు చేస్తున్నామని, కోడలు గాయత్రిపై శాఖాపరమైన చర్యలు తీసుకుని లైసెన్సు రద్దు చేయనున్నట్లు చెప్పారు. విఠల్‌రావు విక్రయిస్తున్న ఫోర్జరీ సంతకం స్టాంపులు ఇతర జిల్లాల్లో కూడా ఉన్నాయని తెలుస్తోంది.



స్టాంపుల షాపులో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

శివారు ప్రాంతాలపై డేగకన్ను

• నిరంతర ప్రక్రియగా కార్డెన్ అండ్ సెర్చ్ • గొడవలకు పాల్పడితే రౌడీషీట్లు తెరుస్తాం
• షీటర్లు అల్లర్లకు పాల్పడితే పీడీ యాక్ట్: లా అండ్ ఆర్డర్ డీసీపీ టి.క్రాంతిరాణా

అజిత్‌సింగ్‌నగర్: నేరస్థుల షెల్టర్ జోన్‌గా మారిన శివారు ప్రాంతాలపై డేగ కన్ను పెడతామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని నగర లా అండ్ ఆర్డర్ డీసీపీ టి.క్రాంతిరాణా స్పష్టం చేశారు. అజిత్‌సింగ్‌నగర్, పాయకాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతర ప్రక్రియగా కార్డెన్ అండ్ సెర్చ్ కార్య క్రమం నిర్వహిస్తామన్నారు. గొడవలకు పాల్పడే వారిపై రౌడీషీట్లు తెరుస్తామని, అల్లర్లకు పాల్పడే రౌడీషీటర్లపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని హెచ్చరించారు. నార్త్ జోన్ పరిధిలోని సత్యనారాయణపురం, అజిత్‌సింగ్‌నగర్, పాయకాపురం పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లు, నేరస్థులు, గంజాయి బ్యాచ్‌కు మంగళవారం అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ ఒక్కొక్కరి వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు రౌడీషీట్లు ఎందుకు తెరిచారో అడిగి తెలుసుకున్నారు. సత్ప్రవర్తనతో మెలిగితే రౌడీషీట్లు ఎత్తివేస్తామని, తోక జాడిస్తే కత్తిరిస్తామని హెచ్చరించారు. అనంతరం డీసీపీ మీడియాతో మాట్లాడుతూ నగరానికి దూరంగా ఉన్న శివారు ప్రాంతాలను నేరస్థులు కేంద్రంగా చేసుకున్నారని, వారి భరతం పట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద ప్రత్యేక బీట్లు ఏర్పాటు చేయడంతో పాటు రాత్రి సమయాల్లో నేరాలను నియంత్రించేందుకు స్పెషల్ టీంలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నార్త్ ఏసీపీ శ్రావణి, పాయకాపురం, సత్యనారాయణపురం సీఐలు ఎం.డి.సహేరా, ఎం. సత్యనారాయణ, ఎస్సైలు పాల్గొన్నారు.



రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న డీసీపీ టి.క్రాంతిరాణా, నార్త్ ఏసీపీ శ్రావణి

అజిత్‌సింగ్‌నగర్‌కు సమర్థుడినే పంపిస్తాం

అజిత్‌సింగ్‌నగర్ సీఐ నియామకంపై మీడియా వివరణ కోరగా సమర్థుడైన సీఐను స్టేషన్‌కు పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏదిఏమైనా శివారు ప్రాంతాల్లో నిఘా ముమ్మరం చేస్తామని, అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపే విధంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు నడుస్తునట్లు డీసీపీ చెప్పారు.

నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి

వన్‌టౌన్: శివారు ప్రాంతాలైన జక్కంపూడి కాలనీ, ఇబ్రహీంపట్నం, భవానీపురం తదితర ప్రాంతాల్లో నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించినట్లు డీసీపీ క్రాంతి రాణా టాటా తెలిపారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వన్‌టౌన్, టూటౌన్, భవానీపురం, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లకు సంబంధించిన 80 మంది రౌడీషీటర్లకు మంగళవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ జోన్ పరిధిలోని స్టేషన్లలో 136 మంది రౌడీషీటర్లు ఉన్నారన్నారు.

వారి రికార్డులను అప్‌డేట్స్ చేస్తామని, 60 సంవత్సరాల వయస్సు దాటిన రౌడీషీటర్ల పేర్లను పరిశీలించి తొలగిస్తున్నట్లు తెలిపారు. జక్కంపూడి కాలనీ, ఇన్నర్ రింగ్ రోడ్డు వై.జంక్షన్ వంటి చోట్ల సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేస్తామన్నారు. కార్టెన్‌సెర్చ్, ఆపరేషన్ నైట్ సేఫ్టీ కార్యక్రమాల్లో భాగంగా అనుమానితులను అదుపులోకి తీసుకుని వారి నేర ప్రవృత్తిని బట్టి కొత్తగా కొందరిపై రౌడీషీట్లు తెరిచేందుకు కూడా పరిశీలిస్తున్నామన్నారు. వెస్ట్‌జోన్ ఏసీపీ జి.రామకృష్ణ, సీఐలు కాశీవిశ్వనాథ్, ఎన్.ఎస్.వి.కె.దుర్గారావు, పలువురు ఎస్సైలు పాల్గొన్నారు.

బాలికపై ఆటోడ్రైవర్ అత్యాచారం

జి.కొండూరు: అభం శుభం తెలియని బాలిక (13)పై ఓ కామాంధుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. మండల పరిధిలోని వెల్లటూరుకు చెందిన కొసనం సర్వేశ్వరరావు (35) ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు. జూలై 16న తన ఇంటి పక్కన ఆడుకుంటున్న బాలికకు సర్వేశ్వరరావు మాయమాటలు చెప్పి ఎవ్వరూ లేని సమయం చూసి ఆటో ఎక్కించుకుని కుంటముక్కలలోని మామిడి తోటల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. కొద్ది రోజుల నుంచి బాలికకు అనారోగ్యంగా ఉండటంతో కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి ప్రశ్నించారు. జరిగిన విషయాన్ని బాలిక బయటపెట్టింది. దీంతో ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితుడిపై 376, పోక్స్ ప్రత్యేక చట్టం కింద కేసు నమోదు చేసి ఎస్సై డి.రాజేష్ దర్యాప్తు చేస్తున్నారు.

అర్బన్ డిప్యూటీ తహసీల్దార్ సస్పెన్షన్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

విజయవాడ: అర్బన్ డిప్యూటీ తహసీల్దార్ కె.మస్తాన్‌పై సస్పెన్షన్ వేటు ప డింది. ధ్రువీకరణ పత్రం కోసం వచ్చిన మహిళను చెరపట్టే యత్నం చేసి రిమాండ్‌లో ఉన్న అర్బన్ డిప్యూటీ తహసీల్దార్ మస్తాన్‌ను ఆ ఉచ్చు నుంచి బయటప డేసే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ఆంధ్రజ్యోతిలో మంగళవారం ప్రచురిం చిన రాజీ డ్రామా కథనానికి అధికారులు స్పందించారు. మస్తాన్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ డివిజనల్ అధికారి నివేదిక ప్రకారం మస్తాన్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

నలుగురిపై చీటింగ్ కేసు

కానూరు (పెనమలూరు): ఇల్లు విక్రయించే విషయంలో భార్యాభర్తలను మోసగించిన నలుగురిపై పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. విజయవాడ మాచవరానికి చెందిన కట్టా ఫణిభార్గవ్ భార్యతో కలిసి కానూరు గౌరీ శంకర్ నగర్‌లోని తాడిశెట్టి రామారావు మూడంతస్తుల ఇల్లు కొనుగోలు చేశారు. కొనుగోలు చేసే ముందు తన ఇంటిపై బ్యాంక్ రుణం ఉందని చెప్పగా ఫణిభార్గవ్ బ్యాంకు రుణం తీర్చి మిగిలిన సొమ్ము ఇంటి యజమానికి చెల్లిం చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆ తరువాత ఇంటిపై కోర్టు ఎటాచ్‌మెంట్ ఉందని మరో ఇద్దరికి సొమ్ము బాకీ ఉన్నారని తేలింది. దీంతో ఇంటి యజ మానిని ప్రశ్నించగా అతను మాటమార్చాడు. బాధితుడు ఫణిభార్గవ్ ఫిర్యాదు మేరకు తాడిశెట్టి రామారావు భార్య లక్ష్మి, మరో ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆటోడ్రైవర్ అదృశ్యం

చిట్టినగర్: ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు కొత్తపేట పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. భీమనవారిపేటకు ఆటో డ్రైవర్ క్రాంతి కుమార్ గత నెల 27న ఇంటికి నుంచి బయటకు వెళ్లాడు. అప్పటి నుంచి తిరిగి రాలేదు. దీంతో భార్య రాగిణి బంధువులు, స్నేహితులు ఇళ్లలో వెతికినా ఆచూకీ లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాల ప్రహరీ మరమ్మతులకు వితరణ

దుగ్గిరాలపాడు(జి.కొండూరు): మండలంలోని దుగ్గిరాలపాడు గ్రామంలో ఎంపీపీ పాఠశాల ప్రహరీ మరమ్మతుల నిమిత్తం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కిలారు సత్యనారాయణ రూ.10 వేలు వితరణగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంపసాల వెంకట కృష్ణారావు, ఈమని శివ శంకరప్రసాద్, కోపూరు రమేష్, ఉపాధ్యాయురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర:
గౌతమ్‌నంద

బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమా

గొల్లపూడి: గ్రామాల్లో బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని మంత్రి దేవినేని ఉమా పిలుపునిచ్చారు. విజయవాడ జలవనరుల శాఖ కార్యాలయంలో మంగళవారం రాత్రి నియోజకవర్గ పోలింగ్ బూత్ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో కిందిస్థాయి వరకు తీసుకువెళ్లాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్నడూ లేని విధంగా ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పింఛన్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు, దీపం, రహదారులు, డ్రెయిన్లు, చెరువుల పూడికతీత పనులు, కాలువల మరమ్మతులు ఇలా అన్ని అభివృద్ధి పనులను కోట్లాది రూపాయలతో గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబుతో చింతలపూడి ఎత్తిపోతలకు త్వరలో భూమిపూజ నిర్వహిస్తామని, పట్టిసీమ తరహాలో ఏడాదిలోపు పూర్తి చేసే దిశగా పనులు జరుగుతాయని వివరించారు. బెల్టు షాపులు పూర్తి స్థాయిలో కట్టడి చేయాలని దీనిపై ముఖ్యమంత్రి స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు గ్రామాల్లో పలు చోట్ల రహదారి, డ్రెయినేజీ సమస్యలు ఉన్నాయని సభ్యులు మంత్రి ఉమా దృష్టికి తీసుకురాగా వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పాదయాత్ర చేపడతానని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు తయారు చేసుకోవాలి

- డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జ్యోతి రమణి



రైతు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డీడీఏ జ్యోతిరమణి

రెడ్డిగూడెం: రైతులు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విత్తనాలను సొంతంగా తయారుచేసుకోవడం వలన అధిక దిగుబడులు సాధించుకోవచ్చని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జ్యోతి రమణి పేర్కొన్నారు. మండల పరిధిలోని రంగాపురం పంచాయతీ కార్యాలయంలో విజయవాడ రైతుశిక్షణాకేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరైన సమయంలో తక్కువ ఖర్చుతో, నాణ్యమైన విత్తనం తయారుచేసుకోవడం కోసం ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందని తెలిపారు. రైతులు శుద్ధి చేసిన విత్తనాన్ని వాడుకోవడం ద్వారా విత్తనం ద్వారా సంక్రమించే తెగుళ్లను అరికట్టవచ్చన్నారు. భూమిలో సేంద్రియ కార్బనం పెంచుకోవడానికి పచ్చిరొట్ట ఎరువులు వేసుకోవాలన్నారు. ప్రస్తుతం వరిపొలాల్లో పీక పురుగు, ఆకుచుట్టు పురుగు నివారణకు మందులు వాడాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి ఉషాకుమారి, కె.సంధ్యారాణి, జన్మభూమి కమిటీ సభ్యులు పాతచాట, కృష్ణారెడ్డి, వ్యవసాయ విస్తరణాదికారి తోయజాక్షుడు, రైతులు పాల్గొన్నారు.

అంతర్గత రహదారులకు మోక్షం

- గొల్లపూడిలో రూ.9.46 కోట్లతో 49 రోడ్ల నిర్మాణం
- తుది దశలో పనులు
- త్వరలో మంత్రి ఉమాచే ప్రారంభం

గొల్లపూడి: దశాబ్దాలుగా అభివృద్ధికి దూరంగా ఉన్న గొల్లపూడి అంతర్గత రహదారులకు మోక్షం లభించింది. గ్రామ పరిధిలో ఏకకాలంలో 49 రహదారుల నిర్మాణం పూర్తి చేస్తున్నారు. దాదాపుగా రూ.9.46 కోట్ల వ్యయంతో పనులు జరుగుతున్నాయి. గ్రామం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు కొన్ని రహదారులు అభివృద్ధికి నోచుకోలేదు. గోతులతో అధ్వానంగా ఉండేవి. చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారి నడిచేందుకు కూడా వీలు లేకుండా ఉండేవి. అయితే ఉపాధి నిధులతో ప్రభుత్వం రహదారుల నిర్మాణం చేపట్టడంతో ఈ రోడ్లకు మోక్షం లభించింది. ఉపాధి నిధులు, ప్రజల భాగస్వామ్యం, పంచాయతీ నిధులతో మంత్రి దేవినేని ఉమా ఆదేశాల మేరకు రహదారుల నిర్మాణాలను అధికారులు చేపట్టడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు మొత్తం దాదాపుగా అన్ని పూర్తి అయిపోయాయి.



దళితవాడలో నిర్మించిన సీసీ రోడ్డు

8.97 కిలోమీటర్ల మేర అభివృద్ధి

గ్రామ పరిధిలో 8.97 కిలోమీటర్ల మేర రోడ్లను అభివృద్ధి చేశారు. దళితవాడకు వెళ్లే ముస్తాబాద కాలువ వెంబడి ఉన్న రహదారి అధ్వానంగా ఉండేది. దానిని ఇప్పుడు పూర్తి చేశారు. చాలా అందంగా రహదారిని తీర్చిదిద్దారు. త్వరలో కాలువ వెంబడి మొక్కలు నాటనున్నారు.



అయ్యప్పస్వామి గుడి వెనుక ప్రాంతంలో నిర్మిస్తున్న రోడ్డు

పనులు తుది దశకు చేరుకున్నాయి



గ్రామ పరిధిలో నిర్మిస్తున్న రోడ్లు మొత్తం తది దశకు చేరుకున్నాయి. మంత్రి ఉమా సూచనల మేరకు ప్రజాప్రతినిధులు రహదారుల నిర్మాణానికి కసరత్తు చేసి అనతి కాలంలో పూర్తి చేశారు. గ్రామంలో అధ్వానంగా ఉన్న 49 రోడ్లు గుర్తించి పూర్తి చేస్తున్నాం

- జి.బి.శ్రీనివాసరావు, గొల్లపూడి కార్యదర్శి

మంత్రి ఉమాకు కృతజ్ఞతలు



మంత్రి ఉమా గొల్లపూడి గ్రామాన్ని దత్తత తీసుకున్న తరువాత గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది. ఏక కాలంలో ఇన్ని రోడ్లు పూర్తి చేయటం ఇదే ప్రథమం. గ్రామస్థుల తరపున మంత్రి ఉమాకు కృతజ్ఞతలు.

- వల్లమూడి జగన్మోహనరావు,
విజయవాడ రూరల్ మండలాధ్యక్షుడు

సమస్యల పరిష్కారానికే మీ ఇంటికి-మీ భూమి

మైలవరం: మండలంలోని కీర్తిరాయనగూడెంలో మంగళవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మీ ఇంటికి-మీ భూమిలో రైతుల నుంచి 34 అర్జీలు స్వీకరించారు. భూమి సమస్యల్ని పరిష్కరించి సభలో పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేశారు. సమస్యాత్మకమైన 34 భూ సమస్యలపై అర్జీలను ఇవ్వాల్సిందిగా రైతులను తహసీల్దార్ శివయ్య కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రాము, రెవెన్యూ సిబ్బంది, దేవాదాయ శాఖాధికారి జయప్రకాష్‌బాబు పాల్గొన్నారు.

చెవుటూరు(జి.కొండూరు)లో మండలంలోని చెవుటూరు గ్రామంలో మంగళవారం మీ ఇంటికి-మీ భూమి, హౌసింగ్ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా 18 మంది రైతులు మీ ఇంటికి-మీ భూమిలో అర్జీలు పెట్టుకున్నారు. ప్రజా సాధికార సర్వే ప్రకారం చెవుటూరు గ్రామంలో 350 మందికి ఇళ్లు లేవని తేలింది. వారి పేర్లను గ్రామ సభలో అధికారులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కె.సుధారాణి మాట్లాడుతూ రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం ద్వారా అధికారులను గ్రామాలకు రప్పించి అక్కడిక్కడే రైతుల సమస్యల్ని పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామ సభలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కుమార్, టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



కీర్తిరాయనగూడెంలో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ శివయ్య

రెడ్డిగూడెంలో రైతులు తమ భూమి వివరాల్లోని తప్పులను సవరించుకోవడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కార్యక్రమం మీ ఇంటికి-మీ భూమి అని మండల ప్రత్యేకాధికారి ఆంజనేయరెడ్డి పేర్కొన్నారు. మండలపరిధిలోని ముచ్చనపల్లి గ్రామంలో రెవెన్యూ అధికారులు మంగళవారం మూడో విడత మీ ఇంటికి-మీ భూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1బీ పత్రాల్లో తప్పులు ఉంటే వాటిని సవరించుకోవడానికి గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో 62 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ శివకుమార్ తెలిపారు. 35 మందికి ఈ గ్రామసభలో నూతనంగా పాస్ పుస్తకాలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తోటకూర నారాయణరావు, ఎంపీడీవో బి.వి రామకృష్ణనాయక్, సర్పంచ్ రాంబాబు, కేశిబాబు, రాజా పాల్గొన్నారు.



ముచ్చనపల్లి గ్రామ సభలో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ శివకుమార్

గురుకుల విద్యార్థులకు వ్యాక్సిన్

ఇబ్రహీంపట్నం: స్థానిక కొండపల్లి ఏపీటీడబ్ల్యూ బాలికల గురుకుల పాఠశాల, ఏపీ ఎంపీ బాలబాలికల పాఠశాలలో ఎమ్మార్ వ్యాక్సిన్‌ను మంగళవారం విద్యార్థులకు వేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ అధికారులు మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలు తట్టు, రుబెల్లా వ్యాధుల బారిన పడకుండా వ్యాక్సిన్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ దీనిని ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు. పాఠశాలలో 200 మందికి పైగా వ్యాక్సిన్ అందించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆషా వర్కర్స్, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి

నియోజకవర్గ పరిధిలో వ్యాక్సిన్ల కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 8వ తేదీ వరకు టీకాలు కొనసాగనున్నాయి. 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికి తప్పనిసరిగా మీజిల్స్-రుబెల్లా(ఎమ్మార్) వ్యాక్సిన్ వేయించాలని వైద్యులు తెలియజేశారు. వ్యాక్సిన్ వేయించడం ద్వారా పిల్లలకు పొంగు, తట్టు, న్యుమోనియా వంటి వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు.

మైలవరం: ఒక్క టీకాతో న్యూమోనియా, తట్టు, పొంగు లాంటి వ్యాధుల నుంచి పిల్లలను రక్షించవచ్చని పీహెచ్‌సీ డాక్టర్ ప్రతాప్ తెలిపారు. చిన్న పిల్లలకు సోకే ప్రాణాంతక వ్యాధులపై తల్లిదండ్రులు అప్రమతంగా ఉండాలన్నారు.

కొండపల్లి పాఠశాలలో..

ఇబ్రహీంపట్నం: కొండపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కొండపల్లి జడ్పీ బాలుర పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ఎంపీపీ చీదిరాల ప్రసూన ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

గొల్లపూడి హైస్కూల్లో..

గొల్లపూడి: గొల్లపూడి హైస్కూల్లో విద్యార్థులకు వైద్య సిబ్బంది టీకాలు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ అప్పారావు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల నుంచి కాపాడాలి

వెల్లటూరు(జి.కొండూరు): పిల్లలకు విధిగా ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించి పొంగు, తట్టు నుంచి వారిని కాపాడాలని టీడీపీ వెల్లటూరు గ్రామ అధ్యక్షుడు పచ్చిగోళ్ల రామారావు పేర్కొన్నారు. స్థానిక ఎంపీయూపీ పాఠశాలలో మంగళవారం ఎమ్మార్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో గంధం శ్రీనివాసరావు, కారుకొండ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు షరీఫ్ పాల్గొన్నారు.

రెడ్డిగూడెం మెయిన్ పాఠశాలలో..

రెడ్డిగూడెం: స్థానిక మెయిన్ పాఠశాల్లో ఎమ్మార్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి ఆంజనేయరెడ్డి ప్రారంభించారు. పంచాయతీ పరిధిలో 1126 మందికి వ్యాక్సిన్ వేసినట్లు వైద్యాధికారిణి సరళ తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణనాయక్ పాల్గొన్నారు.


మైలవరంలో టీకా వేస్తున్న వైద్యాధికారి


కొండపల్లిలో..


వెల్లటూరులో..


రెడ్డిగూడెంలో..

రైతు క్షేమమే ప్రభుత్వ ధ్యేయం


కవులూరులో రైతుకు జింక్ అందిస్తున్న టీడీపీ నేతలు

కవులూరు(జి.కొండూరు): రైతు క్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ సీనియర్ నేత జువ్వా రామకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని కవులూరు పీఏసీఎస్‌లో రైతులకు ఉచితంగా జింక్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సబ్సిడీపై లభించిన జింకు, బోరాన్‌లను ప్రభుత్వం ఉచితంగా రైతులకు అందించడం అభినందనీయమన్నారు. రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం చాలా పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలును ప్రభుత్వం అందుబాటులో ఉంచుతుందన్నారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు తాడికొండ భాస్కరరావు, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకూరి గంగాధరరావు, సునీల్, భోగినేని సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు


కట్టుబడిపాలెంలో ప్రధాన డ్రెయినేజీకి పూడిక తీస్తున్న కూలీలు

కట్టుబడిపాలెం(జి.కొండూరు): మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో కొద్ది రోజులుగా పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పంచాయతీ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కూలీలు ప్రధాన డ్రెయినేజీలో పూడిక తీస్తున్నారు. గ్రామం మొత్తం బ్లీచింగ్ చల్లించారు. పనులను సర్పంచ్ దాసరి కమల, కార్యదర్శి విజయ్‌కుమార్‌లు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా పరిసరాలు పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.

విద్యార్థులు ఫుల్.. బస్సులు నిల్

● కళాశాలల సమయంలో తక్కువగా ఆర్టీసీ సర్వీసులు ● విద్యార్థులకు ఇక్కట్లు


ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌లో ఫుట్‌బోర్డుపై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న విద్యార్థులు

ఇబ్రహీంపట్నం: కళాశాలల సమయంలో సరిపడా ఆర్టీసీ బస్సులు లేకపోవటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలో 12 గ్రామాలకు చెందిన విద్యార్థులు నిత్యం విజయవాడలోని వివిధ కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు. ప్రధానంగా కొండపల్లి, ఇబ్రహీంపట్నం గ్రామాల నుంచి సుమారు 15 వేల మంది విద్యార్థులు నిత్యం విజయవాడకు రాకపోకలు సాగిస్తున్నారు. వీరంతా ఉదయం 7.30 గంటల నుంచి 9 గంటల మధ్య కళాశాలలకు బయలుదేరతారు. ఆ సమయంలోనే ఇబ్రహీంపట్నం డిపో బస్సులు తక్కువగా తిరుగుతుండటం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదకరం అని తెలిసినా వెనక బస్సు వస్తుందో రాదోనన్న ఉద్దేశ్యంతో వచ్చిన బస్సులోనే వేలాడుతూ కళాశాలకు చేరుకుంటున్నారు. ఈ క్రమంలో పలు సార్లు విద్యార్థులు కింద పడి గాయాలు పాలైన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇబ్రహీంపట్నం డిపో పరిధిలో మొత్తం 85 బస్సులు పైగా తిరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్వీసులు పెంచిఇబ్బందులను నుంచి గట్టెక్కించాలని విద్యార్థులు కోరుతున్నారు.

పౌష్టికాహారంపై అవగాహన పెంచుకోవాలి

● ఆహారజ్యోతి కార్యక్రమంలో అధికారులు

మైలవరం: ప్రతిఒక్కరూ పౌష్టికాహారంపై అవగాహన పెంచుకోవాలని ఎంపీడీవో హరిహరనాథ్ పేర్కొన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో చేపట్టిన ఆహారజ్యోతి పౌష్టికాహారం తయారీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అందుబాటులో దొరికే చిరుధాన్యాలతో తక్కువ ఖర్చుతో ఎక్కువ శక్తినిచ్చే పదార్థాలను సొంతంగా తయారు చేసుకోవాలన్నారు. డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ తీసుకునే ఆహారంలో సమతుల్యత ఉండాలన్నారు. ఏఎన్ఎంలకు, డ్వాక్రా, మహిళా టీచర్లకు చిరుధాన్యాలతో పోషకాహారాన్ని తయారుచేసే విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీవో లలితకుమమారి, ఎంపీపీ లక్ష్మీ, జడ్పీటీసీ సభ్యుడు రాము, సర్పంచ్ కృష్ణవేణి పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో పౌష్టికాహారంతోనే రక్తహీనతను అరికట్టవచ్చని కేఎల్ విశ్వవిద్యాలయ సహాయ ప్రొఫెసర్ కోన హేమమాలిని పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆహారజ్యోతి కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చీదిరాల ప్రసూన, జడ్పీటీసీ సభ్యురాలు చెన్నుబోయిన రాధ, వైస్ ఎంపీపీ చెరుకూరి వెంకటకృష్ణ, సర్పంచ్ ఆజ్మీరా స్వర్ణ, ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలు, పోషక విలువలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తోటకూర నారాయణరావు, జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణనాయక్, సీడీపీవో ఇందిరా కుమారి తదితరులు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నంలో ఆహారజ్యోతిని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు


మైలవరంలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మి

బిల్డింగ్ వర్కర్ల సభ్యత్వ నమోదు


వర్కర్లకు సభ్యత్వ నమోదు చేయిస్తున్న బాబూరావు

రెడ్డిగూడెం: మండల కేంద్రమైన రెడ్డిగూడెంలో మంగళవారం సీఐటీయూ మైలవరం డివిజన్ మాజీ అధ్యక్షుడు సీహెచ్ బాబూరావు ఆధ్వర్యంలో రూ.5 లక్షల ఇన్సూరెన్స్, ఇతర సౌకర్యాలు అందేలా బిల్డింగ్ వర్కర్స్‌ను వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా చేర్పించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క కార్మికుడిని వెల్ఫేర్ బోర్డులో చేర్పించేందుకు గ్రామ గ్రామాన తిరిగి కృషి చేస్తానని, ప్రభుత్వం బిల్డింగ్ వర్కర్స్‌కు 60 ఏళ్లు దాటిన తరువాత రూ.2 వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సాల్మన్‌రాజు పాల్గొన్నారు.



- ఒక మీటరెక్కిన 'జలం'
- భూగర్భ జలాల్లో 1.51 మీటర్ల పెరుగుదల
- సాధారణ స్థాయి దాటిన వర్షపాతం
- 20.40శాతం అదనపు వర్షం
- ఫలిస్తున్న ప్రణాళికలు



ఆశా'జల'కం..

ఎన్ని మీటర్లు	భూగర్భ జలాలు ఉన్న ప్రాంతాలు
● 0 - 3 మీటర్ల లోపు	19.60 శాతం
● 3 - 8 మీటర్ల లోపు	37.30 శాతం
● 8 మీటర్లకు పైబడి	43.10 శాతం

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

ఇటీవల కురిసిన వర్షాలు, పట్టిసీమ నుంచి పరుగులు తీసుకుంటూ వస్తున్న గోదారమ్మ ప్రభావంతో 'కృష్ణా'లో భూగర్భ జలాలను ఒక మెట్టు పైకి ఎక్కించాయి. వేసవిలో బావురమన్న బోర్లలో ఇప్పుడు కాస్తోకూస్తో జల కళ కనిపిస్తోంది. కృష్ణా జిల్లాలో భూగర్భ జలాల మట్టం సరాసరిన 9.87 మీటర్లకు చేరింది. భూగర్భ జలశాఖ అధికారులు మంగళవారం రీడింగ్ తీసేసరికి ఇది నమోదైంది. జూలై నెల కంటే 1.51 శాతం పెరుగుదల భూగర్భ జలాల్లో కనిపించింది. నల్లగొండ, ఖమ్మం జిల్లాలోని వాగుల్లో గడచిన నెల విస్తారంగా వర్షాలు కురిశాయి. దీంతోపాటు జిల్లాలో వర్షాలు బాగా పడ్డాయి. దీంతో కృష్ణా నదికి ఇన్‌ఫ్లో పెరిగింది. అదే సమయంలో పట్టిసీమ నుంచి జూన్ 11వ తేదీ నుంచి 8500 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేశారు. ఈ నీటిని రైవస్, ఏలూరు, బందరు కాలువలకు వదిలారు. దీంతో కాలువలన్నింటిలోనూ 'గోదావరి' పుష్కలంగా కనిపించింది. ఈ సమయంలోనే కృష్ణా నదికి ఎగువ ప్రాంతంలో వర్షాలు బాగా కురిసి, ఇన్‌ఫ్లో పెరగడంతో పట్టిసీమ జలాలను కొద్దిరోజులపాటు నిలిపివేశారు. ఇన్‌ఫ్లో తగ్గిన తర్వాత మళ్లీ పట్టిసీమ పంపింగ్ మొదలుపెట్టారు. వర్షాకాలం వచ్చినా కాలువల్లో తగినంత నీరు లేకపోవడంతో విలవిలలాడిన రైతాంగం పట్టిసీమ నీరు రావడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

కృష్ణా జిల్లాలో 2016 ఆగస్టులో భూగర్భ జలాలు 9.18 మీటర్లకు చేరాయి. అదే సంవత్సరం నవంబర్ నెలలో ఇది 8.34 మీటర్లుగా నమోదైంది. ఈ ఏడాది మే నెలలో భూగర్భ జలాల స్థాయి 11.38 మీటర్లుగా నమోదైంది. అంటే గడచిన ఏడాది కంటే నాలుగు మీటర్ల దిగువకు జలాలు పడిపోయాయి. జూలైలో ఇది కాస్తంత మెరుగుపడి 9.59 మీటర్లకు చేరింది. మంగళవారంనాటికి జిల్లాలో భూగర్భ జలాల స్థాయి 9.87 మీటర్లుగా నమోదైంది.

గతం నష్టం... ప్రస్తుతం అధికం

జిల్లాలో అట్టడుగుకు పడిపోయిన భూగర్భ జలాలు ఒక మీటరు పైకెక్కడానికి వర్షపాతమూ దోహదపడింది. ఈసారి జిల్లాలో సాధారణ స్థాయికి మించి అదనంగా వర్షపాతం నమోదైంది. గడచిన ఏడాదితో పోల్చి చూస్తే ఈసారి



వర్షపాతం

ఆశాజనకంగానే కనిపిస్తోంది. జిల్లాలో సాధారణ వర్షపాతం 312.90 మిల్లీమీటర్లు. 2016 ఆగస్టులో 0.69శాతం వర్షపాతం తక్కువగా నమోదవ్వగా, నవంబర్‌లో 1.53శాతం తక్కువగా నమోదైంది. ఈ ఏడాది కురిసిన వర్షాలు ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేశాయి. కొంతలో కొంత వరకు ఉత్తమం అనిపించాయి.

ఈ ఏడాదిలో జూలై నెలాఖరు నాటికి జిల్లాలో 376.80 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అంటే సాధారణ వర్షపాతం కంటే ఇది 20.40 మిల్లీమీటర్ల ఎక్కువ. దీంతో కాలువలు, చెరువుల్లోకి నీరు చేరింది. దీనికితోడు జిల్లాలో ఇంకుడుగుంతలను విరివిగా ఏర్పాటు చేయడంతో చాలా వరకు వర్షపునీరు భూమిలోకి చేరింది. వీటి ఫలితంగా భూగర్జ జలాలు 1.51 మీటర్లకు చేరాయి.


ముసునూరుకు (చింత)లపూడి

జిల్లాలో భూగర్భ జలాల విషయంలో దారుణమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది ముసునూరు మండలం. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో వంద ప్రాంతాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పడిపోయాయి. వాటిలో ముసునూరు మండలం ఒకటి. ఇక్కడ భూగర్భ జలాలు 100 నుంచి 200 అడుగుల కిందికి పడిపోయాయి.

ఇక్కడ గుక్కెడు నీళ్ల కోసం వందల అడుగుల లోతుకు బోర్లు వేసుకుంటేనే గానీ నీళ్ల చుక్కలు పైకి రాని పరిస్థితి. ఈ మండలానికి కృష్ణా జలాలను ప్రవహింప చేయడానికి వేంపాడు మేజర్ కాలువను ముప్ఫై ఏళ్ల క్రితం తవ్వారు. నాగార్జునసాగర్ నుంచి నీరు రాకపోవడంతో ఈ కాలువ తవ్వకాలకే పరిమితమైంది. ముసునూరు మండలంలోని జలాల చింతకు చింతలపూడి ఎత్తిపోతల పథకమే పరిష్కారమని ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా గోదావరి జలాలను తీసుకొస్తే చాలా వరకు సాగు, తాగునీటి సమస్య పరిష్కారమవుతుందని ప్రజలు చెబుతున్నారు. ఆగస్టు నెలలో చింతలపూడి ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

బదిలీలలు!

- కనిపించడం లేదు.. వినిపించడం లేదట!
- 40శాతం అంగవైకల్యాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ బదిలీలు
- ప్రిఫరెన్షియల్ కేటగిరి కోసం ఉపాధ్యాయులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు
- తప్పుడు సర్టిఫికెట్లు పుట్టించిన 300 మంది!
- గుంటూరు సమీపంలోని ఉపాధ్యాయులే అక్రమాలకు ఆద్యులు!



గుంటూరు(విద్య):

- ఆయన రోడ్డు మీద బండి మీద వెళ్ళేటప్పుడు 60 కిలో మీటర్ల వేగంతో వెళ్తాడు. బదిలీ విషయానికి వచ్చేసరికి తనకు దీర్ఘదృష్టిలోపం ఉందంటూ పత్రాలు తీసుకువచ్చారు.
- మరో ఉపాధ్యాయుడుకి నిన్న మొన్నటివరకు రెండు చెవులు బాగానే పనిచేశాయి.. బదిలీల విషయం వచ్చేసరికి మాత్రం తనకు 40శాతం వినికిడి లోపం ఉందంటూ ఉందంటూ తప్పుడు ధ్రువీకరణ పత్రాలు తీసుకువచ్చారు.
- మరో ఉపాధ్యాయుడు తన తల్లిదండ్రులకు మానసిక సమస్యలు ఉన్నాయంటూ సర్టిఫికెట్ తెచ్చారు.

ఇలా ఒకటి కాదు రెండు కాదు.. వందల సంఖ్యలో ఉపాధ్యాయులు తమకు దృష్టి, చెవుడు అంటూ సర్టిఫికెట్లు తీసుకుని వచ్చి ప్రిఫరెన్సియల్ కేటగిరిలో బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం జీవో నెంబర్ 50 ద్వారా 40శాతం అంగవైకల్యం ఉన్న వారు ప్రిఫరెన్షియల్ కేటగిరిలోకి వస్తారని జారీ చేసిన ఉత్తర్వులు అత్యధిక మంది దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. మూడు రోజుల నుంచి జరుగుతున్న ఎస్టీటీ(సెకండరీ గ్రేడ్ టీచర్స్) బదిలీల్లో ఈ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఏకంగా 300 మందికిపైగా ఉపాధ్యాయులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు తెచ్చుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో సూదర ప్రాంతాల్లో ఎన్నో సంత్సరాల నుంచి పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కోరుకున్న ప్రాంతంలో పోస్టింగ్ రాక మానసిక వేదన అనుభవిస్తున్నారు. జిల్లాలో 3,500పైగా ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఆయా స్కూల్స్‌లో పనిచేసే దాదాపు 4,500మంది ఉపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ కావాల్సిఉంది. బదిలీలకు ముందే ప్రత్యేక కేటగిరీ సర్టిఫికెట్లపై కలెక్టర్ స్థాయిలో ఫిర్యాదులు రావడంతో ఆయన వెంటనే స్పందించి 70శాతం అంగవైకల్యం ఉన్న వారి సర్టిఫికెట్లపై విచారణకు ఆదేశించారు. దీంతో అనేకమంది తమ ధ్రువీకరణ పత్రాలను వాసస్ తీసుకున్నారు. దీని తరువాత వచ్చిన జీవో నెంబర్ 50ని అడ్డుపెట్టుకుని పలువురు భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

ప్రాధాన్యం ఎందుకంటే..

ప్రిఫరెన్సియల్ కేటగిరిలో ఉన్న ఉపాధ్యాయుల్ని ముందుకు కౌన్సెలింగ్‌లో పిలుస్తారు. దీంతో వారు మంచి ప్రాంతాల్లోని స్కూల్స్‌లో పోస్టులు కోరుకుంటారు. తరువాత వచ్చే వారికి ఇటువంటి అవకాశం ఉండదు. ఈ తప్పుడు ధ్రువీకరణ పత్రాలు పెట్టినవారివల్ల ప్రధానంగా దాచేపల్లి, వినుకొండ, బొల్లాపల్లి, అచ్చంపేట, పల్నాడులోని మారు మూల ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులు నష్టపోయారు.

ఆ పది మండలాల వారే చక్రం తిప్పుతున్నారా?

బదిలీ కౌన్సిలింగ్‌లో ప్రతిసారి గుంటూరు సమీపంలోన పది మండలాల ఉపాధ్యాయులు చక్రం తిప్పుతారనే ఆరోపణలు ఉన్నాయి. వారు ప్రభుత్వ ఆస్పత్రిలో సిబ్బందిని మేనేజ్ చేసి తప్పుడు ధ్రువీకరణ పత్రాలు తెచ్చుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వాటిని కౌన్సెలింగ్ చూపి గుంటూరు సమీపంలోని పెదకాకాని, తాడికొండ, తుళ్ళూరు, అమరావతి, వట్టిచెరుకూరు,తాడేపల్లి, మేడికొండూరు, చేబ్రోలు, పత్తిపాడు, గుంటూరు రూరల్ ప్రాంతాల్లోని స్కూల్స్‌కు బదిలీ అయ్యేలా ముందస్తు ప్రణాళిక చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలా ఆ పది మండలాల్లో మొత్తం 1,500 మంది ఉపాధ్యాయులు సిండికేట్‌గా మారి ఇతర ప్రాంతాల నుంచి ఉపాధ్యాయుల్ని ఆయా మండలాలకు రాకుండా అడ్డుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కొసమెరుపు ఏమిటంటే ఓ ఉపాధ్యాయ సంఘం నేత తనకు చూపు బాగా లేదని, మరొక ఉపాధ్యాయ సంఘం నాయకురాలు తనకు వినపడటం లేదని సర్టిఫికెట్లు తెచ్చుకుని ప్రిఫరెన్షియల్ కేటగిరిలో బదిలీ అయినట్లు ఆరోపణలు ఉన్నాయి.

సంఘాల ఆందోళనను పట్టించుకునే వారేరి.....

ఉపాధ్యాయుల బదిలీ కౌన్సిలింగ్‌లో భాగంగా ప్రత్యేక కేటగిరి(ప్రిఫరెన్షియల్ కేటగిరి బదిలీపై ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరావు వ్యక్తం చేశాయి. ప్రిఫరెన్షియల్ కేటగిరిలో చేరడానికి 40శాతం అంగవైకల్యం కలిగి ఉండవచ్చు అని ఇచ్చిన సడలింపు కారణంగా నిజమైన అర్హులు నష్టపోయారని సంఘాల నేతలు ఇప్పటికే ఫిర్యాదు చేశారు. కౌన్సిలింగ్‌కు సిద్ధం అయిన సమయంలో జీవో నెంబర్ 50 విడుదల చేసి ఈ అవకాశం కల్పించారని పేర్కొన్నారు. దీన్ని అదనుగా చేసుకుని కొంతమంది దళారులు సర్టిఫికెట్లు ఇప్పించారని ఆరోపించారు. ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.10వేల నుంచి రూ.15వేలు వసూలుచేశారని పేర్కొన్నారు. ప్రాధాన్యం సర్టిఫికెట్లులో ఉన్న లోపాలను నిగ్గుతేల్చాలని, అనర్హతలు ఉండి నష్టపోయిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆదివాసీల ఆరోగ్యానికి రక్ష

● గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించడమే లక్ష్యం

● 565 గిరిజన పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను నియామకం ● సాంఘిక, గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనందబాబు





కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, యాప్‌ను విడుదల చేస్తున్న మంత్రి నక్కా ఆనందబాబు, చిత్రంలో ఎమ్మెల్యే మోదుగుల, ఎమ్మెల్సీ రామకృష్ణ

ఆంధ్రజ్యోతి, గుంటూరు : రాష్ట్రంలో ఆదివాసీల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని సాంఘిక, గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గిరిజన గురుకుల పాఠశాలలో 'ఆదివాసీల ఆరోగ్యం' ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గుంటూరులోని ఏటీ అగ్రహారం 13వలైనులోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన 'స్వస్థ్' మొబైల్ యాప్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరైన వైద్యం, పోషకాహారం, పరిశుభ్రమైన పరిసరాల అందజేయడం ఆదివాసీ ఆరోగ్యం కార్యక్రమ లక్ష్యమన్నారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు జరిపి వారిలో తీవ్రమైన వ్యాధులు, జబ్బులు ఉన్న వారికి ఆసుపత్రులలో మెరుగైన సదుపాయాలు అందజేయడం, పోషకాహార లోపంతో బాధపడే విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం, రోజు మందులు అందజేస్తున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలో సుమారు 565 గిరిజన పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను నియమించి వారి ద్వారా విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు, పోషక విలువలతో కూడిన ఆహారం అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

రోజు సంబంధిత హెల్త్ వాలంటీర్ పర్యవేక్షించి వారి యొక్క సమాచారాన్ని 'స్వస్థ్' అను మొబైల్ యాప్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేస్తారని మంత్రి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కోన శశిధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేటు పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వం సంక్షేమ గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్యనందించడంతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆదివాసిలు మౌలిక సదుపాయాలకు దూరంగా పేదరికంలో జీవనం గడుపుతున్నారని, వారిలో చదువు, ఆరోగ్య సూత్రాలపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ మేధస్సు, ఆరోగ్యం రెండూ ఉంటేనే దేశం బాగుపడుతుందన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ కమిషనర్ పద్మజ, గిరిజన గురుకుల పాఠశాలల సెక్రటరి వాసు, డీఎస్పీ సరిత తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

నేడు వర్సిటీ పాలక మండలి సమావేశం

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పాలక మండలి సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు పరిపాలన భవనంలో జరుగుతుందని వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ తెలిపారు. విద్య, విషయక, పరిశోధన, ఉద్యోగుల సంక్షేమానికి అవసరమైన అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

సమావేశంలో చర్చించే అంశాలు

పాలక మండలి సమావేశంలో చర్చించే అంశాలు ఇలా ఉన్నాయి. అందులో ప్రధానంగా గత ఏడాది మే నెలలో ఆంధ్రజ్యోతి ప్రధాన సంచికలో ఏఎన్‌యూపై ప్రచురించిన అవినీతి కథనాలపై విచారణ కమిటీ ఇచ్చిన నివేదికపై పాలక మండలి సభ్యులు చర్చించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన అప్పటి కమిటీ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ చక్రపాణి, తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య విజయలక్ష్మి, ఉన్నత విద్యామండలి డిప్యూటీ డైరెక్టర్ కృష్ణమూర్తిలు నివేదికను వర్సిటీకి అందజేశారు. ఈ నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. నూటా, విభాగ వినతి మేరకు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ జీవోలను వర్సిటీలో అమలు చేసేందుకు నిర్ణయం తీసుకోనున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన జీవో నెంబరు 41 ప్రకారం విశ్వవిద్యాలయంలో 97 అధ్యాపక పోస్టుల భర్తీకి సంబంధిత జీవోను అడాప్ట్ చేయనున్నారు. ఆర్కిటెక్చర్, హిస్టరీ విభాగంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ పి.సుధాకర్, కిరణ్‌కుమార్‌లపై ఇచ్చిన ఆచార్య జయశ్రీ నివేదికను పాలక మండలి ముందు ఉంచనున్నారు. ఇటీవల వర్సిటీలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన ఉద్యోగుల స్థానంలో వారి కుటుంబసభ్యులతో కారుణ్య నియామకాలు పాలక మండలి ఆమోదం తెలుపనుంది. వైద్యాధికారి కాంట్రాక్టు ప్రాతిపదికన వేతనాలు చెల్లింపు, వర్సిటీకి అవసరమైన వాహనాల కొనుగోలు, అనుబంధ ఒంగోలు కేంద్రంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సమావేశంలో వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్, రెక్టార్ ఆచార్య కేఆర్ఎస్ సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్, పాలక మండలి సభ్యులు హాజరుకానున్నారు.

నేడు సీఆర్డీయే ఈసీ సమావేశం

ఆంధ్రజ్యోతి, అమరావతి: ఏపీసీఆర్డీయే ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) సమావేశం బుధవారం జరగనుంది. వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయ సముదాయంలో నిర్వహించనున్న ఈ మీటింగ్‌లో రాజధానికి సంబంధించిన వివిధ కీలక ప్రాజెక్టులపై నిర్ణయాలు తీసుకుంటారని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగే సీఆర్డీయేపై సమీక్షా సమావేశం అనంతరం ఈ భేటీ జరగనుంది.

దుర్గగుడి అభివృద్ధికి రూ.రెండు కోట్ల విరాళం

ప్రకటించిన అజ్ఞాత భక్తుడు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: విజయవాడ దుర్గగుడి అభివృద్ధి పనులకు ఒక అజ్ఞాత భక్తుడు రూ.రెండు కోట్ల విరాళాన్ని ప్రకటించినట్లుగా దేవస్థాన వర్గాలు మంగళవారం తెలిపాయి. ఈ భక్తుడు తన పేరుగానీ, ఊరుగానీ చెప్పలేదంటున్నారు. ఆలయంలో జరుగుతున్న పనులను పరిశీలించి, దేనికి ఎంత వ్యయం అవుతుందన్న దానిపై అంచనా వేసి సుమారు రూ.రెండు కోట్లు తన వంతు విరాళంగా ఇస్తానని ప్రకటించినట్లుగా సమాచారం.

ఎన్నికలలోపు జగన్ జైలుకే..

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ఎన్నికలలోపు వైఎస్ జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న స్పష్టం చేశారు. విజయవాడలోని ప్రభుత్వ అతిథి గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్‌కు అధికార దాహం ఎంత ఉందో అర్థమవుతోందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఎవరైనా ప్రజల బాగుకోరి వర్షాలు పడాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటారని, కానీ జగన్ తాను సీఎం కావాలని రెండు సంవత్సరాలపాటు యాగాలు చేయించనుండడం చూస్తే హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ సీఎం కావాలని పగటి కలలు కంటున్నారని, ఆ కల నెరవేరకముందే ఎన్నికల నాటికి ఆయన జైలు ఊచలు లెక్కించనున్నారని తెలిపారు. ఓట్ల కోసం బైబిల్ పట్టుకోవడం, సీఎం కావడం కోసం యాగం చేయడం చూస్తుంటే ఎంతో హాస్యంగా ఉందని తెలిపారు. రోజా కూడా అవగాహన లేకుండా ఇష్టానుసారం మాట్లాడుతున్నారని తెలిపారు. ప్రజలను మభ్యపెట్టడానికి అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. తండ్రి చనిపోతే కన్నీళ్ళు పెటుకోని జగన్, పట్టిసీమ నీళ్ళు వస్తుంటే కంటినీరు పెట్టుకుంటున్నారని తెలిపారు. జగన్‌పై ఉన్న కేసులపై త్వరగా తీర్పు ఇవ్వాలని కోరుతూ, సుప్రీంకోర్టు ముఖ్య న్యాయమూర్తికి త్వరలో లేఖ రాస్తామని తెలిపారు. జగన్‌కు రాజకీయ గురువు కేసీఆర్ అని, ఆయన ఎన్ని సర్వేలు చేయించినా టీడీపీ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రిని తప్పుదోవ పట్టిస్తున్నారు

● ఒకటి అర క్రీడలు, క్రీడాకారులకే ప్రోత్సాహకాలు

● పూజారి శైలజ, నీలంశెట్టి లక్ష్మీని ప్రభుత్వం ఆదుకోవాలి

● గోపీచంద్, ఎల్వీ సుబ్రహ్మణ్యం మాటకే ప్రాధాన్యం

● ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ట్రెజరర్ కేపీ రావు



కేపీ రావు

ఆంధ్రజ్యోతి, విజయవాడ/లబ్బీపేట స్పోర్ట్స్: క్రీడా రంగంపై తప్పుడు సమాచారంతో ముఖ్యమంత్రిని తప్పుదోవ పట్టిస్తున్న వారి ఆటలు చెల్లవని, ఇదే కొనసాగితే ప్రత్యక్ష పోరాటానికి కూడా సిద్ధమేనని ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ట్రెజరర్ కేపీ రావు అన్నారు. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. రాష్ట్రంలోని పలు క్రీడల్లో ఎంతోమంది క్రీడాకారులు ప్రతిభను చాటుతున్నా.. కేవలం ఒకటి, అర క్రీడలకు సంబంధించిన వారికి మాత్రమే ప్రోత్సాహకాలు అందిస్తున్నారని, అందుకు పూజారి శైలజ, నీలంశెట్టి లక్ష్మీలే నిదర్శనమని పేర్కొన్నారు. గోపీచంద్ అకాడమీకి రూ. 15 కోట్ల స్థలాన్ని ప్రభుత్వం అందిస్తుందని, వారికి స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎల్వీ సుబ్రహ్మణ్యం క్షేత్రస్థాయిలో సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. మిగిలిన క్రీడలకు రూ.3 కోట్ల చొప్పునయినా సహకారం అందిస్తే మరిన్ని పతకాలు సాధిస్తారని అభిప్రాయపడ్డారు. గోపీచంద్ కంటే సీనియర్ శిక్షకులు రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నారని, వారందరినీ ప్రోత్సహించాలని కోరారు. కబడ్డీ క్రీడ నేడు ఈ స్థాయిలో ప్రచారం పొందడానికి తానే కారణమన్నారు. అన్ని క్రీడా సంఘాల్లో వయసు మళ్లిన వాళ్లు కూడా స్వచ్ఛందంగా పదవుల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఒలింపిక్ అసోసియేషన్ పేరున కొంతమంది వ్యక్తులు చేసిన మోసాలపై తాను హైకోర్టుకు వెళ్లగా, నకిలీ పాన్ కార్డులను రుజువులుగా చూపించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. దానిపై హైకోర్టు సీరియస్ అవుతూ పది రోజుల్లో పూర్తి నివేదికను అందించాల్సిందిగా ఇన్‌కం ట్యాక్స్ శాఖను ఆదేశించింది. అలాంటి అసోసియేషన్‌కు ఎంపీ గల్లా జయదేవ్ సహకారమందించడం దురదృష్టకరమన్నారు.

కృష్ణా జిల్లా నూతన ఒలింపిక్ కమిటీ ఎన్నిక

సమావేశంలో భాగంగా జిల్లా ఒలింపిక్ కమిటీ ఎంపిక జరిగింది. కమిటీ సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి. అధ్యక్షుడిగా యలవర్తి శ్రీనివాస్, సెక్రటరీగా బి.శివరావు, ట్రెజరర్‌గా బి.సుగుణరావు, ఉపాధ్యక్షుడిగా జె.వెంకటేశ్వరావు తదితరులను ఎంపికచేశారు.

సమస్యలను పరిష్కరించండి

లింగాయపాలెం రైతుల డిమాండ్

తుళ్లూరు: రైతుల సమస్యలు పరిష్కారం అయ్యాకే భూసేకరణపై సదస్సులు నిర్వహించాలని లింగాయపాలెం రైతులు కోరారు. మంగళవారం లింగాయపాలెం లాండ్ పూలింగ్ కార్యాలయంలో భూ సేకరణపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గ్రామ కంఠాలు, భూ విస్తీర్ణ సమస్యలు తెల్చాలన్నారు. లాండ్ పూలింగ్‌కు రెండు సర్వే నెంబర్లలో భూమిని తీసుకొని ఒక సర్వే నెంబర్ భూమికే కౌలు ఇస్తామంటున్నారని చెనుమోలు శ్రీనివాసరావు అనే రైతు వాపోయాడు. రైతుల అభ్యంతరాలను మినిట్‌బుక్‌లో నమోదు చేయాని డీసీ ఉమాదేవిని రైతులు కోరారు. అభ్యంతరాలను నమోదు చేసుకొని తర్వాత మినిట్‌బుక్‌లో నమోదు చేసి ఉన్నతాధికారులకు విన్నవిస్తామని ఆమె రైతులకు చెప్పారు. రైతులు పట్టుపట్టడంతో సమావేశాన్ని వాయిదా వస్తున్నట్లు ప్రకటించారు. రైతు నాయకులు అనుమోలు గాంధీ, చంద్రశేఖర్, వెంగళరెడ్డి, తహసీల్దార్ శివరామమూర్తి పాల్గొన్నారు.

ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రికి దుర్గగుడి స్థలం!

ఆంధ్రజ్యోతి, విజయవాడ: విజయవాడకు సమీపంలోని తాడిగడపలో ఉన్న ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థాన దత్తత దేవాలయానికి సంబంధించిన సుమారు ఐదెకరాల భూమిని లీజుకు ఇచ్చే విషయాన్ని త్వరగా పరిష్కరించాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించినట్లుగా తెలిసింది. క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఓ సమావేశంలో ఈ విషయంపై అధికారులను ఆరా తీశారు. దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి పోరంకిలో సీతా రామచంద్రస్వామి దత్తత ఆలయానికి చెందిన ఐదు ఎకరాల భూమిని 33 ఏళ్లపాటు ఏడాదికి ఒక ఎకరాకు రెండున్నర లక్షల చొప్పున లీజుకు ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నారు. దీనికి సంబంధించిన డాక్యుమెంట్లలో సాంకేతికంగా ఇబ్బంది తలెత్తడంతో చాలా నెలలుగా ఇది పెండింగులో పడింది.



స్వామివారి పూజలో భక్తులు

హనుమాన్ ఆలయానికి భక్తుల తాకిడి

హనుమాన్‌జంక్షన్: శ్రావణ మంగళవారం కావడంతో ప్రసిద్ధి చెందిన అభయాంజనేయస్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామున నుంచే దేవాలయానికి భక్తుల తాకిడి పెరిగింది. శ్రావణ మంగళవారం సందర్భంగా దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు మారేపల్లి సీతారామానుజాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏలూరుకు చెందిన అడ్వకేట్ మంచినపల్లి శ్రీనివాస్ స్వామివారికి గజమాల వేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఛైర్మన్ పి. రామారావు స్వీయ పర్యవేక్షణ నిర్వహించారు.

స్వామివారిని దర్శించుకున్న మంత్రి ఆనందబాబు



స్వామివారిని మంగళవారం ఉదయం మంత్రి నక్కా ఆనంద్‌బాబు దర్శించుకున్నారు. విజయవాడ నుంచి పశ్చిమగోదావరి జిల్లా వెళుతూ మార్గ మధ్యలోని జంక్షన్‌లో ఆయన కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆయనకు జంక్షన్‌లో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు అట్లూరి రమేష్, దేవాలయం ఛైర్మన్ పావులూరి రామారావు, సుంకర సతీష్, పెదపాడు జడ్పీటీసీ సభ్యురాలు కూరపాటి మార్తమ్మ, సర్పంచ్ కొత్తూరి రంగమ్మ, ఎంపీపీ మోరు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

సివిల్ అసిస్టెంట్, సర్జన్ల పోస్టులకు

కౌన్సెలింగ్ నేడు

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

సివిల్ అసిస్టెంట్, సర్జన్ల పోస్టుల నియామకంపై వివాదం తలెత్తడంతో వాయిదా పడిన కౌన్సెలింగ్‌ను తిరిగి బుధవారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం జరిగిన కౌన్సెలింగ్ తతంగంపై ప్రభుత్వ వైద్యుల సంఘం అభ్యంతరం తెలియజేసింది. ఇదే విషయాన్ని మంత్రి కామినేని శ్రీనివాస్‌కు కూడా తెలియజేశారు. ఈ మేరకు మంత్రి, ఉన్నతాధికారుల నుంచి సానుకూల స్పందన రావడంతో తిరిగి కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం 10.30 నుంచి కౌన్సెలింగ్ జరగనుంది. ఇతర స్పెషాలిటీలకు సంబంధించి మధ్యాహ్నం నుంచి గొల్లపూడిలోని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కార్యాలయంలో కౌన్సెలింగ్ జరుగుతుందని ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమం డైరక్టర్ అరుణకుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

దుర్గగుడి మూసివేత 7న

వన్‌టౌన్ : చంద్రగ్రహణం సందర్భంగా ఈ నెల ఏడున దుర్గామల్లేశ్వరస్వామి ఆలయం మూసివేయనున్నట్లు ఆలయ ఈవో ఎ.సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రావణ శుద్ధపౌర్ణమి 7వ తేదీ రాత్రి 10.50 నుంచి రాత్రి 12.52 నిమిషాల వరకు చంద్రగ్రహణం ఏర్పడుతున్న సందర్భంగా ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయం మూసివేయనున్నట్లు ఈవో పేర్కొన్నారు. అందులో భాగంగా సోమవారం అమ్మవారికి మహానివేదన జరిపిన అనంతరం నుంచి రాత్రి మూడు గంటల వరకు ఆలయం మూసివేయనున్నారు. ఆలయ శుద్ధి, అమ్మవారి సంప్రోక్షణ అనంతరం ఎనిమిదవ తేదీ ఉదయం నుంచి భక్తులకు సర్వదర్శనం ఏర్పాటు చేయనున్నట్లు ఈవో పేర్కొన్నారు.

ప్రభుత్వ ధరకే ఇసుక రవాణా చేయాలి

విజయవాడ: ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇసుక రవాణా చేయాలని జేసీ గంధం చంద్రుడు సూచించారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఇసుక లారీ యజమానులు, లారీ ఓనర్సు ఆసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇసుక వినియోగదారుల నుంచి అధికంగా రవాణా చార్జీలు వసులు చేస్తున్నట్లు అభియోగాలు రాకుండా చూడాలన్నారు. ఇసుక రవాణాకు సంబంధించి లారీ యజమానికి ప్రభుత్వ పరంగా న్యాయం జరిగే విధంగా సహకారం అందించడం జరుగుతుందన్నారు. ప్రతీ లారీ రోజుకు నాలుగు ట్రిప్‌లు వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సాగునీరు ఆగింది.. ఆనందం ఆవిరైంది

- అయోమయంలో రైతన్న
- ఏలూరు కాల్వకు నీరు విడుదల చేయాలని వినతి



తగ్గుముఖం పట్టిన ఏలూరు కాలువ

హనుమాన్‌జంక్షన్: ఈ ఏడాది ఖరీఫ్‌కు జూన్‌లోనే పట్టిసీమద్వారా సాగునీరు విడుదలవడంతో ఆనందం వ్యక్తం చేసిన రైతాంగానికి కొద్దికాలంలోనే సాగునీరు ఆగిపోవడంతో ఆనందం ఆవిరైంది. సాగుపై ఆందోళనలో పడ్డారు. ఏలూరు కాలువ కింద ఆయకట్టు రైతన్నలు సాగునీటికోసం ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏలూరు కాలువ కింద బాపులపాడు మండలంలో 6,380 హెక్టార్లలో వరి సాగవుతోంది. ఈ ఏడాది ఇప్పటికే మూడు వేల హెక్టార్‌లలో వరినాట్లు పూర్తయ్యాయి. మెట్టప్రాంతంలో 800 హెక్టార్లు ఉండగా, అక్కడ కూడా కొంతమేరకే వరినాట్లు పూర్తయ్యాయి. గోదావరి జలాలను పట్టిసీమద్వారా కృష్ణాడెల్టాకు విడుదల చేయడంతో ఏలూరుకాలువకు కూడా నీరు విడుదల చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు కాలువకు నీటి సరఫరా నిలిపివేశారు. దీంతో పంటకాలువలకు నీరు అందని పరిస్థితి ఏర్పడింది. కాకులపాడు చానల్ కింద వందలాది ఎకరాల రైతాంగం నారుమళ్లు పోసుకుని నాట్లకు సిద్ధంగా ఉన్నారు. కాలువకు నీరు తగ్గించడం, వర్షాలు కురవకపోవడంతో రైతులు కాలువ నీటికోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నారుమళ్లు ముదరకముందే నీరు సక్రమంగా అందించాలని రైతాంగం కోరుతోంది. ఇతర కాలువలతో సంబంధం లేకుండా ఏలూరు కాలువకు కనీసం వెయ్యి క్యూసెక్కుల నీరు విడుదల చేయాలని ఏపీ రైతు సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. గత ఏడాది సాగునీటి సరఫరా లేకపోవడం వల్ల ఏలూరు కాలువ కింద బాపులపాడు మండలంలో వరిపంటకు రైతులు స్వస్తి చెప్పారు. సాగునీటి సరఫరా నిలిపివేతతో రైతాంగం అయోమయంలో పడింది.

దుర్గా ఫ్లైవోవర్ పనులు వేగంగా సాగాలి

కలెక్టర్ బి.లక్ష్మీకాంతం



ఫ్లైవోవర్ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

విజయవాడ: దసరా ఉత్సవాలకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా దుర్గా ఫ్లై వోవర్ పనులు శరవేగంగా సాగాలని సంబంధిత సోమా కంపెనీ కాంట్రాక్టర్ ప్రతినిధులను కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదేశించారు. భవానీపురం సమీపంలో జరుగుతున్న ఫ్లైవోవర్ నిర్మాణం పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన సోమా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతూ నిర్మాణం పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కూలీలను అధిక సంఖ్యలో తీసుకొని 24 గంటలు పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దసరా ఉత్సవాల సమయంలో భక్తుల తాకిడిని దృష్టి ఉంచుకొని నిర్మాణంలో ప్రధాన పనులను త్వరగతి న పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఫ్లై వోవర్ పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నా రని, పనుల నిర్వహణలో అశ్రద్ధను సహించ నన్నారు. రాజధాని అమరావతికి ప్రతిష్టాత్మకంగా నిలిచే విధంగా దుర్గా ఫ్లైఓవర్ నిర్మాణం జరగాలని సూచించారు. ఆర్డీవో ఎస్.హరీష్, సోమా కంపెనీ ఇంజనీర్లు ఆయన వెంట పాల్గొన్నారు.

తప్పులు లేకుండా రిటర్న్ దాఖలు చేయాలి

జీఎస్టీపై అవగాహనా సదస్సులో సీఏ రవికిశోర్



సదస్సులో ప్రసంగిస్తున్న సీఏ రవికిశోర్, హాజరైన అకౌంటెంట్లు, పన్ను సలహాదారులు

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

జీఎస్టీ విధానంలో రివర్స్ చార్జ్ మెకానిజంపై అకౌంటెంట్లకు, పన్ను సలహాదారులకు అవగాహన అవసరమని చార్టర్డ్ అకౌంటెంట్ రవికిశోర్ చెప్పారు. ఎంబీవీకే భవన్‌లో జిల్లా అకౌంటెంట్లు, పన్ను సలహాదారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జీఎస్టీపై అవగాహనా సదస్సు జరిగింది. ఈ సదస్సులో రవికిశోర్ మాట్లాడుతూ ఈ విధానంలో రివర్స్ చార్జ్ మెకానిజంపై పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. వాస్తవంగా ఈ మెకానిజం ఇంతకుముందు కూడా ఉందని, అయితే దీనిని ఇప్పుడు విడదీశారని చెప్పారు.

ఇందులో ముఖ్యమైన విషయం చార్టర్డ్ అకౌంటెంట్ రూ. పదివేలు ఫీజు తీసుకుంటే దానిపై పడిన జీఎస్టీ పన్నును కూడా ఎస్సెస్పీ నుంచే వసూలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. వాస్తవంగా గత రెండు మూడు రోజులుగా సర్వీస్ ప్రొవైడర్లు పనిచేయని కారణంగా రిటర్న్‌లు దాఖలు చేయలేని పరిస్థితి ఉందని, అయితే అకౌంటెంట్లు రిటర్న్‌లు అప్‌డేట్ చేసుకుని సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇప్పుడు రిటర్న్‌లు దాఖలు తప్పులు లేకుండా చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. వాస్తవంగా చెప్పాలంటే దేశవ్యాప్తంగా ఒక నెలలో మూడువందల కోట్ల మందికి సంబధించిన రిటర్న్‌లను అప్‌లోడ్ చేయడానికి సర్వీస్ ప్రొవైడర్లు కూడా తమ సామర్థ్యాన్ని ఇంకా పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రతి ఒక్క పన్ను చెల్లింపుదారుడు సరైన సమయంలో పన్నులు చెల్లించాలని తెలిపారు. టాలీ సంస్థకు చెందిన సుబ్బారావు, సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు వైద్య సేవలందించేందుకు ఇప్పటివరకు ప్రభుత్వ నిబంధనలు ప్రతిబంధకాలుగా మారాయి. ఈ తలనొప్పి మాకెందుకులే అంటూ బాధితులను ఆదుకునేందుకు జనం కూడా వెనకడుగు వేస్తున్నారు. తాజాగా ప్రమాద బాధితులకు సాయం చేసేవారికి అనుకూలంగా సుప్రీంకోర్టు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇది ప్రమాద బాధితులకు సాయం చేసేవారికి అండగా నిలుస్తోంది.

● వారికి సాయం చేస్తే వేధింపులుండవు
● తక్షణ సాయంపై కేంద్రం సరికొత్త మార్గదర్శకాలు

క్షతగాత్రులను ఆదుకుందాం...



విజయవాడ, సెంట్రల్: ఒకటి కాదు రెండు కాదు.. నగరంలో రోజూ ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరగడం సర్వసాధారణమయ్యాయి. ఈ నేపథ్యంలో క్షతగాత్రులకు వైద్య సేవలందించేందుకు ప్రభుత్వ నిబంధనలు ప్రతిబంధకంగా ఉన్నాయి. బాధితుల అత్యవసర పరిస్థితి చూసి ఎవరైనా స్పందించి ఆసుపత్రిలో చేర్పించినా.. వారిని పోలీసులు విచారణ పేరుతో వేధింపులు ఎక్కువగా ఉండేవి. వివరాలు సేకరించేందుకు గంటల తరబడి నిలిపివేసేవారు. ఇది చాలదన్నట్లు కేసులంటూ కోర్టుల చుట్టూ తిప్పేవారు. ఫలితంగా ఈ నిబంధనల జంజాటం మనకెందుకులే అనుకుంటూ జనం వెనకడుగు వేసేవారు. అందుకే రక్షించడానికి అవకాశం ఉన్నా కూడా ఎవరూ బాధ్యత తీసుకునేందుకు సిద్ధపడేవారు కాదు.

గెజిట్ నోటిఫికేషన్ విడుదల..

రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ సాయం అందించేందుకు వారికి సమీపంలోని ఆస్పత్రికి తరలించేవారికి ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం సరికొత్త నిబంధనలతో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. న్యూఢిల్లీకి చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ సేవ్ లైఫ్ ఫౌండేషన్ ప్రమాద బాధితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ప్రమాద బాధితులకు సాయం చేసేవారికి అనుకూలంగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం ప్రమాద బాధితులకు సాయం చేసేవారు తమ వివరాలను చెప్పకపోయినా.. వారు తీసుకువచ్చిన క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్చుకోవాల్సిందే. వారు తమ వివరాలను వెల్లడించి స్వచ్ఛందంగా కోర్టుకు వచ్చి సాక్ష్యం చెబుతామంటేనే పోలీసులు వారి వివరాలు నమోదు చేసుకోవాలి. లేనిపక్షంలో క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రిలో చేర్పించి రక్షకులు వెళ్ళిపోవచ్చు. ఈ సరికొత్త గెజిట్‌లో ఏఏ నిబంధనలు ఉన్నాయంటే...

పేరు చెప్పనక్కరలేదు..

రోడ్డు ప్రమాద బాధితులను సమీపంలోని ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకురావచ్చు. అతన్ని వైద్యుల పర్యవేక్షణలో ఉంచి వెంటనే వెళ్లిపోవచ్చు. తమ వివరాలు, చిరునామా చెప్పి అక్కడ నుండి వెళ్లిపోవచ్చు. అంతకు మించి ఆస్పత్రి సిబ్బంది రక్షకులను వివరాలు ఏమీ అడగరు. ఉండమని చెప్పరు. రోడ్డు ప్రమాదాల్లో ఇరుక్కున్న వారికి సాయం చేసిన వారి వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పోలీసులు, వైద్యులు ఇతరులకు వెల్లడించకూడదు. ఇలా చేస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటారు.

క్షతగాత్రులకు సత్వరమే వైద్యం..

ప్రమాద బాధితులకు చికిత్స తక్షణం అందించాలి. ఏ వైద్యులైనా ఏ కారణం లేకుండా చికిత్స చేసేందుకు నిరాకరిస్తే అతనిపై ఇండియన్ మెడికల్ కౌన్సిల్ నిబంధనల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవచ్చు. ప్రతీ ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రి నిబంధనలను తక్షణం అమలు చేయాలి.

ఒక్కసారే కోర్టుకు...

ఎవరైనా రోడ్డు ప్రమాదానికి ప్రత్యక్షసాక్షి అయితే కేసు దర్యాప్తులో భాగంగా తన వివరాలను పోలీసులకు అందజేయవచ్చు. వీరు కేసు విచారణలో బాగంగా సాక్ష్యం చెప్పేందుకు ఒకే ఒక్కసారి కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుంది. అతనికి విచారణ పేరిట వేధింపులకు గురిచేయకూడదు. ఎప్పుడు రావాలో సదరు సాక్షికి తెలియజేయాలి. తర్వాత అతన్ని పిలవకూడదు.

ప్రతీ క్షణం అమూల్యమైనదే...

రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే సాయం చేసే వారు చాలా అరుదు. రోడ్డుపై రక్తం కారుతూ ఎవరైనా ఉన్నా మనదేశంలో పట్టించుకోనివారే ఎక్కువ. ఇందుకు కారణం నిబంధనలు కూడా ఒక కారణం అవుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను కాపాడటానికి ప్రతి క్షణం అమూల్యమైనదే. ఈ క్షణాలను గోల్డెన్ అవర్స్‌గా పిలుస్తారు. ఇంతటి క్లిష్టపరిస్థితుల్లో సాయం చేయాలని ఎంత మనసు ఉన్నా నిబంధనలు, కేసుల భయంతో ఎవరూ ముందుకు రాకపోవచ్చు. ఇటువంటి సమస్య లేకుండా క్షణం ఆలస్యం చేయకుండా బాధితులను ఎవరైనా ఆసుపత్రికి తరలించవచ్చు. బాధితులను ఆస్పత్రిలో చేర్పించిన వారిపై కొత్త గెజిట్ ప్రకారం ఏ విధమైన సివిల్, క్రిమినల్ కేసులు పెట్టేందుకు అవకాశం లేదు.

ఫుల్‌గా..

● ప్రతికూలంలోను తగ్గని మద్యం అమ్మకాలు
● మెరుగ్గానే జూలై ఆదాయం

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

లిక్కర్ షాపులన్నీ ప్రారంభించకపోయినా, బెల్టుషాపులు లేకపోయినా మద్యం అమ్మకాలు మాత్రం ఏ మాత్రం తగ్గలేదు. మద్యం సేల్స్‌కు మందుబాబుల ఆదరణ ఆవిధంగా ఉంది. కొత్త లైసెన్సులు పొందిన లిక్కర్‌షాపు యజమానులకు కోర్టు చిక్కులు ఎదురుకావడంతో అనేక ఒడిదుడుకులను ఎదుర్కోవాల్సి వచ్చింది. కొత్త షాపులు ఏర్పాటుకు జూలై 1 నుంచి అనుమతులు ఇస్తూ లైసెన్సులు జారీ చేయగా, షాపులు నెల కొల్పడం కష్టసాధ్యమైంది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం మునిసిపాలిటీల్లో 500 మీటర్లు, మండలాల్లో 220 మీటర్ల వ్యవధిలో జాతీయ, రాష్ట్ర రహదారులకు దూరంగా మద్యం షాపులు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆ యా చోట్ల షాపులు దొరక్క.. స్థలాలు దొరికినా స్థానికుల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో షాపుల ఏర్పాటు సమస్యగా ఏర్పడిన విషయం తెలిసిందే. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి జాతీయ, రాష్ట్ర రహదారుల విషయంలో మార్పులు, చేర్పులు చేయడంతో తుదకు మద్యం దారి రహదారి అయింది. ఈ పరిణామాల నేపథ్యంలో జూలై 20వరకు అరకొరగానే షాపుల ఏర్పాటు జరిగింది. దీనికితోడు బెల్టుషాపులపై ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. ఒక పక్క ఆలస్యంగా నూతన షాపులు ప్రారంభం కావడం, మరో పక్క బెల్టుషాపులు లేకపోవడంతో జూలైలో మద్యం అమ్మకాలపై అనుమానాలొచ్చాయి. అరకొర అమ్మకాలకే ఆనెల పరిమితమవుతుం దని భావించారు. అందుకు ఆస్కారం లేకుండా ఫుల్‌గానే జరిగాయి.

ప్రతికూలంలోను పైచేయి...

మద్యం అమ్మకాలకు జూలైలో దాదాపు ప్రతికూల వాతావరణమే ఎదురైంది. అయినప్పటికీ అమ్మకాల్లో పైచేయిగానే ఉంది. గత ఏడాది జూలైతో పాటే ఈ ఏడాది జూలైలో అమ్మకాలు జరిగాయి. జిల్లాలో మచిలీపట్నం, విజయవాడ రెండు యూనిట్లుండగా ఈ రెండిట్లోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది. మచిలీపట్నం యూనిట్‌లో 175 మద్యం షాపులుండగా వాటిలో 158 షాపులు మాత్రమే ప్రారంభించారు. అలాగే 25 బార్ షాపులకు గాను 21 షాపులు పనిచేస్తున్నాయి. స్థల సమస్యలు, ప్రజల నుంచి అభ్యంతరాలు తదితర కారణాల దృష్ట్యా మిగిలిన షాపులు ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. అయితే షాపుల సంఖ్య తగ్గినప్పటికీ అమ్మకాలు మాత్రం మామూలుగానే సాగాయి.

మచిలీపట్నం యూనిట్‌లో గత నెలకు సంబంధించి లక్షా 17వేల కేసుల లిక్కర్, 42 వేల కేసుల బీరు అమ్మకాలు జరిగాయి. గత ఏడాది జూలై అమ్మకాలతో పోలిస్తే ఈ అమ్మకాలు అధికమే కాగా ఆదాయం అదేవిధంగా వచ్చింది. అంతకు ముందు సంవత్సరం జూలైలో మచిలీపట్నం యూనిట్‌కు సంబంధించి రూ.50 కోట్ల ఆదాయం రాగా, ఈ ఏడాది రూ.56 కోట్లు వచ్చింది. విజయవాడ యూనిట్‌లోను ఇదే పరిస్థితి కనిపి స్తోంది. అక్కడ మొత్తం 168 మద్యం షాపులుండగా వాటిలో 156 షాపులు ప్రారంభించారు. బార్ షాపులైతే 134కు 99 షాపులు మాత్రమే ప్రారంభించారు. అయినప్పటికి అమ్మకాలు ఏమాత్రం తగ్గలేదు. విజయవాడ యూనిట్ పరిధిలో గత ఏడాది జూలైలో 3 లక్షల కేసుల మద్యం అమ్మకాలు జరగ్గా ఈ ఏడాది జూలైలోను అదేస్థాయిలో అమ్మకాలు జరగడం విశేషం.

బెల్టుషాపులపై దాడులు : ఎం.మనోహ, ఎక్సైజ్ సూపరింటెండెంట్

జిల్లాలో బెల్టుషాపులు దాదాపు రద్దయ్యాయి. ప్రభుత్వ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేస్తున్నాం. నిఘా కొనసాగిస్తున్నాం. దాడులు నిర్వహిస్తున్నాం. కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నాం. అయినప్పటికీ ఇదే పనిచేస్తే అలాంటి వారిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. వారి ఆధార్‌కార్డు నెంబర్లు తహసీల్దార్, ఎంపీడీవోలకు ఇచ్చి సంక్షేమ పథకాలకు అనర్హులు చేశాం. దీంతో చాలామార్పు వచ్చింది. బెల్టుషాపులు నిర్వహించాలంటే భయపడుతున్నారు.

గన్నవరం విమానాశ్రయంలో సకల సౌకర్యాలు

● ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణానికి టెండర్లు ● అందుబాటులో తాత్కాలిక భవనం
● అవసరమైనంత భూమి కూడా ఉంది ● రాజ్యసభలో మంత్రి జయంత్ వెల్లడి

ఆంధ్రజ్యోతి, న్యూఢిల్లీ: గన్నవరం విమానాశ్రయానికి అంతర్జాతీయ విమానాశ్రయ హోదా ఇస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఆ ఎయిర్‌పోర్టులో సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి జయంత్ సిన్హా తెలిపారు. మంగళవారం రాజ్యసభలో టీడీపీ ఎంపీ సీఎం రమేశ్ అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రన్‌వేను పొడిగించడం, గ్రౌండ్ లైటింగ్ ఏర్పాటు చేయడం వంటివి చేస్తున్నామని తెలిపారు. తక్షణమే పరిమిత అంతర్జాతీయ సర్వీసులను ప్రారంభించడానికి పాత టెర్మినల్ భవనాన్ని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఆధునికీకరిస్తోందని, ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణానికి టెండర్లను పిలిచిందని వెల్లడించారు. పీక్ అవర్‌లో 500మంది ప్రయాణికులకు కూడా సౌకర్యాలు కల్పించేలా తాత్కాలిక టెర్మినల్ భవనం అందుబాటులోకి వచ్చిందన్నారు. దీనిని అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయంగా తీర్చిదిద్దడానికి అవసరమైన భూమి అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. దుబాయ్ నుంచి గన్నవరానికి నేరుగా విమానాలు నడపాలన్న ప్రతిపాదనలు లేవన్నారు. వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ.. విశాఖ విమానాశ్రయంలో ప్రయాణికుల సౌకర్యాలు పెంచాలని ఏపీ విమాన ప్రయాణికుల సంఘం విజ్ఞప్తి చేసిందని వెల్లడించారు. అదనపు కుర్చీలు, టాయిలెట్లు ఏర్పాటుతో పాటు మెడికల్ షాపును కూడా ఏర్పాటు చేయాలని కోరిందన్నారు. 24 గంటలపాటు ఎయిర్‌పోర్టు కార్యకలాపాలు కొనసాగిస్తోందని, దీనికి నేవీ నియంత్రణలేమీ లేవని స్పష్టం చేశారు. ఆరు ఎయిర్‌క్రాఫ్ట్ పార్కింగ్ బేల నిర్మాణం పూర్తయిందని మంత్రి తెలిపారు.

మల్లేశ్వరుని సేవలో మంత్రి కొల్లు రవీంద్ర

పెదకాకాని : రాష్ట్ర క్రీడలు, న్యాయశాఖ మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయ మర్యాదలతో మంత్రికి ఘనస్వాగతం పలికారు. తొలుత ఆలయం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించి రాహుకేతు గ్రహాలకు పూజలు జరిపించిన అనంతరం మల్లేశ్వరస్వామి వారికి, భ్రమరాంభ అమ్మవార్లకు అభిషేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ కాకాని మల్లేశ్వర స్వామి ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని అన్నారు. క్రమం తప్పకుండా మల్లేశ్వర స్వామి వారిని దర్శిస్తుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి ఛైర్మన్ పెద్ది రాధ, ఏసీ సుబ్బారావు, ఆలయ పాలక మండలి సభ్యులు ఆలయ పూజారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పెదకాకాని మల్లేశ్వరుడి సేవలో మంత్రి రవీంద్ర

మండలాలకు మినీ ల్యాబ్‌లు

రైతులకు అందుబాటులో భూసార పరీక్షలు

బాపట్ల: వివిధ రకాల భూముల్లో లోపించిన న్యూట్రియన్స్‌ను గుర్తించేందుకు రైతులు కొంత ఇబ్బంది పడాల్సి వచ్చేది. భూమిలోని సారాన్ని గుర్తించకుండానే ఎరువులు, పురుగుమందులు వినియోగించి రైతులు సాగుచేస్తున్నారు. దీంతో నాణ్యమైన ఉత్పత్తులు సాధించలేకపోతున్నారు. ఇలాంటి సమస్యలను అధిగమించాలనే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా వినూత్న కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. ప్రతి మండలానికి రెండు మినీ ల్యాబ్‌లు ఇచ్చి రైతులు కోరిన వెంటనే భూసార పరీక్ష చేసి ఫలితాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటికే మండల వ్యవసాయాధికారులకు మినీ ల్యాబ్‌లు పనిచేసేవిధానంపై శిక్షణ కూడా ఇచ్చారు. శిక్షణ పొందిన వ్యవసాయాధికారులు మినీ ల్యాబ్ ఉపయోగించే విధానంపై ఏఈవోలు, ఎంపీఈవోలకు తెలియజేయనున్నారు.

కాలేజీల్లో కొత్తగా చేరిన విద్యార్థులను సీనియర్లు ర్యాగింగ్ పేరుతో వికృత చేష్టలకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తుంటారు. ర్యాగింగ్ వల్ల ఎందరో విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయన్న ఉద్దేశంతో సుప్రీంకోర్టు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి కఠిన చట్టాలు అమలులోకి తెచ్చింది. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడినా, వారికి సహకరించినా పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు.



ర్యాగింగ్ చేస్తే.. అంధకారమే



● కఠిన చట్టాల అమలు ● పోలీసుల ప్రత్యేక నిఘా



విజయవాడ, సెంట్రల్ : రాష్ట్రంలో ఇంజనీరింగ్ ఎంసెట్ మొదటి విడత కౌన్సిలింగ్, విద్యార్థులకు సీట్ల కేటాయింపు పూర్తయింది. ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలు కూడా ఇప్పటికే మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభించాయి. రెండో విడత కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా చివరి దశకు చేరుకుంది. ఇంటర్, డిగ్రీ కళాశాలలు కూడా ప్రారంభమై నెల రోజులు గడుస్తోంది. కొత్తగా కాలేజీలకు వచ్చే విద్యార్థులను ఆదరించి అక్కున చేర్చుకోవాల్సిన సీనియర్లు ర్యాగింగ్ అనే వికృత క్రీడతో భయపెట్టే సంఘటనలు ఇంకా అక్కడక్కడా కనిపిస్తునే ఉన్నాయి. కొన్ని సంఘటనలు వెలుగు చూస్తున్నా మరికొన్ని కళాశాలల గేటు దాటి బయటకు రావడం లేదు. తెలిసీ తెలియని వయస్సులో విద్యార్థులు చేసే ర్యాగింగ్ వల్ల మనోవేధనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్న విద్యార్థులు యూనివర్సిటీ స్థాయి నుంచి పాఠశాల స్థాయి వరకూ కనిపిస్తూనే ఉన్నారు. ర్యాగింగ్ వికృత క్రీడను అంతమొందించి కళాశాలల్ని దేవాలయాలుగా మార్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది.

● ర్యాగింగ్ నిరోధక కమిటీలు...

● విద్యా సంస్థలలో ర్యాగింగ్ నిరోధానికి ప్రభుత్వం 1997 చట్టాన్ని తీసుకొచ్చింది.

● కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన సీనియర్ అధ్యాపకులతో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు చేసి క్యాంపస్‌తో పాటు హాస్టల్, క్యాంటీన్లలో ఎక్కడా ర్యాగింగ్‌కు అవకాశం లేకుండా పర్యవేక్షించాల్సి ఉంటుంది.

● ఏ విద్యార్థి అయినా తాను ర్యాగింగ్‌కు గురయ్యానని ఫిర్యాదు చేసిన పక్షంలో తక్షణమే కాలేజీ యాజమాన్యం ఆ ఘటనపై స్పందించాల్సి ఉంటుంది. ర్యాగింగ్ తీవ్రతను బట్టి అందుకు కారణమైన విద్యార్థులపై చర్యలు తీసుకుని, బాధిత విద్యార్థులకు రక్షణ కల్పించాలి.

● కాలేజీ యాజమాన్యం, ప్రిన్సిపాల్ సరిగా స్పందించని పక్షంలో బాధిత విద్యార్థులు పోలీసులు, జిల్లా న్యాయసేవాధికార సంస్థకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు.

● ర్యాగింగ్ నిరోధంపై విద్యార్థులను చైతన్య పరిచేందుకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ, పోలీసు యంత్రాంగం విద్యాసంస్థలలో అవగాహన సదస్సులు నిర్వహించాల్సి ఉంటుంది.

● ప్రతి కాలేజీలో చట్టాలను అతిక్రమిస్తే విధించే శిక్షలను తెలిపే బోర్డులను అందరికీ కనబడే ప్రదేశాలలో ఏర్పాటు చేయాలి.

● ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు ఇలా....

● ఇతర విద్యార్థులను సూటిపోటీ మాటలు, చేతల ద్వారా పీడించడం, ఉద్ధేశ్యపూర్వకంగా బాధించడం, కుల, మతాల పేరుతో దూషించడం తదితర దుశ్చర్యలకు పాల్పడితే 6 నెలల జైలు లేదా రూ. వెయ్యి జరిమానా విధిస్తారు. ఒక్కోసారి రెండూ విధించే అవకాశం ఉంది.

● తాము సీనియర్లమని, మేము చెప్పిన విధంగా నడుచుకోవాలని జూనియర్లను భయపెట్టడం, బెదిరించడం, దౌర్జన్యం చేయడం వంటి నేరప్రవృత్తికి పాల్పడితే ఏడాది జైలు లేదా రెండు వేల రూపాయల జరిమానా ఉంటుంది.



● విద్యార్థికి ఇష్టం లేకున్నా తప్పుడు పద్ధతిలో నియంత్రించడం, అవరోధించడం, అపకారం చేయడం, బలవంతంగా వస్తువులు లాక్కొని వాడుకోవడం, వారితో కావాల్సిన వస్తువులు తెప్పించుకోవడం తదితర చర్యలకు రెండేళ్ళు జైలు శిక్ష లేదా రూ. 5 వేలు జరిమానా ఉంటుంది.

● విద్యార్థులను కిడ్నాప్ చేయడం, అనవసరంగా అపరాధం వేయడం, శ్రుతి మించిన టార్చర్ పెడితే ఐదేళ్ల జైలు లేదా రూ. 50 వేలు జరిమానా విధించవచ్చు.

● ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులు భవిష్యత్తులో చదువును కొనసాగించేందుకు అవకాశం ఉండదు. వారి పేర్లను విద్యాశాఖ రికార్డుల్లో నమోదు చేసి భవిష్యత్తులో ఏ విద్యా సంస్థలోనూ ప్రవేశం పొందేందుకు అవకాశం లేకుండా చర్యలు ఉంటాయి.

● ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థుల సర్టిఫికెట్లు వెనుక ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థి అని స్టాంప్ వేస్తారు. దీని వల్ల దేశ, విదేశాల్లోనూ ఏ యూనివర్సిటీల్లో కూడా అడ్మిషన్లు కల్పించరు.

బూటు... సూటుకు అందం



● షూ లేస్... పక్కకు వచ్చేశాయి ● లేస్ కట్టుకోవడం ఇక చాలా ఈజీ

● కొత్త పద్ధతుల్లో యువతను ఆకట్టుకుంటున్న షూమేకర్స్

● రెడీమేడ్ లేస్‌తో సమయం ఆదా.. సౌకర్యవంతం

కార్పొరేట్ వస్త్రధారణలో షూ ప్రాధాన్యత తెల్సిందే. ఆఖరి నిమిషంలో ఆఫీసుకు బయల్దేరే వారికి వీలుగా షూ లేస్ సరళంగా ఉండేలా షూమేకర్స్ నూతన డిజైన్లు అందుబాటులోకి తెచ్చేశారు. ఆఫీసుకు వెళ్లేవారే కాదు సాధారణంగా ఈ రోజుల్లో కుర్రకారు బయటకు అడుగు పెట్టాలంటే.... జీన్స్, టీషర్ట్, సెల్‌ఫోన్ సర్వ సాధారణం అయిపోయాయి. స్పోర్ట్స్, క్యాజువల్, ఫార్మల్, ... ఇలా షూలలో చాలా రకాలు ఉన్నాయి. ముఖ్యంగా షూస్‌లో రెండు రకాలున్నాయి. ఒకటి లేస్ ఉండేవి. మరొకటి లేస్ లేనివి. లేస్ లేనివి మామూలే.. పెద్ద గొప్పగా చెప్పుకోనవసరం లేదు. లేస్ ఉండే వాటిలోనే నయా ట్రెండ్ యువతను ఫిదా చేస్తోంది. లేస్ పక్కగా ఉండే షూలనే వారు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. నగరంలోని అన్ని రకాల పాదరక్షల దుకాణాలు, ఆన్‌లైన్ షాపింగ్‌లోనూ ఈ షూలు దొరుకుతున్నాయి. వాటి గురించి తెలుసుకుందాం..

- ఆంధ్రజ్యోతి, విజయవాడఫీచర్స్

లేస్ తగ్గించారు



ఒకప్పుడు షూ లేస్ పెద్దగా ఉండేవి. షూ ముందుభాగంలో ఎక్కువ రంధ్రాలు ఉండి, లేస్ ముడి వేయాల్సి వచ్చేది. లేస్ ముడి విప్పి అన్నింటినీ వదులు చేశాక గానీ పాదాలను బయటకు తీయలేకపోయేవాళ్లం. ఇదంతా ఒకప్పటి మాట. ఈతరం వాళ్లకు చిటికెలో అయిపోవాలి. షూ లేస్ ముడి వేయడానికి ఎక్కువ సమయం కేటాయించాలంటే కాస్త చిరాగ్గా ఉంటోంది. అందుకే ఇప్పుడు ముఖ్యంగా లేస్ పెట్టుకునే రంధ్రాలను తగ్గించారు. అంతేకాదు షూ చాలా సింపుల్‌గాను అందంగానూ ఉంటుంది. ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, కార్పొరేట్ కంపెనీల బాసులు, కాలేజి కుర్రాళ్లు, ఆటగాళ్లూ... ఇలా అందరూ లేస్ తక్కువగాను, పక్కగా ఉన్న షూలను ఇష్ట పడుతున్నారు.



కొత్త పుంతలు తొక్కుతున్న షూ లేస్

టోపీ ముందుకు వెనుకకు ఎలాగైనా తిప్పి పెట్టుకున్నట్లే షూ లేస్‌లు కూడా కొత్త పుంతలు తొక్కుతున్నాయి. లేస్... అంటే రొటీన్‌గా షూ ముందుభాగంలోనే ఉండాలనే నిబంధనలను పక్కన పెట్టేశారు. తక్కువ రంధ్రాలలో ఉండే లేస్ స్థానం.. షూ పైభాగం నుంచి కాస్త పక్కకు జరిగింది. ఇందులో కూడా రెండు రకాలు ఉన్నాయి. వాటిలో ఒక రకం తక్కువ రంధ్రాలు ఉండి, ముడి వేసుకోవడానికి వీలుగా ఉండే లేస్ అంటే మామూలు షూలానే ఉన్నా లేస్ కాస్త పక్కకు ఉంటాయి.

రెండో రకం... రెడీమేడ్ లేస్... వీటిని విప్పక్కర్లేదు. అంటే కేవలం అందం కోసం లేస్ ఉన్న అనుభూతి కోసం వీటిని షూ మీద ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవలి కాలంలో కుర్రకారు ఇలాంటి షూలనే ఇష్టపడుతోంది. ఎందుకంటే ఎవరైనా మనల్ని చూశారంటే వాళ్ల చూపు ముందుగా మన పాదాల మీదకే వెళ్తుంది కదా. ఉద్యోగులకు ఎగ్జిక్యూటివ్ లుక్ వచ్చేలా షూలను తయారు చేస్తున్నారు షూ మేకర్స్.



రూఫ్‌టాప్ సోలార్

● విజయవాడలో నేడు సోలార్ అడాప్షన్‌పై వర్క్‌షాప్



ఆంధ్రజ్యోతి, విజయవాడ : రూఫ్‌టాప్ సోలార్‌ను ఏపీని ముందంజలో ఉంచేందుకు చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా బుధవారం విజయవాడలో రూఫ్‌టాప్ సోలార్ అడాప్షన్ పేరిట వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నారు. ఏపీఎస్‌పీడీసీఎల్ సోలార్ రూఫ్‌టాప్‌కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నది. సోలార్ సిస్టమ్‌ను అమర్చుకున్నవారికి దాని ధరలో దాదాపు 40 శాతం వరకు సబ్సిడీ కూడా అభిస్తోంది. మిగులు సోలార్ విద్యుత్‌ను ఏపీఎస్‌పీడీసీఎల్ కొనుగోలు చేస్తుంది. సోలార్ సిస్టమ్‌ను అమర్చుకున్నవారికి బ్యాంకు రుణం కూడా లభిస్తుంది. డొమిస్టిక్‌లో 3 కిలోవాట్లు, కమర్షియల్‌లో 5 కిలోవాట్లు వరకు సోలార్‌సిస్టమ్‌ను అమర్చుకోవచ్చు, దీనికి సంబందించి ఏపీఎస్‌పీడీసీఎల్ నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. దరఖాస్తులో అన్ని వివరాలు ఉంటాయి. విజయవాడలో కూడా సోలార్ ఎక్విప్‌మెంట్‌ను సరఫరా చేసే కంపెనీలు వచ్చేశాయి.

రూఫ్‌టాప్ సోలార్‌ను ఏర్పాటు చేసుకోవడం వలన ముందు కాలంలో విద్యుత్ బిల్లుల బెడద తప్పుతోందని, దీనికితోడు పర్యావరణ కాలుష్య ముప్పును కూడా చాలా వరకు తప్పించవచ్చు.



స్కూల్ బస్ ఫిట్‌లెస్

● నడిరోడ్డుపై ఆగిపోయిన వైనం ● విద్యార్థులతో తోయిస్తున్న డ్రైవర్లు ● నిత్యం ఇది సర్వసాధారణమే

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ప్రైవేటు స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ తుస్సుమంది. నడిరోడ్డుపై ఆగిన బస్సు అధికారుల తనిఖీలను వెక్కిరించింది. విద్యార్థుల పాలిట కష్టంగా మారింది. నగరంలోని ప్రైవేటు స్కూల్ బస్సులకు రవాణా శాఖాధికారులు ఇటీవలే ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించారు. ఎన్ని తనిఖీలు జరిగితే మాకేంటంటూ లెక్కచేయని పలు స్కూళ్ల నిర్వాకం బయటపడింది.

ఏలూరు రోడ్డులోని పడవలరేవు సెంటర్ రహదారిపై ప్రయాణిస్తున్న కార్పొరేట్ స్కూల్ బస్సు మంగళవారం నడిరోడ్డుపై అర్ధాంతరంగా ఆగిపోయింది. విద్యార్థుల్ని గమ్యస్థానానికి చేర్చాల్సిన బస్సు ఆగిపోవడంతో చివరకు వారే దాన్ని తోయాల్సిన దుస్థితి దాపురించింది. అయితే ఇదే కొత్తేమీ కాదని, రోజూ జరుగుతున్న ప్రక్రియేనని వారు చెబుతుండడం గమనార్హం. ఇదే తంతు రోజూ జరుగుతున్నా.. పట్టించుకోని స్కూల్ యాజమాన్యం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతోంది.

ఇటీవలే స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై తనిఖీలు నిర్వహించిన అధికారులు భద్రతపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. పది బృందాలుగా విడివడి ఒక్క రోజులోనే పలు పాఠశాలలకు చెందిన 394 బస్సులపై తనిఖీలు నిర్వహించి 16 వాటిపై కేసులు నమోదుచేశారు. తనిఖీల్లో భాగంగా అధికారులు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లతో కలిసి పలు అంశాలను గుర్తించారు.

వాటిని పరిశీలిస్తే ప్రైవేటు పాఠశాలల బస్సుల పరిస్థితితో పిల్లల భవిష్యత్ ప్రశ్నార్థకంగా కనిపిస్తోంది. వయసు మళ్లిన డ్రైవర్లు వాటిని నడపడం, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ లేకపోవడం, హెల్పర్లు, ఆయాలు మచ్చుకయినా కనిపించకపోవడం వంటి అంశాలను గుర్తించిన అధికారులు అసలు బస్సులు పనిచేస్తున్నాయా? అన్న దిశగా తనిఖీ చేయడం ఎలా మర్చిపోయారా? అన్న అనుమానం కలగక మానదు.



ఆగిపోయిన బస్సును తోస్తున్న విద్యార్థులు

పర్యవేక్షణ ఏదీ!

● తీసిన సిల్టు ఎక్కడ వేస్తున్నారు?
● ఇష్టానుసారంగా కాంట్రాక్టర్లు
● వర్షాకాలంలో మొదలైన డీసిల్టు

ఆంధ్రజ్యోతి, విజయవాడ : పర్యవేక్షణ పనులు కరువైన డీసిల్టు పనులు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి. కనిపించిన ఖాళీ స్థలాల్లో వేస్తున్నారని కొందరు, కాదు డంపింగ్ యార్డులో అని కొందరు ఊహల కొద్దీ చెప్పటమే తప్ప స్పష్టమైన సమాధానాలు లేవు. సాధారణంగా ఆగస్టు, సెప్టెంబరులో వర్షాలు కురుస్తాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చరిస్తూనే ఉంటాయి. అయితే ఈలోపే పనులు పూర్తి చేయించుకోవాల్సిన అధికారులు కాంట్రాక్టర్లను సమర్థిస్తున్నారు.

గతంలో ఈ డీసిల్టు పనులు డ్వాక్రా సంఘాలు, చిన్నచిన్న కాంట్రాక్టర్లతో పూర్తి చేసేవారు. కానీ ఇప్పుడు భారీ బడ్జెట్లను కేటాయించి మరీ కాంట్రాక్టులు ఆహ్వానిస్తున్నారు. అయినా పనులు 'ఎక్కడి గొంగళి అక్కడే' అన్నట్లు ఉంది. ఎక్స్‌కవేటర్లకు గంటకు రూ.1500లు ఖర్చుచేస్తూ సిల్టును తొలగిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. కానీ వాస్తవానికి తొలగింపచేసిన డ్రెయిన్లకంటే పెండింగ్ ఉన్నవే అధికమనే వాదనలు వినవస్తున్నాయి.



గాయత్రీనగర్ సెవెన్‌డేస్ ఎదురుగా రోడ్డుపై పడేసిన సిల్టు

● కొండ ప్రాంతాల నుంచి

కొండ ప్రాంతాల నుంచి వచ్చే వ్యర్థాలు, మట్టి సైడు కాల్వల ద్వారా ప్రవహిస్తూ డ్రెయిన్లలోకి చేరుతాయి. కనీసం ఆ కొండ ప్రాంత పరిసరాల్లోని ప్రధాన డ్రెయిన్లలో ఈ డీసిల్టు పనులు పూర్తిస్థాయిలో జరగడంలేదు. ఈ పరిస్థితి పశ్చిమ నియోజక వర్గంలో మరీ అధ్వానంగా ఉంది. పలు ప్రధాన డ్రెయిన్లలో పేరుకు పోయిన సిల్టు కారణంగా కురిసే వర్షాలకు డ్రెయిన్లు నిండి మురుగు రోడ్లపై పారుతోంది. కేవలం మొగల్రాజపురంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం డీసిల్టు పనులు నిరంతరం చేస్తూనే ఉంటారు.

● డంపింగ్ ఎక్కడ?

తీసిన సిల్టు ఎక్కడ డంపింగ్ చేస్తారనే దానిపై ఏ ఒక్క అధికారికి అవగాహన లేకపోవడం గమనార్హం. ఎక్కడ అనేది తెలియకపోతే ఎంత సిల్టు తొలగించారనే దానిపై అధికారులు ఎలా నిర్ధారిస్తారు? అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. సిల్టు తొలగింపుపై స్పష్టమైన పర్యవేక్షణ లేదనేది దీనిద్వారా సుస్పష్టమవుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సి ఉంది.

కొండపల్లి హైవేలో కారు, బైక్‌ను ఢీకొన్న లారీ

కొండపల్లి : కొండపల్లి హైవేలో మంగళవారం రాత్రి 9 గంటలకు ఎర్రబ్రిడ్జి వద్ద మైలవరం నుంచి ఇబ్రహీంపట్నం వెళుతున్న లారీ కార్, బైక్‌ను ఢీ కొంది. కారు ముందు వేరే లారీ వెళుతుండగా కారు దాన్ని ఢీకొని నుజ్జునుజ్జయింది. ప్రయాణికులకు పెద్దగా దెబ్బలు తగలలేదు. బైక్‌పై వెళుతున్న ఇద్దరికి మాత్రం తీవ్ర గాయాలయ్యాయి. సమీపంలోని ఆస్పత్రిలో వారికి ప్రథమ చికిత్స చేసి భవానీపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బైక్‌పై ప్రయాణిస్తున్న వారు కొండపల్లికి చెందిన మేడశ్రీను, కాంట్రకొండ ప్రసాద్‌గా గుర్తించగా కారులో ప్రయాణించిన వ్యక్తుల పేర్లు తెలియరాలేదు. ప్రమాదానికి గురైన లారీని గుంటుపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు విచారిస్తున్నారు.



నుజ్జు నుజ్జైన కారు, బైక్



చికిత్స పొందుతున్న బాధితుడు

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

విద్యాధరపురం : ఐరన్ దిమ్మలు తరలిస్తున్న క్రేనుకు హైటెన్షన్ విద్యుత్ వైర్లు తగిలి ఒకరు మృతి చెందగా, క్రేను డ్రైవర్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. షాపు యజమాని ఫిర్యాదు మేరకు మంగళవారం భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. చిట్టినగర్ కేఎల్‌రావునగర్‌లో ఉంటున్న పోతిన దుర్గారావు (28) కబేళా ప్రాంతంలోని ఐరన్ దుకాణంలో చేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం షాపు వద్ద ఉన్న భారీ ఐరన్ దిమ్మలను క్రేను సాయంతో మరో ప్రాంతానికి తరలించే పనులు చేపట్టారు. చెప్పులు లేకుండా దుర్గారావు క్రేను వెనుక భాగాన్ని పట్టుకుని ఉన్నాడు. డ్రైవర్ ఒక్కసారిగా క్రేనును పైకి లేపడంతో ఆ ప్రదేశంలో ఉన్న హైటెన్షన్ విద్యుత్ వైర్లు దానికి తగలడంతో దుర్గారావుకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయాడు. భవానీపురం ఎస్సై శ్రీనివాసరావు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. షాపు యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



వావ్.. చార్లెస్ వంతెన



స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.



ఆల్ప్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతేన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.

ఈ వంతెన భూ ఉపరితలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.


ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్-ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.

ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.


ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.

రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.


రంగులు వేయండి



బొమ్మ గీయండి



టంగ్ ట్విస్టర్స్



1. I would if I could, and if I couldn't, how could I?You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association

ఒకే అక్షరం

1. TOTAL	మొ	
2. BUD	మొ	
3. PLANT	మొ	

చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్



రాహుల్ : కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?
రోహిత్ : దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.

దారి కనుక్కోండి



ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

మీకుతెలుసా?



మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.

చెప్పగలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ....
2. సందనపా ▸ ....
3. పిగూడుట్ట ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. IRAN ▸ ....
2. IDWE ▸ ....
3. DMBU ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

ఒకే అక్షరం : 1. మొత్తం 2. మొగ్గ 3. మొక్క
చెప్పగలరా? : జాబిలి
జంతర్‌మంతర్ : 1. ఐకమత్యం 2. సంపాదన 3. పిట్టగూడు
జంబ్లింగ్ వర్డ్స్ : 1.RAIN 2.WIDE 3.DUMB


సుబ్బారావునగర్‌లో నరికేసిన చెట్లు


గురునానక్‌నగర్‌లో


ఆర్ఆర్ గార్డెన్స్ వద్ద చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ పనులు

నిర్లక్ష్యం దిశగా...

● స్ట్రామ్ డ్రెయిన్ వాటర్ పనుల్లో... ● అంతర్గత రోడ్లలో చెట్ల నరికివేత
● అనుమతులు ఉన్నాయంటూ బుకాయింపు ● తాము ఇవ్వలేదన్న వీఎంసీ

ఆంధ్రజ్యోతి, విజయవాడ : అసలే ఆలస్యం, ఆపై నిర్లక్ష్యం.. వెరసి స్ట్రామ్‌వాటర్ డ్రెయిన్ పనులు చేపట్టిన ప్రజారోగ్యశాఖాధికారుల పనితీరు రోజుకో తీరున విమర్శలకు దారితీస్తోంది. అడ్డగోలు వ్యవహారాలతో నగరవాసుల ఆగ్రహావేశాలకు గురవుతోంది. నిన్నటివరకు నత్తనడకన సాగుతున్న పనులపై కార్పొరేషన్ అధికారులు, స్థానిక నేతలు ఫిర్యాదులు చేయగా, నేడు అంతర్గత రోడ్లలో చేపట్టిన చెట్ల నరికివేతపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రెయిన్ పనుల సాకుతో నగరంలోని పలు ప్రాంతాల్లో వందల చెట్లను అధికారులు మట్టిపాలు చేస్తున్నారు. ఇప్పటికే 50 చెట్లను నరికి వేయగా, మరో వంద చెట్ల నరికి వేతకు రంగం సిద్ధం చేశారు. బెంజిసర్కిల్ వద్ద చేపట్టిన ఫ్లైఓవర్ నిమిత్తం చెట్లను నరకడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. 'రీ లోకేషన్'కు ఉత్తర్వులు జారీ చేయడం విదితమే. నేరుగా ముఖ్యమంత్రే చెట్ల నరికివేతను వ్యతిరేకిస్తున్నా పట్టని ప్రజారోగ్యశాఖాధికారులు 'ఇప్పుడేమైందీ... కావాలంటే పనులయ్యాక కొత్త వాటిని పెట్టిస్తాం' అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

నగరంలోని గురునానక్‌నగర్, సుబ్బారావు కాలనీ, ఆర్ఆర్ గార్డెన్స్ ప్రాంతాల్లో స్ట్రామ్‌వాటర్ పనులకు అడ్డంగా ఉన్నాయంటూ చెట్లను నరికిస్తుండగా, స్థానికులు అడ్డుకున్నారు. వారు ప్రశ్నించేవరకు అనుమతుల విషయం అధికారులు బయట పెట్టకపోవడం గమనార్హం. తమ పనులకు అడ్డువచ్చిన గృహాలు, చెట్లు, పైపులైన్లను తొలగించేందుకు ఉన్నతాధికారుల నుంచి ప్రత్యేక అనుమతులున్నాయంటూ ప్రజారోగ్యశాఖాధికారులు కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశారు. గట్టిగా నిలదీస్తే అసలు విషయం వెల్లడయింది.

కప్పి పుచ్చుకుంటున్నారు

స్ట్రామ్‌వాటర్ పనులకు సంబంధించి ఆక్రమణలు తొలగించేందుకు కార్పొరేషన్ అనుమతులు తీసుకున్నామని, అవసరమైతే తామే వాటిని తొలగించుకోవచ్చని ప్రజారోగ్యశాఖాధికారులు చెబుతున్న సమాధానాలు వీఎంసీని నివ్వెరపడేలా చేస్తున్నాయి. నిన్నటివరకు వీఎంసీ సహకరించడంలేదంటూ ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులిచ్చిన వారు ఇప్పుడు ప్లేటు మార్చడం హాస్యాస్పదంగా వుంది.

మాకేం సంబంధంలేదు

చెట్ల నరికివేతకు తాము ఎటువంటి అనుమతులు జారీ చేయలేదని కార్పొరేషన్‌కు చెందిన హార్టికల్చర్, ఇంజనీరింగు, పట్టణ ప్రణాళిక విభాగాధిపతులు స్పష్టం చేస్తున్నారు. ఒకవేళ అలాంటి అనుమతులు ఇచ్చి ఉంటే తమకు కూడా చూపించాల్సిందిగా వారు కోరుతున్నారు.

సంప్రదించకుండా అనుమతులు ఎలా ఇస్తాం?
ప్రదీప్‌కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్

చెట్లను నరకాల్సి వస్తుందని మమ్మల్ని ఎవ్వరూ సంప్రదించలేదు. ఇక అనుమతులు ఎలా ఇస్తాం. వాటిని నరకాలంటే అనుమతులు అంత తేలిగ్గా ఇవ్వలేం. సమగ్ర కారణాలు చూపితే ఆలోచించవచ్చు.

మమ్మల్ని అడగలేదు
పి.ఆదిశేషు, సూపరింటెండెంట్ ఇంజనీరు

అనుమతులు కావాలని గానీ, చెట్లను తొలగిస్తున్నామని ప్రజారోగ్యశాఖ అడగలేదు. స్థానికులు ఫిర్యాదులు చేసేవరకు విషయం కార్పొరేషన్‌కు తెలియదు. అనుమతులున్నాయని చెప్పడం కంటే చూపిస్తే బాగుంటుంది.

ఇప్పుడేమైందీ... కొత్త కొత్తవాటిని పెట్టిద్దాం
కె.ఫణిభూషణరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ప్రజారోగ్యశాఖ

పనులకు అడ్డు వచ్చే వాటిని తొలగించుకోవడానికి అనుమతు లున్నాయి. కానీ అనుమతి కాపీలు అందుబాటులో లేవు. కార్యాలయంలో ఉన్నాయి. అయినా చెట్లు తొలగిస్తే ఇప్పుడేమైందీ... పనులు పూర్తి కాగానే కొత్త మొక్కలను నాటిస్తాం. అందుకు పెద్దగా అనుమతులు కావాల్సిన పనిలేదు.

అవసరమైన ప్రదేశాల్లో సబ్‌స్టేషన్లు

● ఏపీఎస్‌పీడీసీఎల్ కొత్త ఎస్ఈ వెంకటేశ్వర్లు

ఆంధ్రజ్యోతి, విజయవాడ : అవసరమైన ప్రదేశాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తానని ఏపీఎస్‌పీడీసీఎల్ విజయవాడ సర్కిల్ కొత్త సూపరింటెండెంట్ (ఎస్ఈ) ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. విజయవాడ రూరల్ డీఈగా చేస్తున్న ఆయన పదోన్నతిపై సర్కిల్ సూపరింటెండెంట్‌గా నియామకమయ్యారు. ఎస్ఈ చాంబర్‌లో మంగళవారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మహిళా అధికారులు, ఉద్యోగులు, డీఈలు, ఏడీఈలు, ఏఈలు, విభాగపు అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, వ్యవసాయానికి ఏడుగంటల పాటు నిరంతరాయ విద్యుత్ ఇవ్వడంలో, అవసరమైన ప్రదేశాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడానికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ జిల్లాతో తనకు అనుబంధం ఉందని, వివిధ హోదాల్లో ఇక్కడ పనిచేసినందున సమస్యల పరిష్కారంలో తన వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకటేశ్వర్లు

రైతుబజార్ ధరలు



(నిన్నటివి)

టమాటో 32-00, వంకాయ (గులాబీ) 30-00, వంకాయ (గుండ్రం) 28-00, బెండ కాయలు 18-00, పచ్చిమిర్చి-సన్నం 24-00, కాకరకాయలు 20-00, బీర నాటు 10-00, క్యాబేజీ 15-00, క్యారెట్ 48-00, దొండకాయలు 18-00, బంగాళాదుంపలు 13-00, ఉల్లిపాయలు 16-00, గోరుచిక్కుళ్ళు 24-00, దోస 18-00, సొరపెద్ద/చిన్న 12-00/10-00, పొట్ల 12-00/10-00, అరటి 1కి 7-00/6-00, చిక్కుళ్లు హైబ్రిడ్/ నాటు 28-00/42-00, చామదుంప26-00, మునగ పెద్దది/చిన్నది 5-00/4-00, ఆకుకూరలు 2-00, కంద కేజీ 25-00, బీట్‌రూట్ 24-00, కాప్సికం 45-00, కీరదోస 24-00, ఫ్రెంచ్ బీన్స్ 54-00, నిమ్మకాయలు డజను 12-00/10-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 10-00/ 5-00, పొదీన 3-00/7-00, ముల్లంగి దుంప (ఒకటికి) 8-00


రూబెల్లా వ్యాక్సిన్ పంపిణీలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీకాంతం, మేయర్ శ్రీధర్

విస్తృత ప్రచారం చేయాలి

● పంపిణీకి సిద్ధంగా రూబెల్లా వ్యాక్సిన్ ● కలెక్టర్ లక్ష్మీకాంతం, మేయర్ శ్రీధర్

విజయవాడ : రూబెల్లా వ్యాక్సిన్‌పై విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులు సూచించారు. నగరంలోని రెడ్‌సర్కిల్, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వ్యాక్సిన్ పంపిణీని మేయర్ కోనేరు శ్రీధర్‌తో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 40రోజులపాటు ఎమ్మార్ వ్యాక్సిన్‌ను తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు వారికి వేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రులు, సబ్ సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ సంస్థల్లో వ్యాక్సిన్లు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. మేయర్ శ్రీధర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో 2,09,628 మంది చిన్నారులకు వ్యాక్సినేషన్‌కు ఏర్పాట్లు చేశామని, 477 పాఠశాలల్లో పిల్లలకు వేసేందుకు సిద్ధం చేశామన్నారు. వ్యాక్సిన్ ప్రాధాన్యంపై తల్లిదండ్రులను ప్రోత్సహించే విధంగా ప్రచారం చేసి నగరంలోని ప్రతి చిన్నారికి అందిచేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

గరుడ, ఇంద్ర బస్సు రిజర్వేషన్



విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లు ఆర్టీసీ సర్వీసులు

సర్వీసు	సమయం	బస్సు	02	03	04	05
35105	ఉ.04.30	(మియాపూర్,గ)	27	44	47	46
3565	ఉ.05.30	(మియాపూర్,గ)	41	40	47	47
3567	ఉ.06.30	(మియాపూర్,గ+)	32	35	47	38
3581	ఉ.07.30	(బీహెచ్ఈఎల్,గ)	27	42	44	39
3657	ఉ.10.30	(మియాపూర్,గ)	22	41	45	42
3858	ఉ.11.30	(ఆర్‌జీఐఎ-గరుడ)	31	34	28	34
3559	మ.13.00	(ఏఎస్‌రావు,గ)	30	32	34	38
3571	మ.13.30	(బీహెచ్ఈఎల్)	15	40	45	43
35117	మ.14.15	(ఆర్‌జీఐఏ,గ)	31	37	37	39
3583	మ.14.30	(మియాపూర్,గ+)	38	44	44	46
3886	మ.15.00	(ఆర్‌జీఐఎపి,గ)	09	19	30	30
3573	మ.15.30	(మియాపూర్,గ+)	34	39	45	47
3585	సా.4.30	(మియాపూర్,గ)	32	45	35	44
35133	సా.5.00	(మియాపూర్,గ)	42	46	45	45
35135	సా.05.30	(మియాపూర్,గ)	44	46	47	47
35085	సా.06.30	(మియాపూర్,గ)	43	47	47	47
35189	రా.9.00	(ఆర్‌జీఐ,గ)	23	41	38	01
35155	రా.10.00	(మియాపూర్,గ)	21	22	22	22
35179	రా.10.00	(ఆర్‌జీఐ, ఏపీ,వె)	03	07	13	11
3938	రా.10.00	(మధురవాడ,గ)	38	44	45	40
9377	రా.11.15	(మియాపూర్,గ)	38	39	36	38
3575	రా.10.15	(మియాపూర్,ఏసీ)	31	33	47	46
3599	రా.10.45	(మియాపూర్,గ)	46	46	45	42
3633	రా.10.30	(మియాపూర్,గ+)	36	42	47	44
3579	రా.10.45	(ఏఎస్‌రావు, గ)	32	32	38	35
3838	రా.11.00	(మియాపూర్,గ+)	42	46	46	46
3569	రా.11.15	(మియాపూర్,గ)	33	36	38	34
3545	రా.11.30	(బీహెచ్ఈఎల్)	32	40	47	45
3872	సా.5.00	(బెంగళూర్, గ)	27	27	34	27
3874	సా.6.00	(బెంగళూర్, గ)	33	33	33	34
35115	రా.8.30	(వీజేఏ-సీఎన్ఐ,గ)	32	34	33	28
3918	రా.9.30	(వీజేఏ-సీఎన్ఐ, గ)	31	32	37	34
3876	రా.8.00	(కుప్పం, గ)	32	30	37	36
47140	రా.10.00	(తిరుపతి,ఏసీ)	40	42	46	42
47138	రా.10.30	(తిరుపతి,ఏసీ)	34	36	46	46
35103	రా.10.30	(విశాఖ, ఇంద్ర)	35	38	38	37
6058	రా.9.45	(కడప ఇంద్ర)	28	27	34	37
6727	రా.6.15	(విజయ-ఏటీపీ)	30	29	29	36

వివరాలకు ఫోన్ : 0866- 2523928లో సంప్రదించవచ్చు

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..
1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష

మోడల్ - 1

1. చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----
ఎ) కెరొటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. థర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : -------
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : ఎ
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం థర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: సి
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. రైతు : నాగలి :: సైనికుడు: ---------
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: డి
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. బలం: వాట్ :: విద్యుత్ : --------
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: సి
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. ముఖేష్: హాకీ :: చెస్ : -------
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: బి



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----
ఎ) చెన్నై బి) పనాజీ సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: ఎ
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: -------
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరతనాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: బి
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. ఇండియా : రూపాయి :: జపాన్ : -------
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: సి
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: డి
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: ---------
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: బి
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------
ఎ) గధాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: ఎ
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. హాంకాంగ్: చైనా:: వాటికన్: --------
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్లాండ్ డి) రోమ్
సమాధానం: డి
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: ఎ
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. వినడం: చెముడు:: మాట్లాడడం: --------
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : -------
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: డి
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: బి
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: డి
వివరణ: మెను అనేది ఐటమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. ఓనం: కేరళ:: బిహు: ------
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అస్సాం డి) ఒడిశా
సమాధానం: సి
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అస్సాం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: ఎ
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. శిల్పం: రూపం:: పాట ------
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్‌ఏటీ 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఎఎ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్ఎ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఎఎ - ఎన్‌సిఆర్ఎ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్ఏటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఎఎ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్ఎ - టిఐఎఫ్ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి, చెన్నై, మధురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

‘ద లైఫ్ డివైన్’ గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం
2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్
3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం
4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ
6. ‘న్యూ ఇండియా’ పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్
7. ‘ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ
8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్
9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899
10. బెనారస్‌లో ‘కేంద్రీయ హిందూ కళాశాల’ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
11. ‘భగవద్గీత’ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్
12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్
13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్
14. ‘ద లైఫ్ డివైన్’ అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్
15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్
16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ
17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా
18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా


కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

19. ‘న్యూ ఇండియా’ డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916
20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్
21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914
22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి
23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాభాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ


బాలగంగాధర్ తిలక్


అనిబిసెంట్

24. ‘బాయ్ స్కౌట్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్
25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా
26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో ‘థియోసాఫికల్ కళాశాల’ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి
28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్
29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్
30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ
31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్
32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్ట్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా
33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి
34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్
35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి
36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ
37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా
38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా
39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్
40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918
41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ
42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు
43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42
44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్
45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917
46. ‘వందేమాతరం’ అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్
47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్
48. ‘సావిత్రి’ అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్
49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

1) బి	8) ఎ	15) డి	24) బి	33) డి	42) సి
2) ఎ	9) బి	16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
3) సి	10) సి	17) బి	26) సి	35) డి	44) బి
4) బి	11) డి	18) సి	27) డి	36) డి	45) సి
5) ఎ	12) బి	19) డి	28) ఎ	37) సి	46) బి
6) డి	13) ఎ	20) బి	29) బి	38) బి	47) సి
7) సి	14) ఎ	21) సి	30) డి	39) ఎ	48) డి
		22) ఎ	31) సి	40) బి	49) బి
		23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబీబీఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబీబీఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబిసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

నిరంతరం అవగాహన

తల్లి పాల వారోత్సవాల్లో మంత్రి దేవినేని ఉమా



ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి దేవినేని ఉమా. పక్కన ర్యాలీలో పాల్గొన్న వైద్యులు, నర్సులు తదితరులు

గాంధీనగర్ : తల్లిపాల ప్రాముఖ్యత తెలియజేసే అవగాహన కార్యక్రమాలు కేవలం వారం రోజులే కాకుండా ఏడాది పొడవునా నిర్వహించాలని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. అఖిల భారత పిల్లల వైద్య నిపుణుల మండలి జిల్లా శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్స వాలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో మంగళవారం జరిగాయి. దేవినేని ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ఇంత మంచి కార్యక్రమాన్ని చేస్తున్న పిల్లల వైద్య నిపుణుల మండలిని అభినందించారు. తల్లిపాల కంటే, డబ్బా పాలే శ్రేష్ఠమైనవని ప్రచారం చేసుకుంటున్నారని, ఈ విషయాన్ని ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై సోషల్ మీడియా ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. బిడ్డలకు వంద శాతం తల్లి పాలు ఇచ్చే విధంగా గ్రామీణ, పట్టణ, మెట్రో నగరాల్లో ప్రచారం నిర్వహించాలని కోరారు. మెడికల్ అసోసియేషన్ హాల్ నుంచి పాత ప్రభుత్వా సుపత్రికి బయలుదేరిన ర్యాలీని మంత్రి ఉమా ప్రారంభించారు. డాక్టర్లు సాయిప్రసాద్, మల్లికార్జున రావు, వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, శ్రీదేవి, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచానికి నవ్యాంధ్ర ప్రతిష్ఠను చాటాలి

విద్యార్థులతో డీజీపీ సాంబశివరావు



డీజీపీకి వినతి పత్రం ఇస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నేతలు

విజయవాడ: విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటమాడుతున్న ర్యాగింగ్ భూతాన్ని నిరోదించి ర్యాగింగ్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని డీజీపీ సాంబశివరావు అన్నారు. కళాశాలల్లో, యూనివర్సిటీల్లో ఈవ్‌టీజింగ్ నిరోధక కమిటీలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు డీజీపీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యామండలి, విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లతో చర్చించి ర్యాగింగ్ నిరోధక కమిటీల ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. టీఎన్ఎస్ఎఫ్ బాధ్యతగా ర్యాగింగ్‌పై పోరాటం చేయడం అభినందనీయమన్నారు. కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ సెమినార్లు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మం చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో పోలీసు శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ర్యాగింగ్ నిరోధక చట్టం-పర్యావసానాలు పేరిట చర్చా గోష్టి నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యం తీసుకురానున్నట్లు తెలిపారు. టీఎన్ఎస్ఎఫ్ జాతీయ సమన్వయ కమిటీ సభ్యులు ఆలూరి రాజేష్, కృష్ణా, గుంటూరు జిల్లా నేతలు నూతలపాటి నాగభూషణం, సాకిరి చైతన్య, రాష్ట్ర నాయకులు సాయి,శ్రీకాంత్, క్రాంతి, రవికిరణ్ డీజీపీని కలిసిన వారిలో ఉన్నారు.

సహకార బ్యాంకులో పారదర్శకంగా నియామకాలు

సీఈవో కేఎస్ సుబ్రహ్మణ్యం

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : జిల్లా సహకార కేంద్ర బ్యాంకు స్టాఫ్ అసిస్టెంట్ల నియామకాలు పారదర్శకంగా నిర్వహిస్తామని సీఈవో కె.ఎస్ సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక కేడీసీసీ బ్యాంకులో మంగళవారం విలేకరుల సమావేశంలో సీఈవో మాట్లాడుతూ, 40 స్టాఫ్ అసిస్టెంట్ల పోస్టులు భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. వీటిలో 30 పోస్టులు ఓపెన్ కేటగిరిలో భర్తీ చేస్తామని మిగిలిన పది పోస్టులు పీఏసీఎస్‌లో పనిచేసే వారికి రిజర్వు చేశామన్నారు. గత నెల 18 నుంచి 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ జరిగిందన్నారు. ఐబీపీఎస్ ద్వారా నియామక ప్రక్రియ జరుగుతుందన్నారు.

ఈ పోస్టులు ఇప్పిస్తామంటూ దళారులు చేసే ప్రచారాన్ని నమ్మ వద్దని హితవు పలికారు. అక్కడక్కడా బేరసారాలు జరుగుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. అందుకనే అభ్యర్థులను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. రిటెన్ టెస్టులో మెరిట్ ఆధారంగా అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో పుట్టిన వారే ఈ పోస్టులకు అర్హులని అలాగే డిగ్రీ విద్యార్హత కలిగి ఉండాలని చెప్పారు.

ఇన్‌వాయిస్, ఈవే బిల్లులు తప్పనిసరి

పటమట: వస్తువులు రవాణా చేసే లారీ యజమానులు లేదా డ్రైవర్ల దగ్గర సరుకుకు సంబంధించిన ఇన్‌వాయిస్, ఈవే బిల్లులు తప్పనిసరిగా ఉంచుకోవాలని జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుంకర రమేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా ఏకీకృత పన్ను వ్యవస్థ, వస్తు సేవల పన్ను, జీఎస్టీ అమలులోకి వచ్చిన నేపథ్యంలో వస్తు రవాణా చేసే లారీలను వాణిజ్య పన్నుల శాఖ అధికారులు మార్గం మధ్యలో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారని తెలిపారు.. ఇన్‌వాయిస్, ఈవే బిల్లులు లేకుంటే రూ. రూ 10 వేల జరిమానా లేదా అంతే మొత్తానికి సమానమైన పన్ను విధిస్తున్నారని జిల్లాలో ఉన్న లారీ యజమానులు, డ్రైవర్లు ఈ విషయాన్ని గమనించాలని ఆయన సూచించారు

ఈసీఈలో సభ్యత్వం తీసుకోండి

● 'లకిరెడ్డి బాలిరెడ్డి' కళాశాలలో ఇంజనీరింగ్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

● ఈసీఈ స్టూడెంట్ బ్రాంచి కౌన్సిలర్ ఉమావాణి



ప్రీమియర్ లీగ్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు

మైలవరం : విద్యార్థులందరూ ఈసీఈ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్) విభాగంలో సభ్యత్వం తీసుకోవాలని దీని ద్వారా వివిధ ఇంజనీరింగ్ విభాగాల్లో ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ఆవిష్కరణలు, వాటి వివరాలు తెలుసుకునే అవకాశం కలుగుతుందని ఈసీఈ స్టూడెంట్ బ్రాంచి కౌన్సిలర్ డాక్టర్ ఎం. ఉమావాణి అన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ బ్రాంచి ఆధ్వర్యంలో ఇంజనీర్స్ ప్రీమియర్ లీగ్‌ను మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాన్ని మెరుగుపర్చుకునేందుకు కళాశాలలో నిర్వహించే పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా పాఠ్యాంశాలనే కాకుండా పలు సాంకేతిక అంశాలలో నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం ఉంటుందన్నారు. చివరగా పోటీల్లో గెలిచిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. దీపక్‌రెడ్డి, వెంకట్రావు, శివపార్వతీలను స్టూడెంట్ బ్రాంచి కార్యనిర్వాహక కమిటీ సభ్యులను కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, కె. తిమ్మారెడ్డి అభినందించారు. ఈ పోటీల్లో దాదాపు 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

చౌక దుకాణాల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

విజయవాడ: విజయవాడ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న మొత్తం 36 షాపులకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరకాస్తులు కోరుతూ మంగవారం సంబంధిత అధికారులు ప్రకటన విడుదల చేశారు. నగర పరిధిలో మొత్తం 21 షాపులు, వత్సవాయి మండలంలో 2, పెనుగంచిప్రోలు 1, నందిగామ 3, చందర్లపాడు 5, వీరులపాడు1, ఇబ్రహీంపట్నం 1, జి.కొండూరు 1, మైలవరం 5, విజయవాడ రూరల్ 3, పెనమలూరు 8, తోట్లవల్లూరు 1, కంకిపాడు 4 షాపుల నిర్వహణకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల పదో తేదీ లోపు సబ్ కలెక్టర్ కార్యాలయానికి అర్జీలు పంపాలని తెలిపారు. 20వ తేదీన శ్రీదుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో రాత పరీక్ష, 21నఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు.

మలేరియా నివారణ చర్యలు

వేగవంతం చేయండి

వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

విజయవాడ: జిల్లా వ్యాప్తంగా మలేరియా నివారణ చర్యలు వేగవంతం చేయాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జక్కంపూడి కాలనీ, ఉమామహేశ్వర పురం, జి. కొండూరు, దుగ్గిరాలపాడు, తోట్లవల్లూరు, గుడపాడు గ్రామాల్లో మలేరియా కేసులు నమోదు అయినట్లు పిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తక్షణమే నివారణ చర్యలు ప్రారంభించాలన్నారు. ఇంటింటికి సర్వే నిర్వహించి జ్వరంతో బాధపడుతున్న బాధితులను గుర్తించి రక్త నమూనాలు సేకరించాలన్నారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో టీవీఎస్ఎన్ శాస్త్రి, మెడికల్ ఆఫీసర్ ఆదినారాయణ పాల్గొన్నారు.

విమర్శించడం ఘన కార్యమా !

ఆచంట సునీత



విజయవాడ: విమర్శించడమే గొప్ప ఘనకార్యంలా భావిస్తూ వైసీపీ నేతలు కాలం వెళ్లదీస్తున్నారని తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల్లో భయాందోళనలు కల్పించే విధంగా వైసీపీ ఎమ్మెల్యే రోజా మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల 58 ఏళ్ల సర్వీస్‌ను 60కి పెంచి 43 శాతం ఫిట్‌మెంట్ కల్పించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.

గిట్టుబాటు ధర కోసం 9న ఆందోళన

ఐద్వా రాష్ట్ర కమిటీ



మాట్లాడుతున్న రమాదేవి

ఆంధ్రజ్యోతి, విజయవాడ: రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఈనెల తొమ్మిదో తేదీన రాష్ట్రవ్యాప్త ఆందోళన నిర్వహిస్తున్నట్లు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ నాయకులు డి రమాదేవి, శ్రీదేవిలు వెల్లడించారు. ఎంబీవీకె భవన్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో వారిద్దరు సంయుక్తంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చౌకధరల దుకాణాలను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ఆహార భద్రత కోసం పనిచేయాల్సిన ఆహార సంస్థకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదన్నారు. మార్క్‌ఫెడ్, నాఫెడ్ తదితర సంస్థలు కూడా రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఉపయోగపడం లేదన్నారు. చింతపండు, కందులు, శనగలు, మిర్చి తదితరాలను రైతులు కారుచౌకగా అమ్ముకునే దుస్థితి ఉందన్నారు.

నిత్యావసర సరుకుల వ్యాపారంలోకి బహుళజాతి వ్యాపారస్తులను పిలిపించి రైతులను, వినియోగదారులను కూడా కొల్లగొడుతున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా రెండువందల రైతు సంఘాలు సమస్యలు పరిష్క రించాలని కోరుతూ, ఈ నెల 9న పెద్ద ఎత్తున ఆందోళనకు పిలుపునిచ్చాయని, అవసరమైతే జైలుభరో కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



మిథున రాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.



సింహరాశి:(జూలై24-ఆగస్టు23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్మాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	బాహుబలి-2
అన్నపూర్ణ	నిన్నుకోరి
అప్సర	గౌతమ్‌నంద
శ్రీదుర్గాకళామందిర్	ముఠామేస్త్రి
జయరామ్	శమంతకమణి
కళ్యాణచక్రవర్తి	వైశాఖం
కపర్థి	ఫిదా
నవరంగ్	ముబారకన్
నీలిమ	ఫిదా
రాజ్	గౌతమ్‌నంద
రామ్‌గోపాల్	గౌతమ్‌నంద
రాజకుమారి	గౌతమ్‌నంద
రాఘవేంద్ర	గౌతమ్‌నంద
స్వర్ణప్యాలెస్	వాసుకి
శకుంతల	దండుపాళ్యం-2
శైలజ	గౌతమ్‌నంద
శ్రీనివాసమహల్	వాసుకి
స్వాతి	గౌతమ్‌నంద
సౌమ్య	ఫిదా
వెంకటేశ్వరప్యాలెస్	మాయామల్
వెంకటస్వర్ణప్యాలెస్	దువ్వాడ జగన్నాథమ్
యువరాజ్	ఫిదా
పాయకాపురం	
రవీంద్ర సినిమాస్	గౌతమ్‌నంద/ ఫిదా
స్వర్ణలక్ష్మి	వాసుకి
శ్రీవెంకటేశ్వరడీలక్స్	నాకు నేనే
పటమట	
దుర్గామహల్	శమంతకమణి
రామకృష్ణ	ఏమండి ఆయన ఊరెళ్లాడు
వినాయక్	ఫిదా
విజయలక్ష్మి (కానూరు)	గౌతమ్‌నంద
పోరంకి	
బాలాజీ సినీవిల్లా	ఫిదా
వెంకటకృష్ణ	గౌతమ్‌నంద
శ్రీనివాస	వాసుకి
కంకిపాడు	
శ్రీవిజయలక్ష్మి	గౌతమ్‌నంద
శ్రీచంద్ర	ఫిదా
శ్రీరామచంద్ర	వాసుకి
గన్నవరం	
శాంతి	ఫిదా
శ్రీవెంకటేశ్వర	గౌతమ్‌నంద
ఇబ్రహీంపట్నం	
బాలాజీ	ఫిదా
శ్రీవెంకటేశ్వరడీలక్స్	గౌతమ్‌నంద
శివకృష్ణ(కొండపల్లి)	గౌతమ్‌నంద

ఊర్వశి ఐనాక్స్: గౌతమ్‌నంద, వాసుకి, వలేరియన్ ఆన్ ది సిటీ ఆఫ్ 1000 ప్లానెట్స్, ముబారకన్, హిందూసర్కార్, ఫిదా

మీరజ్ సినిమాస్: గౌతమ్‌నంద, వాసుకి

వైస్క్రీన్స్: గౌతమ్‌నంద, వాసుకి, నిన్నుకోరి

పీవీఆర్ సినిమాస్: గౌతమ్‌నంద, వాసుకి, ఫిదా, ముబారకన్, నిన్నుకోరి

క్యాపిటల్ సినిమాస్: గౌతమ్‌నంద, వాసుకి, ఫిదా, నిన్నుకోరి, శమంతకమణి, బాహుబలి-2, ముబారకన్, హిందూ సర్కార్, డంకిర్క్

ఎల్ఈపీఎల్ఐనాక్స్: గౌతమ్‌నంద, వాసుకి, ఫిదా, డంకిర్క్, ముబారకన్, వలేరియన్ ఆన్ ది సిటీ ఆఫ్ 1000 ప్లానెట్స్, నిన్నుకోరి

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)		వెన్‌కాబ్ (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	73, 80, 90	ఫారం ధర	69
చికెన్ విత్ స్కిన్	144	రిటైల్ ధర	83
చికెన్ స్కిన్‌లెస్	154	చికెన్ విత్ స్కిన్	116
		చికెన్ స్కిన్‌లెస్	137

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.08

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.2,97,000
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.27,600
వెండి (కిలో)	రూ.39,600
వెండి (10 గ్రా)	రూ.396



ఎక్సైజ్ అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం, జేసీ గంధం చంద్రుడు

బెల్ట్ షాపు నిర్వహణపై కఠిన చర్యలు : కలెక్టర్

విజయవాడ : బెల్టు షాపుల నిర్వహణపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. క్యాంపు కార్యాయంలో మంగళవారం ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1100 కాల్ సెంటరుకు జిల్లాలో 55 బెల్టు షాపులు నడుస్తున్నట్లు ఫిర్యాదులు అందయాని, వాటిలో 49 బెల్టు షాపులను మూయించామన్నారు. వాటి నిర్వహణపై సంబంధిత అధికారులను పూర్తి నివేదిక కోరినట్లు తెలిపారు. జిల్లాలో బెల్టు షాపుల నిర్వహణ జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సివస్తుందని, తక్షణమే మిగిలిన షాపులు మూయించాలని ఆదేశించారు. 1100 కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదులకు స్పందించి ఎప్పటికప్పుడు నివేదిక అందించాలని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సిటీ డైరీ

ప్రారంభం
విషయం: అంబులెన్స్‌లు ప్రారంభం
సమయం: ఉదయం 9.30 గంటలకు
వేదిక: గవర్నమెంట్ ఆస్పత్రి

చెక్కుల పంపిణీ
విషయం: సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: అభ్యుదయ కళాశాల నుంచి 8 డివిజన్ వరకు

ర్యాలీ, నిరసన
విషయం: దళిత సమాధుల పరిరక్షణకు ర్యాలీ, నిరసన
సమయం: ఉదయం 10.30గంటలకు
వేదిక: సున్నపుబట్టీల గేటు సమాధుల వద్ద నుంచి

సప్తాహం
విషయం: హరికథా సప్తామం
సమయం: సాయంత్రం 6.30 కు
వేదిక: సంగీత కళాశాల

ప్రారంభం
విషయం: బిల్డర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అమరావతి బ్రాంచ్ ప్రారంభం
సమయం: రాత్రి 7.30 గంటలకు
వేదిక: హోటల్ డీవీ మానర్



కలెక్టర్ లక్ష్మీకాంతంను సన్మానిస్తున్న రైతు సంఘం నేత చలసాని ఆంజనేయులు, రైతులు

టీడీపీ ప్రభుత్వంలోనే రైతుకు మేలు

● రైతు సంఘం రాష్ట్ర నేత ఆంజనేయులు

విజయవాడ : రైతులకు టీడీపీ ప్రభుత్వంలోనే మేలు చేకూరుతుందని రైతు సంఘం రాష్ట్ర నేత చలసాని ఆంజనేయులు అన్నారు. బాపులపాడు మండలంలోని 1700 మంది రైతుల సమస్య పరిష్కారం కావడంతో కలెక్టర్ బి.లక్ష్మీకాంతంను క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన రైతులతో కలిసి సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ కలెక్టర్ చొరవ తీసుకోవడం వల్లే పంట నష్టానికి సంబంధించి కార్పొరేట్ సంస్థల నుంచి రావల్సిన బీమా పరిహారం అందిందన్నారు. బాపులపాడు మండల పరిధిలో సుమారు 5 వేల ఎకరాల మినుము పంటకు నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ క్రమంలో నష్ట పరిహారంగా చెల్లించాల్సిన బీమాను చెల్లించడంలో కార్పొరేట్ సంస్థ జాప్యం వహించడంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. రైతుల విజ్ఞప్తి మేరకు కలెక్టర్ స్పందించి సమస్య పరిష్కరించారన్నారు. నష్టపోయిన రైతుకు రూ.4,700 లు చొప్పున 1700 మందికి లబ్ధిచేకూరిందని తెలిపారు.



అభినందన సభలో పాల్గొన్న ఎన్జీవో నేతలు

ఆదర్శ అధికారి నందిపాటి

● రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ అధ్యక్షుడు అశోక్‌బాబు

విజయవాడ : ట్రెజరీ, అకౌంట్స్ శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన నందిపాటి నాగేశ్వరరావు తోటి అధికారులకు ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ అధ్యక్షుడు పి.అశోక్‌బాబు కొనియాడారు. గాంధీనగర్ ఎన్జీవో కార్యాయలంలో మంగళవారం పదవీ విరమణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ ఖజానా శాఖ లో గుంటూరు, ఒంగోలు, కడప, కృష్ణాజిల్లాలో పనిచేసి తన సేవలందించారన్నారు. శాఖపరమైన సమస్యలను తన దైనశైలిలో పరిష్కరించి తోటి ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్జీవో పశ్చిమ కృష్ణా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, ఖజాన శాఖ జాయింట్ డైరెక్టర్ ఎ.శివప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ జి.లలిత, ఎన్జీవో నేతలు ఎం.డి.ఇక్బాల్, బి.ఆనంద్, డి.సత్యనారాయణ రెడ్డి, కోనేరు రవి, పెన్షనర్ల సంఘ నేతలు పాల్గొన్నారు.

12వ డీఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్ 11నుంచి

లబ్బీపేట స్పోర్ట్స్ : దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు విజయవాడ డివిజన్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 12వ డీఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు రైల్వే చీఫ్ స్టాఫ్, వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ (స్పోర్ట్స్) ఎన్.అర్జునరావు మంగళవారం తెలిపారు.

రైల్వే స్టేడియంలో జరిగే ఈ టోర్నమెంట్‌లో 15 జట్లు పాల్గొననున్నాయని, లీగ్, నాకౌట్ పద్ధతిలో నాలుగు గ్రూపులుగా విభజించి మ్యాచ్‌లు నిర్వహిస్తారని తెలిపారు. టోర్నమెంట్‌ను అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ కె.వేణుగోపాలరావు ప్రారంభిస్తారని ఆయనతో పాటు టోర్నమెంట్ ప్రారంభ, ముగింపు కార్యక్రమంలో డివిజన్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్.ఆర్.గాంధీ, పాల్గొంటారని తెలిపారు.

జిల్లా స్థాయి క్యారమ్స్ టోర్నమెంట్ 5, 6తేదీల్లో

లబ్బీపేట స్పోర్ట్స్ : జిల్లా స్థాయి క్యారమ్స్ టోర్నమెంట్ ఈ నెల 5, 6 తేదీల్లో విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలోని డి2 బ్లాక్‌లో నిర్వహిస్తున్నట్లు క్యారమ్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శివకుమార్ మంగళవారం తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల 4వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు 94915 75055లో సంప్రదించాలన్నారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కు ఎంపిక అవుతారని తెలిపారు. విజేతలుగా నిలిచిన వారు రాష్ట్రస్థాయిలో ఎంపిక అవుతారని తెలిపారు.

తైక్వాండో పోటీలకు ప్రసాదంపాడు చిన్నారులు


పోటీలకు ఎంపికయిన ఎస్.సంజని,ఎస్.కె.చాన్‌బాషా పక్కన కోచ్ అంకమరావు, తైక్వాండో జిల్లా కార్యదర్శి కె.వీరయ్య

గుణదల : జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ప్రసాదంపాడుకు చెందిన ఇరువురు చిన్నారులు ఎంపికయినట్లు తైక్వాండో జిల్లా కార్యదర్శి కె.వీరయ్య తెలిపారు. ప్రసాదంపాడులోని హోప్ ఫర్ హ్యూమానిటీ ఇంగ్లీష్ మీడియం హైస్కూలులో పదో తరగతి చదువుతున్న ఎస్.సంజని, 8వ తరగతి చదువుతున్న ఎస్.కె.చాన్‌బాషా ఈనెల 4, 5, 6 తేదీల్లో ఆగ్రాలో జరుగనున్న తైక్వాండో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయినట్లు చెప్పారు. వారు జూలై 28, 29 తేదీల్లో విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొని స్వర్ణపతకాలు సాధించినట్లు తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా ప్రతిభకనబర్చాలని విద్యాశాఖ అధికారులు కోరారు. వారికి కోచింగ్ ఇచ్చిన అంకమరావును డీఎస్‌డీవో బి.శ్రీనివాసరావు అభినందించారు.

కరాటే రాష్ట్ర స్థాయి పోటీల విజేతలు వీరే

పెనమలూరు : నెల్లూరు జిల్లా కావలిలో గత నెల 30న జరిగిన కరాటే, కుంపూ చాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో నగరానికి చెందిన విద్యార్థులు విజేతలుగా నిలిచారని కరాటే అసోసియేన్ ప్రెసిడెంట్ యు.బ్రహ్మానందం తెలిపారు. ఈ మేరకు వివరాలు తెలుపుతూ కావలి డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విజయవాడకు చెందిన విద్యార్థులు పతకాలు కైవసం చేసుకున్నారన్నారు. జూనియర్ బ్లాక్ బెల్ట్ కటా విభాగంలో ఎం.చరణ్‌తేజ్ స్వర్ణం, సీనియర్ బ్లాక్ బెల్ట్ కటా విభాగంలో కె.విష్ణువర్ధన్ స్వర్ణం, అండర్ 10 బాలుర కటా విభాగంలో పి.వెంకట ఫణికుమార్ స్వర్ణ పతకం సాధించారు. అండర్-10 బాలికల కటా విభాగంలో కె.తేజస్విని స్వర్ణం, అండర్ 13 బాలుర కటా విభాగంలో కె.రోహన్ స్వర్ణం, ఎం.అఖిల్ రజత పతకం, అం డర్ 15 బాలుర కటా విభాగంలో యు.నిరాల్‌కృష్ణ కాంస్య, జి.సిక్వెల్ కాంస్య, వి.ఆకాశ్ స్వర్ణ పతకాలు సాధించినట్లు తెలిపారు. టీమ్ కోచ్ యు.విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారికి అభినందనలు తెలిపారు.


కరాటే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయిన చిన్నారులు

రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డిప్యూటీ డివిజనల్ కార్యదర్శిగా రాఘవేంద్ర

రైల్వేస్టేషన్ : దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ విజయవాడ డివిజన్ డిప్యూటీ డివిజనల్ కార్యదర్శిగా ఆకుల రాఘవేంద్రరావు నియమితులయ్యారు. ఎన్ఎఫ్ఐఆర్ జనరల్ కార్యదర్శి మర్రి రాఘవయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆకుల రాఘవేంద్ర రైల్వే ఇన్‌స్టిట్యూట్ కార్యదర్శిగా, ఎంప్లాయిస్ సంఘ్ సీడబ్ల్యూసీ సభ్యుడుగా కొనసాగుతున్నారు. ఆయనను పలువురు రైల్వే ఉన్నతాధికారులు, సంఘ్ నేతలు అభినందించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేసి, ఎంప్లాయీస్ సంఘ్ అభివృద్ధికి పాటుపడతానని ఈ సందర్భంగా రాఘవేంద్ర తెలిపారు.



ప్రతి టోర్నమెంట్‌లో ఇదే స్ఫూర్తి కొనసాగాలి

లబ్బీపేట స్పోర్ట్స్ : కర్నూలులో గత నెల 28 నుంచి 30 వరకు జరిగిన 21వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ సెపక్‌తక్రా చాంపియన్ షిప్‌లో జిల్లా బాలికల జట్టు రెండో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జట్టు క్రీడాకారులను డాక్టర్ ఎం.ఓబుల్‌రెడ్డి మంగళవారం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ఇదే స్ఫూర్తిని ప్రతి టోర్నమెంట్‌లో చూపి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలన్నారు. చాంపియన్ షిప్‌లో ప్రతిభ చూపిన క్రీడాకారిణిలు బి.రాజకుమారి, జి.భవాని, బాలుర నుంచి కె.చంద్రమౌళి, ఎం.దినేష్‌కుమార్ హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


క్రీడాకారులను అభినందిస్తున్న డాక్టర్ ఓబుల్‌రెడ్డి



రైల్వేస్టేషన్ సమీపంలో గాలిలోకి ఎగురుతున్న గోరింక



వెలుతురు, గాలి రావడడానికి సచివాలయంలోని అన్ని బ్లాకులపై వేసిన సాలెగూడు ఆకారంలో కనిపించే పై కప్పు



ఈ రోజుకి సెలవు అంటూ భానుడు వెళ్లిపోతున్న తరుణంలో.. సాయం సంధ్యలో బంగారు వర్ణంలో కనువిందు చేస్తున్న కృష్ణమ్మ అందాలు

ఫొటో: ఎండీ రఫీ

వారసత్వ సంపదను సంరక్షించుకోవాలి

విజయవాడ కల్చరల్ : సంస్కృతికి సంప్రదాయాలను ప్రతిబింబించే సకల కళానిధి హరి కథాగానం అని నగర మేయర్ కోనేరు శ్రీధర్ అన్నారు. సత్యనారాయణపురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, ఎక్స్‌రే సాహిత్య సాంస్కృతిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "హరికథా సప్తాహం" కార్యక్రమంలో భాగంగా రెండ వర్గాలు మంగళవారం నర్తనశాల కథాంశాన్ని గానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ వారసత్వ సంపద భావితరాలకు అందాలంటే ఈ కళలను సంరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ చెలికాని సీతారామయ్య, మిరియాల ప్రసన్నలక్ష్మి, బోడి ఆంజనేయరాజు, గొట్టిపాటి మోహన్, సిహెచ్.వెంకటసుబ్బయ్య, కొల్లూరి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం తాడేపల్లిగూడెంకు చెందిన ముదపాక బాలసుందరం భాగవతార్‌లను ఘనంగా సత్కరించారు. పరిమి సుబ్రహ్మణ్య కవి భాగవతులు రచించిన నర్తనశాల హరికథను ముదపాక బాలసుందరం భాగవతులు రసవత్తరంగా సందేశాత్మకంగా గానం చేశారు. నవరసాలను పోషిస్తూ ధర్మమే భగవత్స్వరూపమని, ధర్మాన్ని పాటిస్తే భగవంతుడు మనల్ని కష్టాల నుంచి కాపాడతాడని తెలిపారు.

ఎంత గొప్పవారైనా పర స్త్రీల వ్యామోహంలో పడితే పతనం తథ్యమని నర్తనశాల కథ ద్వారా వినిపించారు. వీరి కథాగానానికి వాయులీనంపై పాణ్యం దక్షిణామూర్తి, మృదంగంపై అమ్ముల ప్రసాద్‌లు వాయిద్య సహకారం అందించారు.



హరికథాగానం చేస్తున్న ముదపాక బాలసుందరం భాగవతార్




ముదపాకను సత్కరిస్తున్న మేయర్ శ్రీధర్, కొల్లూరి తదితరులు



స్కూటర్ పార్కింగ్ స్టాండ్ వద్ద ఆందోళన చేస్తున్న వాహనదారులు





వివరాలు లేకుండా ఇచ్చిన టికెట్‌ను చూపిస్తున్న వాహనదారులు

రైల్వేస్టేషన్ పార్కింగ్‌లో 'ధీ'ఎస్టీ

- ఆరు గంటలకు రూ.96లు వసూలు
- టోకెన్‌పై కనిపించని వివరాలు
- ఆందోళనకు దిగిన వాహనదారులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ఒకప్పుడు రైల్వేస్టేషన్ పార్కింగ్‌లో వాహనం పెడితే ఇరవై నాలుగు గంటలకు అయిన అద్దె రూ.32లు. అదే సైకిల్‌కు అయితే రూ.20లు. ఇప్పుడు జీఎస్టీ రావడంతో ఈ ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. దీన్ని పక్కన పెడితే అయిన దాని కన్నా ఎక్కువ డబ్బులు వసూలు చేయడంతో రైల్వే సిబ్బందికి వాహనదారులకు వాగ్వాదం జరిగి చివరకు మంగళవారం రాత్రి ఆందోళనకు దారితీసింది. వాస్తవానికి రైల్వేస్టేషన్‌లో పార్కింగ్ ప్రదేశాలు ప్రైవేటు కాంట్రాక్ట్ ఆధీనంలో ఉంటాయి. కాంట్రాక్ట్ గడువు ముగియడంతో సైకిల్, స్కూటర్ స్టాండ్‌ను రైల్వే అధికారులు సొంతంగా నిర్వహిస్తున్నారు.

సైకిల్‌కు మూడు గంటలకు నాలుగు రూపాయలను అద్దెగా నిర్ణయించారు. దీనిపై 18శాతం జీఎస్టీ అదనం. అంటే వాహనదారుడు మూడు గంటలకు రూ.4.72పైసలు చెల్లించాల్సి ఉంటుంది. స్కూటర్‌కు మూడు గంటలకు పది రూపాయలుగా అద్దెకు నిర్ణయించారు. దీనిపై 18శాతం జీఎస్టీ ఉంటుంది. అంటే వాహనదారుడు రూ.11.80పైసలు చెల్లించాల్సి ఉంటుంది. ఒక వాహనదారుడు ఆరు గంటలపాటు స్కూటర్‌ను స్టాండ్‌లో పెడితే రూ.70.80పైసలు తీసుకోవాలి. అటువంటి కౌంటర్‌లోని రైల్వే సిబ్బంది రూ.96లు వసూలు చేశారు. పైగా వాహనదారులకు ఇచ్చే టికెట్‌పై వాహనం నంబర్, తేదీ తప్ప మిగిలిన వివరాలేమీ లేవు. అసలు ధర ఎంత, దానిపై జీఎస్టీ ఎంత అన్నది కనిపించడం లేదు. దీనిపై వాహనదారులు ఆందోళన చేశారు. కౌంటర్‌లో సిబ్బందిని నిలదీశారు. వారు ఆందోళనకారులకు ఉన్నతాధికారుల నంబర్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అధికారులకు ఫోన్లు చేసినా తగిన విధంగా స్పందించలేదని వాహనదారులు ఆరోపించారు.



పీవీపీ మాల్ యాప్‌ను ప్రారంభిస్తున్న పొట్లూరి రవి తదితరులు

దివ్యాంగులను ప్రోత్సహిద్దాం

పీవీపీ మాల్ వార్షికోత్సవ కార్యక్రమంలో పొట్లూరి రవి

లబ్బీపేట : దివ్యాంగులకు సరైన ప్రోత్సాహాన్ని అందించి వారిలో ఆనందాన్ని పెంపొందించాలని పారిశ్రామికవేత్త పొట్లూరి రవి అన్నారు. పీవీపీ మాల్ 3వ వార్షికోత్సవం సందర్భంగా మాల్ ఆవరణలో మంగళవారం హైస్కూల్ రోడ్డులోని ఆర్ఫ్ఫ్ ఎన్‌జీవోస్ సంస్థ దివ్యాంగులతో భారీ కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పొట్లూరి రవి మాట్లాడుతూ ప్రతిఏటా మాల్ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా వివిధ సేవా సంస్థలతో కలిసి జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, ఈ క్రమంలోనే ఈ సంవత్సరం ఈ సంస్థ చిన్నారులతో జరుపుకోవడం వారికి ఆనందాన్ని పంచి వారికి షాపింగ్ చేసుకునేందుకు దుస్తులు, చాక్‌లెట్స్, ఐస్ క్రీమ్స్‌ను ఉచితంగా అందించినట్లు తెలిపారు. అనంతరం మాల్ మేనేజర్ దిలీప్ మాట్లాడుతూ మాల్ మూడో వార్షికోత్సవం సందర్భంగా నగరంలోని పొట్టి శ్రీరాములు చలువాది మల్లిఖార్జునరావు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రూపొందించిన పీవీపీ మాల్ యాప్‌ను ప్రారంభిచామని, దీని ద్వారా మాల్‌లోని డిస్కౌంట్స్, బ్రాండ్, ప్రొడక్ట్స్, ఫుడ్‌కోర్ట్స్ ఫెస్టివల్ సినిమా సమాచారం, టికెట్స్ వంటి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. అనంతరం దివ్యాంగులకు డ్యాన్స్, పాటలు, క్రాఫ్ట్ తయారు చేసే విధానాన్ని చేసి చూపించారు. కార్యక్రమంలో మాల్ మార్కెటింగ్ మేనేజర్లు చిగురుపాటి అజయ్‌బాబు, సిహెచ్.ప్రమోద్‌రెడ్డి, మాల్ అధినేతలు, ప్రముఖులు పాల్గొన్నారు.

ఒలింపిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా 'యలవర్తి'

గుడివాడటౌన్: ఒలింపిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా గుడివాడ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో వివిధ క్రీడా సంఘాలు యలవర్తిని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గుడివాడకు చెందిన వెంకటేశ్వరరావు, ఎం.ప్రసాద్ ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ మాజీ జిల్లా కార్యదర్శి కె.పి.రావు, వివిధ క్రీడా సంఘాల అధ్యక్షులు పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో యలవర్తిని అభినందించారు.

ఆంధ్రజ్యోతి
4
గన్నవరం
విజయవాడ ● బుధవారం 2 ఆగస్టు 2017
• గన్నవరం • బాపులపాడు • ఉంగుటూరు • విజయవాడ రూరల్

గృహనిర్మాణ మంజూరుకు అర్హుల గుర్తింపు

ఉంగుటూరు: ప్రజాసాధికార సర్వే ప్రకారం గృహనిర్మాణాలు మంజూరు చేసేందుకు అర్హులను గుర్తించేందుకు మంగళవారం బొకినాల, ఉంగుటూరు, పెద్ద అవుటపల్లి గ్రామాల్లో సభలు నిర్వహించారు. ఆయా పంచాయతీ కార్యాలయ ఆవరణల్లో జరిగిన సభల్లో ప్రజల సమక్షంలో అర్హుల, అనర్హుల జాబితాను వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, హౌసింగ్ ఏఈ చౌదరి, వీఆర్వోలు పాల్గొన్నారు.


గ్రామసభలో అధికారులు

మీ ఇంటికి -మీ భూమి సదస్సు తేదీల్లో మార్పులు

విజయవాడ రూరల్ : మీ ఇంటికి మీ భూమి సదస్సుల తేదీల్లో మార్పులు చేసినట్లు తహసీల్దార్ మదన్‌మోహనరావు తెలిపారు. తొలు త ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం గూడవల్లిలో రెవెన్యూశాఖ గ్రామ సభ మంగళవారం ప్రారంభంకావాల్సి ఉండగా, నిడమానూరులో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ నెల రెండున గూడవల్లి, మూడున ఎనికేపాడు, నాలుగున ప్రసాదంపాడు, ఎనిమిదిన రామవరప్పాడు, తొమ్మిదిన నున్న, పదిన పాతపాడు, 11న పి నైనవరం, 17న కె.వి. కండ్రిక, 18న అంబాపురం, 19న జక్కంపూడి, షాబాద, 22న కొత్తూరు, 23న తాడేపల్లి, వేమవరం, 24న ఫైడూరపాడు, 26న రాయనపాడు, 29న గొల్లపూడిలో సదస్సులు జరగనున్నట్లు తెలిపారు.


పనులు పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

గుణదల: రాజుల బజార్ వెంకటప్పయ్య వీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ 5.40లక్షలు మంజూరయ్యాయని రామవరప్పాడు ఉప సర్పంచ్ కొల్లా ఆనంద్ తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను పంచాయతీరాజ్‌శాఖ, పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు మంగళవారం పర్యవేక్షించారు. రోడ్డు నిర్మాణ ంలో నాణ్యతా లోపాలు లేకుండా పనులు నిర్వహించాలని కాంట్రాక్టరును రామవరప్పాడు ఉపసర్పంచ్ కొల్లా ఆనంద్ కోరారు. పనులను టీడీపీ నాయకులు కందిమళ్ల అంజనేయులు, అద్దేపల్లి సాంబశివనాగరాజు,కాంట్రాక్టర్లు వెంకట్రామయ్య,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


ప్లాంటును పరిశీలిస్తున్న జేడీ నరసింహారావు

బయో ఎరువుల ప్లాంటు పరిశీలన

సూరంపల్లి(గన్నవరం) : బయో ఎరువుల తయారీలో ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ జేడీ యు.నరసింహారావు అన్నారు. మండల పరిధిలోని సూరంపల్లి ఏలీఫ్ ఆవరణలో ఉన్న కిసాన్ బయో ఫార్ములేషన్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. కేంద్రంలో తయారయ్యే ఎరువులను తెలుసుకున్నారు. ఇక్కడ ఫాస్ఫో బాక్టీరియా, అజోస్ స్పైరలం ఉత్పత్తి అవుతాయని సంస్థ ఈడీ కె.రవీందర్‌నాథ్ వివరించారు. నాణ్యమైన ఎరువులు తయారీ చేయాలని సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారిణి తేజస్వి, ఎంపీఈవో నాగరాజు పాల్గొన్నారు.

హుసేన్‌సాహెబ్ సేవలు నిరుపమానం

హనుమాన్‌జంక్షన్: ఏపీఎస్ఆర్టీసీలో 30ఏళ్లపాటు హుసేన్ సాహెబ్ అందించిన సేవలు నిరుపమానమని పలువురు కొనియాడారు. గుడివాడ డిపో కండక్టర్‌గా పనిచేసి పదవి విరమణ చేసిన జంక్షన్‌కు చెందిన షేక్ హుసేన్‌సాహెబ్‌ను ఎన్ఎంయూ నాయకులు, స్థానిక ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎన్ఎంయూ గుడివాడ డిపో కార్యదర్శి డి. ఏడుకొండలు మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించి, హుసేన్‌సాహెబ్ ఆర్టీసీ కార్మికులకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూ రాష్ట్ర కార్యదర్శి అరిగెల రవి, నూకల విజయసారథి, పెదవేగి తహసీల్దార్ నజీముల్లాషా, బ్యాంకుఆఫ్ ఇండియా మేనేజర్లు రవి, షేక్ మున్నాఫ్, ఆసిఫ్‌పాషా పాల్గొన్నారు.

ప్రాణాంతక వ్యాధులను నివారించాలి

పలు కేంద్రాల్లో ముమ్మరంగా వ్యాక్సినేషన్

గన్నవరం : ప్రాణాంతకమైన రెండు వ్యాధులను ఒకే వ్యాక్సిన్‌తో నివారించవచ్చని ఎంపీపీ వట్రా కవిత అన్నారు. స్థానిక మండల పరిషత్ ఆవరణలోని సిల్వర్ జూబ్లీ ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు వ్యాక్సిన్ ఇచ్చే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ మీజిల్స్, రుబెల్లా వ్యాధులు ప్రాణాంతకమైనవని ప్రభుత్వం వీటిని నిర్మూలించేందుకు ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. తొమ్మిది నెలల నుంచి 15ఏళ్ల మధ్య పిల్లలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలన్నారు. ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే వ్యాధుల బారి నుంచి కాపాడుకోవచ్చన్నారు. ఎంపీడీవో వై.ఇందిరా ప్రియదర్శిని, మండల వైద్య అధికారిణి జె.సంధ్య, సర్పంచ్ నీలం ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు పడమట రంగారావు, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మన్నే సుందరరావు, ఈవోపీఆర్డీ వివిఎస్ జాన్సన్, హెచ్ఎం పర్వతనేని వెంకట శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ముస్తాబాదలో...

ముస్తాబాద నవభారత్ స్కూల్‌లో డాక్టర్ సిహెచ్ కిరణ్మయి వ్యాక్సిన్ వేశారు. మీజిల్స్, రుబెల్లా వ్యాధులపై వివరించారు. వైద్య సిబ్బంది హెప్సీ, ఎఎన్ఎం రాజ్యలక్ష్మి, ఆశా వర్కర్‌లు సువార్త రంగమ్మ, కుమారి, శివమ్మ, స్కూల్ కరస్పాండెంట్ షేక్ ఇమాం, ప్రిన్సిపాల్ జాకీరా పాల్గొన్నారు.


గన్నవరంలో వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ఎంపీపీ


నున్న జడ్పీ హైస్కూల్‌లో ..

విజయవాడ రూరల్‌లో

విజయవాడ రూరల్ : తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణకు ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం రూరల్ మండలంలో మంగళవారం ప్రారంభమైంది. వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లోనూ వ్యాక్సినేషన్ వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. నున్న జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు జీతం శ్రీనివాసరావు ప్రారంభించారు. పాతపాడు, పి నైనవరం, అంబాపురం, జక్కంపూడి, కొత్తూరు తాడేపల్లి గ్రామాల్లోనూ వ్యాక్సినేషన్ ప్రారంభమైంది. నున్నలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జీతం శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీలు, హైస్కూళ్లలో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని, తల్లిదండ్రులు వీటిని తమ పిల్లలకు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరె విజయ్‌కుమార్, హైస్కూల్ హెచ్ఎం భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉంగుటూరులో..

ఉంగుటూరు: తట్టు, రూబెల్లా వంటి ప్రాణాంతకమైన వ్యాధులను నివారించేందుకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పక వేయించాలని ఎంపీపీ జి. ఇందిర అన్నారు. ఉంగుటూరు జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్‌ను చిన్నారులకు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడీల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.రమేష్ కుమార్, ఎంపిడివో ప్రసాద్, వైద్యులు, ఎఎన్ఎంలు,అంగన్ వాడి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాపులపాడు మండలంలో

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలంలో ఎంఆర్ వ్యాక్సిన్‌ల శిబిరాలను మంగళవారం ప్రారంభించారు. వీరవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం తరపున శిబిరంలో వ్యాక్సిన్‌లు విద్యార్థులకు వేశారు. గ్రామ సర్పంచ్ నందమూరి కృష్ణప్రసాద్ శిబిరాన్ని ప్రారంభించారు. పది టీమ్‌లు విద్యార్థులకు వ్యాక్సిన్‌లు వేశాయి. వీరవల్లి పీహెచ్‌సీ పరిధిలో 2,139 మంది వ్యాక్సిన్‌లకు అర్హత కలిగిన వారు ఉన్నారని వైద్యాధికారి కె.వాణి తెలిపారు. సూపర్‌వైజర్ వి.కె.ఎన్ జయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఉంగుటూరులో ఎంపీపీ ఇందిర..


వీరవల్లి జడ్పీస్కూల్లో...

మీ ఇంటికి -మీ భూమి సభలు వెలవెల

ముస్తాబాద(గన్నవరం) : రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ముస్తాబాదలో మంగళవారం నిర్వహించిన మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం రైతులు లేక వెలవెలబోయింది. ముందస్తు రైతులకు సమాచారం ఇవ్వకపోవటంతో ఎవరు రాలేదని చెప్పారు. మండలంలోని 21 పంచాయతీలలో ముస్తాబాద ఆయకట్టు ఎక్కువ. ఇక్కడ రెవెన్యూ వారు ఏ సమావేశం నిర్వహించిన వందల మంది రైతులు వచ్చి తమ సమస్యలను తెలియజేసేవారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రచారం చేయక పోవటంతో కార్యక్రమం గురించి రైతులకు తెలియలేదు. సోమవారం రాత్రి వీఆర్ఏ జన్మభూమి కమిటీ సభ్యుల వద్ద సంతకాలు చేయించుకుని గ్రామ సభ ఉందని అప్పటికప్పుడు చెప్పారని తెలిపారు. తమకే సమాచారం లేకపోతే రైతులకు ఎలా తెలుస్తుందని ప్రశ్నిస్తున్నారు. గతంలో ఏం జరిగిన ముందుగానే రైతులకు తెలియజేసేవారని అంటున్నారు. వచ్చిన రైతులు గ్రామంలో వీఆర్వో అందుబాటులో ఉండటం లేదని ఇద్దరిని పూర్తి స్థాయిలో ఇక్కడే ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత, ఆర్ఐ సునీల్, వీఆర్వోలు నవీన్‌రెడ్డి, అట్లూరి సునీల్, మురళీ తదితరులు పాల్గొన్నారు.


దరఖాస్తులు అందజేస్తున్న రైతులు


రైతులు రాక ఖాళీగా ఉన్న కుర్చీలు

చివరి ఆయకట్టుకు నీరందించాలి

ఉంగుటూరు: వరి సాగుకు చివర ఆయకట్టు వరకు నీరు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అధికారులను ఆదేశించారు. మండలంలోని పొనుకుమాడు, గారపాడు, పెద్ద అవుటపల్లి, కొయ్యగూర పాడు, ఆముదాలపల్లి, ఉంగుటూరు గ్రామాల రైతులు పొనుకుమాడు చానల్ నుంచి తగినంత సాగునీరు రాకా దమ్ము చేసిన పొలాలు ఎండిపోతున్నాయని, తమకు నీరు అందించేదుకు చర్యలు తీసుకోవాలని మంగళవారం వంశీ వద్ద విన్నవించుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే వంశీ సంబంధిత ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘం అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి ఆత్కూరులోని పొనుకుమాడు చానల్ ఎస్కేప్ ద్వారా నీటిని విడుదల చేయవలసిందిగా అధికారులను ఆదేశించడంతోపాటు అప్పటికప్పుడు నీటిని విడుదల చేయించారు. తమ సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీమహాలక్ష్మి సుదర్శన యాగం 6న

కొండపావులూరు(గన్నవరం) : విజయవాడ గణపతి సచ్చిదానంద ఆశ్రమంలో ఈ నెల ఆరున శ్రీ మహాలక్ష్మీ సుదర్శన యాగం నిర్వహిస్తున్నట్లు అర్చకులు రమణ మూర్తి మంగళవారం తెలిపారు. కొండపావులూరు గోశాల వద్ద విలేకరులతో మాట్లాడారు. శ్రావణమాసంలో ఉభయ రాష్ట్రాల్లోని పది ప్రదేశాల్లో శ్రీ కళా అర్ష విజ్ఞాన ట్రస్టు నిర్వాహణలో జరుగుతుందన్నారు. ఆర్థిక సంక్షోభాన్ని అవలీలగా నిర్మూలించగలిగే శక్తివంతమైన సుదర్శన మహా చక్రం, శ్రీ మహాలక్ష్మిని 111 కుండాలలో హోమరూపంగా ఆరాధించటమే యాగం స్వరూపమన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

ఇన్‌చార్జి జడ్పీ సీఈవో సత్యనారాయణ

జక్కులనెక్కలం(గన్నవరం) : గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఇన్‌చార్జి జడ్పీ సీఈవో ఎన్‌వివి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని జక్కులనెక్కలంలో గృహ నిర్మాణాలపై మంగళవారం గ్రామసభ జరిగింది. దీనిలో భాగంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్ సర్వేలో గ్రామంలో 101 పక్కా ఇళ్లులేవని తేలిందన్నారు. వీటిలో అర్హులను గుర్తించి ఇళ్లు మంజూరు చేయటం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ పథకం ద్వారా రూ.1.50 లక్షలు, పిఎంఎ ద్వారా రూ.రెండు లక్షలు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను వేగంగా నిర్మించాలన్నారు. అనంతరం గ్రామంలో డ్రెయినేజీలను పరిశీలించారు. కొందరు డ్రెయిన్లను పూడ్చివేయటంతో వెంటనే నోటీసులు ఇచ్చి తొలగించాలని కార్యదర్శి విజయకుమారిపి ఆదేశించారు. నూజివీడు డీఎల్‌పీవో బాలయోగి, మండల ప్రత్యేకాధికారి సుధాకర్, ఎంపీడీవో వై.ఇందిరా ప్రియదర్శిని, సర్పంచ్ కాట్రు ఏసమ్మ, హౌసింగ్ ఏఈ సాయిబాబు, వీఆర్వో ప్రవీణ్, మాజీ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


గృహనిర్మాణాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో సత్యనారాయణ

ఘనంగా న్యాయవాది వెంకట రమణ జన్మదిన వేడుకలు

గన్నవరం : ప్రముఖ న్యాయవాది కలపాల వెంకట రమణ జన్మదిన వేడుకలను మంగళవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక విద్యానగర్‌లోని స్వగృహానికి భారీ సంఖ్యలో రాజకీయ ప్రముఖులు, న్యాయవాదులు, అభిమానులు, స్నేహితులు పూల బోకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక బాలికొన్నత పాఠశాలకు రూ.25వేలు ఫిక్సిడ్ డిపాజిట్ చేసిన పత్రాలను హెచ్‌ఎం అన్నపూర్ణరాణికి అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో ప్రతి ఏటా ఏడవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన వారికి తన మాతృమూర్తి, ఝాన్సీ లక్ష్మీబాయి పేరున గోల్డ్ మెడల్ అందజేయటం జరుగుతుందన్నారు. పదవ తరగతి గదులకు డిస్‌ప్లే బోర్డులు, దావాజీగూడెం ఎంపీపీ పాఠశాలకు వాటర్ టిన్నులు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కెవి రమణ మాట్లాడుతూ దాతృత్వంలో ఉండే సంతోషం ఎక్కడా ఉండదన్నారు. ఈ పాఠశాలలో సుదీర్ఘకాలం ఉపాధ్యాయురాలుగా పని చేసిన తన తల్లి పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దటంలో ఎంతో కృషి చేసిందన్నారు. ఏఎంసీ చైర్మన్ పొట్లూరి బసవరావు, ఎంఈవో బిజి మార్గరెట్ పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా తరలివెళ్ళి కెవిఆర్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్నారు. వైస్ఎంపిపి గొంది పరందామయ్య, కెవిఆర్ కిషోర్, రాజులపాటి శ్రీనివాసరావు, షేక్‌హాజీ భాషా, సర్పంచ్ నీలం ప్రవీణ్‌కుమార్, పాలడుగు నాని నిడమర్తి చిన్నారావు, రెడ్డి రామకృష్ణ, కరిముల్లా తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.


కేక్ కట్ చేస్తున్న వెంకట రమణ


పూడికతీత పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

పూడికతీత పనుల పరిశీలన

హనుమాన్‌జంక్షన్: స్థానిక అప్పనవీడులోని జాతీయ రహదారికి ఇరువైపుల ఉన్న ప్రధాన డ్రెయినేజీల్లో పూడికతీత పనులను మంగళవారం ఉదయం ప్రభుత్వ విప్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పరిశీలించారు. గత 15రోజులుగా ప్రధానడ్రెయిన్లలో పూడికతీత పనులను సర్పంచ్ కొత్తూరి రంగమ్మ ఆధ్వర్యంలో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పూడికతీత పనులు పరిశీలించిన అనంతరం చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు మురుగుకాలువల్లో పూడుకుపోయిన మురుగును తొలగించేందుకు ముందుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉంది

గన్నవరం:ఎస్సీ వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి అన్నారు. స్థానిక వీనస్ సెంటర్‌లో వర్గీకరణ సాధన కోసం చేస్తున్న రిలే దీక్షలు మంగళవారానికి ఐదవ రోజుకు చేరాయి. దీక్షలకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మంద వేణు, మండల అధ్యక్షుడు చోడవరపు వెంకటేశ్వరరావు బీజేపీ నాయకులు నాదిండ్ల మోహన్, పోలిమెట్ల జయరాజ్, నెరుసు శ్రీనివాసరావు, నల్లమోతు రమేష్, నిడమర్తి చిన్నారావు, పులపాక విజయ్ పాల్గొన్నారు.


దీక్షలకు బీజేపీ నేతల సంఘీభావం

నున్నలో రైతు బజార్ ఏర్పాటు..!

నున్న (విజయవాడ రూరల్) : నున్నలో రైతు బజార్ ఏర్పాటు కానుంది. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రైతు బజార్‌ను మంజూరు చేయించేందుకు హామీ ఇవ్వటంపై స్థలం కేటాయింపుపై నున్న పంచాయతీ పాలకవర్గం అత్యవసర సమావేశం మంగళవారం జరిగింది. సర్పంచ్ కర్రె విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పంచాయతీ కార్యాలయం సమీపంలో మంచినీటి చెరువు కట్ట పక్కనే ఉన్న మాంసం దుకాణాల స్థానంలో రైతు బజార్‌ను ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించాలని తీర్మానం చేశారు. నున్న పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ గోడ పక్కన రూ.7.5 లక్షలతో ఫిష్ మార్కెట్‌ను ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని కేటాయిస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. అక్కడే మాంసం దుకాణాలను కూడా ఏర్పాటు చేసుకోవాలని సమావేశం సూచించింది. నున్నకు రైతు బజార్‌ను మంజూరు చేయటంపై సమావేశం హర్షం వ్యక్తం చేసింది.

ఖరీఫ్ సీజన్‌కు విత్తనాలు అందజేత

సూరంపల్లి(గన్నవరం) : ఖరీఫ్ సీజన్‌కు 10,297 క్వింటాళ్ల విత్తనాలను రైతులకు అందజేశామని వ్యవసాయశాఖ జేడీ యు.నరసింహరావు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని సూరంపల్లిలో విలేకరులతో మాట్లాడారు. పచ్చిరొట్ట 14,500, జింక్, బోరాన్ 1896 మెట్రిక్ టన్నులు అందజేయటం జరిగిందని చెప్పారు. ఈ ఏడాది వ్యవసాయ రుణాలు రూ.4,600 వేల కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకూ రూ.3100 కోట్లు రైతులకు ఇవ్వటం జరిగిందన్నారు. 87342హెక్టార్‌లో పట్టిసీమ నీటి ద్వారా పంటలు వేశామన్నారు. మెట్ట ప్రాంతంలో 12392 హెక్టార్లలో నాట్లు పడ్డాయన్నారు. కాటన్ 42286, షుగర్‌కేన్ 9188, మొక్కజొన్న 4589, పెసర 4693, మినుము 1932, వేరుశనగ 824, కంది 1068 , మిర్చి 105, పసుపు 867 హెక్టార్‌లలో పంటలు సాగులో ఉన్నాయన్నారు. జిల్లాలో 3.30 లక్షల హెక్టార్‌లో సాగు చేయాల్సి ఉన్నప్పటికీ 50శాతం పూర్తి అయిందని చెప్పారు. ఆగస్టు 15నాటికి పూర్తి అవుతాయని చెప్పారు. 7500 నుంచి 8వేల క్యూసెక్కు నీరు వస్తుందని చెప్పారు. రెయిన్ ఫాల్ రైతులకు అనుకూలంగా ఉందన్నారు. ఇలానే ఉంటే పంటలు సమృద్ధిగా పండుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. వివిధ గ్రూపులకు చెందిన 35వేల మంది రైతులకు రూ.70కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. ఎరువుల దుకాణాల్లో లైసెన్స్, ధరల పట్టిక ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఏవో తేజస్వీ పాలొన్నారు.


హనుమాన్ నగర్‌లో రోడ్డు నిర్మిస్తున్న టీడీపీ నేత కొల్లి వెంకట్రావు

హనుమాన్ నగర్‌లో రోడ్డు నిర్మాణం

హనుమాన్‌జంక్షన్: మండల కేంద్రమైన బాపులపాడు పంచాయతీ పరిధిలోని హనుమాన్‌నగర్‌లో సొంత నిధులతో రోడ్డు నిర్మాణానికి గ్రామటీడీపీ అధ్యక్షుడు, సహకార సంఘంఅధ్యక్షుడు కొల్లి వెంకట్రావు శ్రీకారం చుట్టారు. హనుమాన్ నగర్‌లోని చెరువుగట్టుపై నివసిస్తున్న పేదలకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో వారు పడుతున్న ఇబ్బందులను వెంకట్రావు దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఆయన తన సొంతనిధులు రూ.70వేలు వెచ్చించి రోడ్డునిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కట్టావాసు, సరిపల్లి అద్భుతరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


చిరివాడలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్థులు

ఉపాధ్యాయులకు సత్కారం

హనుమాన్‌జంక్షన్: బాపులపాడు మండలం చిరివాడలో ఎంపీయూపీ స్కూల్లో పనిచేసి బదిలీ అయిన ముగ్గురు ఉపాధ్యాయులను మంగళవారం గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. ఎంపీయూ పీస్కూల్లో పనిచేసిన దయాల ప్రభాకర్‌రావు, సిహెచ్ శివ, కె.తాతబాబులను ఎస్‌ఎమ్‌సీ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పూలమాలలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కె.ఎస్‌జాన్సన్ విద్యార్థులకు ఎస్.ఎస్.ఏ ద్వారా వచ్చిన భోజన పథకం ప్లేట్లను విద్యార్థులకు అందజేశారు. కులధ్రువీకరణ పత్రాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మండలి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు అక్కిరాజు, ఎస్‌ఎమ్‌సీ చైర్మన్ బేతాళ వెంకట రమణ, ఉపసర్పంచ్ చౌటపల్లి సోమ్‌బాబు, గురమ్మూర్తి, వంజరపు వెంకటేశ్వరరావు, సింగవరపు సూర్యారావుపాల్గొన్నారు.

డ్రైయిన్ పూడికతీత పనులు ప్రారంభం

పెనమలూరు: స్థానిక పాత పోలీస్ స్టేషన్ సమీపంలో నివాసాల మధ్య డ్రైయినేజీ పూడిక తీత పనులు మంగళవారం చేపట్టారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఇటీవల పాదయాత్ర నిర్వహించగా స్థానికులు డ్రైయినేజీ సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే పొక్లెయిన్‌తో డ్రైయిన్ పూడికతీత పనులు చేపట్టారు. దాదాపు 70 కుటుంబాలు నివసిస్తున్న ప్రాంతానికి డ్రైయినేజీ సమస్య తీరింది. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.





వంటసామగ్రి, కుర్చీలు అందిస్తున్న సర్పంచ్ విజయకుమార్

వంట సామగ్రి, కుర్చీలు అందజేత

ఆకునూరు (ఉయ్యూరు): అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతులు కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఆకునూరు సర్పంచ్ కాకాని విజయకుమార్ అన్నారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు పంచాయతీ, దాత గారపాటి జగదీష్ విరాళంతో కొనుగోలు చేసిన వంట సామగ్రి, కుర్చీలు, చాపలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్న అమృతహస్తం అమలు చేసేందుకు అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతులు లేకపోవడంతో రూ.25 వేలతో వస్తువులు, కుర్చీలు సమకూర్చినట్లు చెప్పారు. ఐసీడీఎస్ అధికారి అన్న పూర్ణ, గారపాటి నాని, కార్యదర్శి కె.లక్ష్మయ్య, ఏసీడీపీవో పి.బేబి తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు కుట్టుమెషిన్లు అందిస్తున్న మంచినేని పరమేష్

25 మంది మహిళలకు కుట్టుమెషిన్లు

పోరంకి (పెనమలూరు): మహిళలు స్వయం శక్తితో అభివృద్ధి చెందాలని మంచినేని వెంకటరత్నం చారిటీస్ ఛైర్మన్ మంచినేని పరమేష్ తెలిపారు. పోరంకిలోని ఆయన కార్యాలయంలో 25 మంది పేద మహిళలకు మంగళవారం ఆయన కుట్టు మెషిన్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం స్త్రీ సంక్షేమానికి ఎంతో సహకారం అందిస్తుందన్నారు. కుటుంబంలో భర్త సంపాదనే కాకుండా మహిళ కూడా ఎంతోకొంత సంపాదిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక సమస్యలు ఉండవన్నారు. ఎంపీపీ బొర్రా కనకదుర్గ, వైస్ ఎంపీపీ కోయా ఆనదప్రసాద్, సర్పంచ్ వి.స్వరూపరాణి, తోటకూర సుబ్బారావు, బొర్రా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కౌలు రైతు గుర్తింపు కార్డులు అందిస్తున్న తహసీల్దార్ మురళీకృష్ణ

రైతు సమస్యల పరిష్కారానికే..

గోసాల (పెనమలూరు): రైతు సమస్యల పరిష్కార వేదికే మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమమని తహసీల్దార్ మురళీకృష్ణ తెలిపారు. గోసాలలో మంగళవారం మీ ఇంటికి - మీ భూమి గ్రామసభ జరిగింది. 56 మందికి కౌలు రైతు గుర్తింపు కార్డులు అందజేశారు. 26 మందికి అడంగల్‌లో భూమికి సంబంధించిన మార్పులు, చేర్పులు చేపట్టారు. 11 మందికి తేడాలున్న భూ సర్వే నెంబర్లను సరి చేశారు. రైతు సమస్యలపై రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగకుండా మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమం ఎంతో మేలు చేసిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలువురు రైతులు చిన్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కార మార్గం చూపారు. సర్పంచ్ వోడవరపు సుజాత, ఎంపీపీ బొర్రా కనకదుర్గ, వైస్ ఎంపీపీ కోయా ఆనదప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు బొగ్గవరపు శ్రీనివాసరావు, కోనేరు వెంకటేశ్వరరావు, కోనేరు కోటేశ్వరరావు పాల్గొన్నారు.



ఎమ్మార్ టీకాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్



పెనమలూరులో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

వ్యాధులు సోకకుండా టీకాలు వేయించాలి

ఉయ్యూరు: పిల్లలకు వ్యాధులు సోకకుండా టీకాలు వేయించి సహకరించాలని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ అన్నారు. తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు ఎమ్మార్ టీకా కార్యక్రమాన్ని స్థానిక జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి ఈ టీకాలు వేయించడం ఎంతో మంచిదన్నారు. ఈ రెండింటికి ఇది వరకే టీకాలు వేయించినా ప్రస్తుతం ఎమ్మార్ టీకా కూడా వేయించుకోవాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ టీకా వేస్తారన్నారు. నగర పంచాయతీ ఛైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, వైద్యాధికారి కె.భారతి, ఇన్‌చార్జి ఎంఈవో కె.విశ్వమోహన్, ఆరోగ్య సూపర్‌వైజర్ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కంకిపాడులో టీకా వేస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

పెనమలూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎంపీడీవో విమాదేవి ఆధ్వర్యంలో మంగళవారం తట్టు, పొంగు నివారణ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తట్టు, రుబెల్లా వైరస్ వ్యాధులని దీని వల్ల పిల్లలకు దగ్గు వస్తుందన్నారు. దీని వల్ల శ్వాసకోశ వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉన్నందున దీర్ఘకాల సమస్యగా మారుతుందన్నారు. ప్రభుత్వం ముందు జాగ్రత్తగా తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు వ్యాక్సిన్ అందిస్తుందన్నారు. మండలంలో 33,133 మందికి వ్యాక్సిన్ వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేకాధికారి కృష్ణకుమారి, ఎంపీపీ బి.కన కదుర్గ, వైస్ ఎంపీపీ కోయా ఆనంద్ ప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు బొగ్గవరపు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు: తట్టు, పొంగు నివారణ వ్యాక్సిన్‌ను 15 సంవత్సరాల్లోపు పిల్లలు తప్పని సరిగా వేయించుకోవాలని ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం చిన్నారులకు ఉచితంగా వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తట్టు, పొంగు వ్యాధుల నిరోధానికి ఈ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి చిత్ర, సిబ్బంది పాల్గొన్నారు. కంకిపాడు జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ దేవినేని రాజా, హెచ్ఎం వి.పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విస్తరణాధికారి షరీఫ్

తీగజాతి పైర్లలో సంప్రదాయ పద్ధతి పాటించాలి

తాడిగడప/పెదపులిపాక (పెనమలూరు): తీగ జాతి పైర్లలో సంప్రదాయ పద్ధతి అనుసరిస్తే రైతుకు అధిక దిగుబడితో పాటు ఆదాయం చేకూరుతుందని వ్యవసాయ విస్తరణాధికారి షరీఫ్ పేర్కొన్నారు. తాడిగడప, పెదపులిపాక గ్రామాల్లో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీగ జాతి పైర్లను నేలపై పాకిస్తారని నాలుగు నెలల్లో దాని జీవిత కాలం పూర్తవుతుందన్నారు. అలాకాకుండా పెండాల్ పద్ధతిలో పందిరి వేసి సాగు చేస్తే పైరు మరో రెండు, మూడు నెలలు అదనంగా పెరుగుతోందన్నారు. దీంతో రైతుకు రూ.40 వేలు అదనంగా లాభం ఉంటుందన్నారు. పెండాల్ పద్ధతిలో చీడపీడల ఉధృతి చాలా తక్కువ గమనించినట్లు చెప్పారు.

వేధింపుల భర్తపై కేసు

తాడిగడప (పెనమలూరు): ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను అధిక సొమ్ము కోసం వేధిస్తున్న భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. తాడిగడపకు చెందిన పి.అనూషను రెండేళ్ల క్రితం శివశంకర్ వివాహం చేసుకున్నాడు. అధిక సొమ్ము కోసం భార్యను వేధించడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఖోఖో క్రీడాకారులను అభినందిస్తున్న సర్పంచ్ చంద్రశేఖర్

ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాలి

కోలవెన్ను (కంకిపాడు): గ్రామాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించి వారికి తగిన వసతులు కల్పించాలని కోలవెన్ను సర్పంచ్ తుమ్మల చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. జూలై 29, 30 తేదీల్లో మచిలీపట్నంలో జరిగిన నల్లవ స్టూడెంట్స్ ఒలింపిక్ గేమ్స్ పోటీల్లో ఖోఖో విజేతలను మంగళవారం కోలవెన్నులో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను గుర్తించి వారి ప్రతిభకు పదును పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంద సేవా సంస్థలు వీరికి వసతులు కల్పించాలన్నారు. దేశ స్థాయిలోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. శిక్షకుడు మణికంఠ మాట్లాడుతూ అంతర్ జిల్లాల స్థాయిలో జరిగిన పోటీల్లో తూర్పు గోదావరి జిల్లాపై విజయం సాధించి ఈ నెల 25వ తేదీన మహారాష్ట్రలో జరిగే అంతర్ రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా క్రీడాకారుల ప్రయాణ ఖర్చుల నిమిత్తం తుమ్మల చంద్రశేఖర్ ఆర్థిక సాయాన్ని అందజేశారు. జట్టు కెప్టెన్ అక్బర్ బాషా పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఉయ్యూరు: వర్షాకాలంలో వచ్చే డయేరియా, ఇతర సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిల్లల వైద్యుడు పి.పవన్‌కళ్యాణ్ అన్నారు. సీజనల్ వ్యాధులు, డయేరియా, ఆరోగ్యం అనే అంశంపై స్థానిక ఉయ్యూరు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రత తదితర ఆరోగ్య అంశాలపై పలు సూచనలు చేశారు. స్కూల్ డైరెక్టర్ ఎం.కె.బాబు, ప్రిన్సిపాల్ షీలారాజన్, డీన్ మణికుట్టిన్ పాల్గొన్నారు.

పోలీసుల వేధింపులు ఆపాలి

కుందేరు (కంకిపాడు): పోలీసులు అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని కుందేరుకు చెందిన పలువురు మంగళవారం తహసీల్దార్‌కు విన్నవించారు. గ్రామానికి చెందిన మరీదు హరి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జూలై 30వ తేదీన ఇంట్లో పేకాట, కోడింపందేలు ఆడుతున్నారంటూ పలువురిని స్థానిక పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారన్నారు. కోర్టులో ఫైన్ చెల్లించి బయటకు వచ్చిన తమను అక్రమంగా బైండోవర్ అవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. పేకాట, కోడి పందేలు ఆడకపోయినా కావాలనే కక్ష పూరితంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని వాపోయారు. తమకు న్యాయం చేయాలని, లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.


గ్రామ నడిబొడ్డున అభివృద్ధి చేసిన ఊర చెరువు

దాతల చేయూత
ఆదర్శం వైపు అడుగులు

• ఎన్‌ఆర్‌ఐలు, దాతల సహాయ సహకారాలు • బోళ్లపాడులో సౌకర్యాలు

బోళ్లపాడు (ఉయ్యూరు)

గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐలు, దాతల సహాయ సహకారంతో బోళ్లపాడును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు స్థానికులు నడుం బిగించారు. ప్రభుత్వం నుంచి అందే నిధులతో పాటు గ్రామం నుంచి ఇతర దేశాలకు వెళ్లి స్థిరపడిన వారు జన్మభూమిపై మమకారంతో ఇచ్చిన విరాళాలతో గ్రామాభివృద్ధి కమిటీ పలు ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టింది. అమెరికాలో వైద్యుడిగా స్థిరపడిన టి.మురళీకృష్ణారెడ్డి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విరాళం అందజేశారు. ఊర చెరువులు బాగుచేసి వేసవిలో కూడా పశువులు, పంటలకు నీరు అందుబాటులో ఉండేలా నీటి సంరక్షణకు అనువుగా ఏర్పాట్లు చేశారు. గ్రామ నడిబొడ్డున ఉన్న చెరువు చుట్టూ కంచె ఏర్పాటు, కట్టపై కొబ్బరి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పూనుకున్నారు. గ్రామంలో క్రీడాకారుల ను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలలో ఆట స్థలం అభివృద్ధి, ఆట వస్తువులు ఏర్పాటు చేశారు. పాడైపోయిన పశు వైద్యశాల భవనం పునర్నిర్మాణానికి ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతోపాటు దాతల సహకారంతో అన్ని వసతులు కల్పించి పశు పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారు. దాతల సాయంతో రామేశ్వరాలయం పునర్నిర్మాణం, రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు బీరువాలు, ఇతర సామగ్రి అందజేయడమే కాకుండా, మరో ఎన్‌ఆర్‌ఐ టి.పిచ్చిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా గ్రామంలో కమ్యూనిటీ హాల్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవనం నిర్మించి జన్మభూమిపై తన ప్రేమాభిమానం చాటారు. వీటికి తోడు స్మార్ట్ విలేజ్ అభివృద్ధి పనులకు ప్రభుత్వ నిధులతో మినీ బైపాస్‌రోడ్డు, 40 వేల లీటర్ల వాటర్ ట్యాంక్, సీసీ రోడ్లు నిర్మించారు. ఎంపీ, ఎమ్మెల్సీ నిధులతో వాటర్ ప్యూరిఫై ఏర్పాటు చేసి గ్రామస్థులకు నామమాత్రపు ధరకు అందజేస్తున్నారు.


తుమ్మూరు పిచ్చిరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్, ప్రాథమిక వైద్యశాల భవనం

రేపు గ్రామాన్ని సందర్శించనున్న కలెక్టర్

బోళ్లపాడు గ్రామాన్ని కలెక్టర్ లక్ష్మీకాంతం గురువారం సందర్శించనున్నట్లు తెలిసింది. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన వాటిని పరిశీలించనున్నట్లు సమాచారం.


పాఠశాలలో అభివృద్ధి చేసిన క్రీడా మైదానం


మరమ్మతులు చేసి వసతులు కల్పించిన పశువైద్యశాల


పునర్నిర్మించిన రామేశ్వరాలయం

దాతల సహకారం అభినందనీయం



గ్రామాభివృద్ధికి దాతల సహాయ సహకారాలు అభినందనీయం. గ్రామంలో జన్మించి ఇతరదేశాల్లో స్థిరపడిన వారు జన్మస్థలంపై మమకారంతో సాయం అందించి జన్మభూమి రుణం తీర్చుకోవడం ప్రశంసనీయం. ట్రస్టు ఏర్పాటు చేస్తే గ్రామానికి సాయం అందించేందుకు మురళీకృష్ణారెడ్డి ఉత్సాహంగా ఉన్నారు. ఆయనతోపాటు మరింత మంది ముందుకు వస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కమిటీ కృషి చేస్తుంది.

\- ఎంపీపీ టి.గంగారత్నం

దాతల సహకారంతో మరింత అభివృద్ధి



గ్రామాభివృద్ధికి దాతలు సహాయ, సహకారాలందిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులకు తోడు గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐలు అందించిన సాయంతో పలు అభివృద్ధి పనులు చేశాం.

\- సర్పంచ్ వంగా రాజ్యలక్ష్మి


మాట్లాడుతున్న పంచాయతీ రాజ్ కమిషనర్ రామాంజనేయులు

మట్టి వినాయకుణ్ణే పూజించాలి

పెనమలూరు: ప్రకృతిని కాపాడుకోవటానికి సహజసిద్ధంగా తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని పంచాయతీ రాజ్ కమిషనర్ రామాంజనేయులు పేర్కొన్నారు. పెనమలూరులోని 'మన గ్రామాన్ని' మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా తయారు చేస్తున్న మట్టి వినాయక విగ్రహాలను చూసి అభినందించారు. రసాయన పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలతో నీరు కలుషితమై ప్రకృతికి ఎంతో హాని జరుగుతుందన్నారు. రసాయనిక పదార్థాలతో కూడిన బొమ్మలను వినియోగించి నిమజ్జనం చేయడంతో కలుషితమవుతుందన్నారు. భావి తరాలకు మంచి జరగాలంటే మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను వాడటం చాలా శ్రేయస్కరమన్నారు. ఎన్‌ఆర్‌ఐ కోమటి జయరామ్, రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ కమిషనర్ వరప్రసాద్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ రాజగోపాల్, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కృష్ణకుమారి, ఎంపీడీవో ఉమాదేవి, తహసీల్దార్ వి.మురళీకృష్ణ, గంగూరు సర్పంచ్ నందేటి దేవమణి పాల్గొన్నారు.

డేటా ఎనలిటిక్స్‌లో ఉద్యోగాలు

కానూరు (పెనమలూరు రూరల్): డేటా ఎనలిటిక్స్‌లో ఉద్యోగావకాశాలు అధికంగా ఉన్నాయని హైదరాబాద్‌కు చెందిన సీనియర్ డేటా ఎనలిస్ట్ ఎం.సత్యప్రకాష్ అన్నారు. పీవీపీ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఐటీ విభాగం ఆధ్వర్యంలో మిడ్ లెవల్ మేనేజరల్ స్కిల్స్ ఆన్ డేటా ఎనలిటిక్స్ అనే అంశంపై మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పెద్ద మొత్తంలో ఉన్న డేటా తీసుకుని దానిని ప్రాసెసింగ్ చేసి దానిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పరిశ్రమలు లాభాల బాటలో పయనించడానికి డేటా ఎనలిటిక్స్ ఉపయోగపడుతుందన్నారు. ప్రిన్సిపాల్ కె.శివాజీ బాబు, ఐటీ విభాగాధిపతి బి.వి.సుబ్బారావు, అధ్యాపకులు జె.రాజేంద్రప్రసాద్, పి.వి.ఎస్.లక్ష్మి, ఎం.సుధీర్ బాబు, ఎల్.రవి కుమార్, టి.ఒ.రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.


టైలు, బెల్టులు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకుడు కొణిజేటి రాజాబాబు

టైలు, బెల్టులు అందజేత

వేల్పూరు (కంకిపాడు): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని వేల్పూరు టీడీపీ నాయకుడు కొణిజేటి రాజాబాబు అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఆయన విద్యార్థులకు ఉచితంగా టైలు, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు కూడా చేయూతనివ్వాలని కోరారు. టీడీపీ నాయకులు పామర్తి లవ్‌కుమార్, పామర్తి రాము, కిలారు రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవలో రెవెన్యూ శాఖ

పెదఓగిరాల (ఉయ్యూరు): రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేకాధికారి సత్యనారాయణ అన్నారు. పెదఓగిరాలలో మంగళవారం జరిగిన గ్రామసభలో మాట్లాడారు. సభ ఉద్దేశాన్ని తహసీల్దార్ రోహిణీ దేవి తెలిపారు. ఈ సందర్భంగా 45 దరఖాస్తులు రాగా వాటిలో 15 అక్కడికక్కడే పరిష్కరించి మిగిలినవి ఆన్‌లైన్ చేశారు.

సమాజ సేవలో 'రోటరీ' ముందంజ

ఉయ్యూరు: సమాజ సేవలో రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందని రోటరీ 3020 జిల్లా గవర్నర్ జి.వి.రామారావు అన్నారు. స్థానిక రామకృష్ణ రిక్రియేషన్ క్లబ్ ఆడిటోరియంలో ఉయ్యూరు రోటరీ, ఇన్నర్‌వీల్ క్లబ్‌ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా 12 లక్షలుకుపైగా సభ్యత్వం కలిగి 112 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రోటరీ క్లబ్ ప్రపంచంలో పోలియో నిర్మూలనకు కంకణం కట్టుకుందన్నారు. కేసీపీ సహాయ, సహకారాలతో ఉయ్యూరు క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఉయ్యూరు క్లబ్ ఏర్పాటు చేసిన తరువాత అనేక మైలురాళ్లు అధిగమించి సేవా కార్యక్రమాల్లో ప్రథమ స్థానంలో ఉంటుందని, భవిష్యత్‌లో మరిన్ని సేవలందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని క్లబ్ కౌన్సిలర్ జి.వెంకటేశ్వరరావు అన్నారు. కేసీపీ యాజమాన్య సహకారంతో క్లబ్ పలు సేవాకార్యక్రమలు చేస్తుందన్నారు. రోటరీ నేత్ర వైద్యశాల, వృద్ధాశ్రమం, గ్రీనరీ, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు వంటివి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. గత సంవత్సరం చేసిన సేవాకార్యక్రమాలు, అందుకు గుర్తింపుగా లభించిన పురస్కారాలను కార్యదర్శి అనీస్ తెలియజేశారు. జిల్లా అసిస్టెంట్ గవర్నర్ శ్రీనివాసరావు, భువనేశ్వరీదేవి, కొండలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పది మంది విద్యార్థులకు రూ.70,000 స్కాలర్‌షిప్‌లు, ఇద్దరికి ట్రై సైకిళ్లు అంద జేశారు. క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎస్.సంపత్‌కుమార్, కార్యదర్శిగా సయ్యద్ అనీస్, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా రమాదేవి, శ్రీదేవిచే గవర్నర్ రామారావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఇన్నర్‌వీల్ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు మహాలక్ష్మి, భువనేశ్వరీదేవి పాల్గొన్నారు.



వీరబాబు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

జవాన్ వీరబాబు సేవలు చిరస్మరణీయం

ఉయ్యూరు: విధి నిర్వహణలో మరణించిన సీఐఎస్ఎఫ్ జవాన్ వీరబాబు సేవలు చిరస్మరణీయమని బీజేపీ పట్టణ అధ్యక్షుడు దివిచిన్మయ అన్నారు. కాశ్మీర్ యూరి సెక్టార్‌లో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు గాయపడి మరణించిన వీరబాబు కుటుంబ సభ్యులను మంగళవారం కలుసుకొని ఓదార్చారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వీరబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు కె.శేషిరెడ్డి, తోట్లవల్లూరు మండల పార్టీ అధ్యక్షుడు మోర్ల అంకశ్రీనివాసరావు, దళిత మోర్చా నాయకుడు అజయ్, ఉయ్యూరు మండల అధ్యక్షుడు వల్లూరుపల్లి మురళీకృష్ణ, మధుసూదన్ పిళ్లే తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డైరీ



ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ బుధవారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

ఎమ్మెల్సీ డైరీ



ఎమ్మెల్సీ వెంకన్న బుధవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్ Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

అవస్థలు.. ఆందోళన..

- ఫ్రైజర్‌పేట మోటూరు హనుమంతరావు నగరపాలక సంస్థ పాఠశాలలో వసతులు కరువు
- శిథిలావస్థకు చేరిన షెడ్డు
- ధ్వంసమైన ఫ్లోరింగ్
- వాన కురిస్తే కారడమే..



ఫ్రైజర్‌పేటలో హనుమంతరావు స్కూల్

చిట్టినగర్ : నగరపాలక సంస్థ పాఠశాలలపై అధికారులు, పాలకుల మాటలకు చేతలకు పొంతన ఉండటం లేదు. వసతులు కొరవడినా పట్టించుకున్న వారే లేరు. శిథిలావస్థకు చేరిన రేకుల షెడ్లు, భవనాల శ్లాబ్‌ల నుంచి చెమ్మ దిగుతున్నా స్పందించే వారే కరువయ్యారు. చినుకు పడితే విద్యార్థులు నీటిలో కూర్చోవాల్సిందే. శిథిలావస్థకు చేరిన రేకుల షెడ్డు ఎప్పుడు తమపై పడుతుందోనని ఫ్రైజర్‌పేట మోటూరు హనుమంతరావు నగరపాలక సంస్థ పాఠశాల విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. నిన్న మొన్నటి వరకు కూలేందుకు సిద్ధంగా ఉన్న



పగుళ్లు కనపడకుండా రాయి, గోనె సంచులు

రేకుల షెడ్డులోనే విద్యార్థులు కాలం గడిపారు. ఆ షెడ్డు శిథిలావస్థకు చేరడంతో పక్కనే ఉన్న భవనం గదుల్లో విద్యార్థులను సర్ది పాఠాలు బోధిస్తున్నారు. అక్కడ కూడా వర్షం కురిస్తే శ్లాబ్ నుంచి నీరు దిగుతోంది. పలుచోట్ల ఫ్లోరింగ్ దెబ్బతిని గుంతలు పడ్డాయి. ఫస్ట్ ఫ్లోర్‌కు వెళ్లే మెట్ల భాగం దెబ్బతింది.

80 మంది పైగా విద్యార్థులు

పాఠశాలలో ఫ్రైజర్‌పేటతోపాటు, వించిపేట ఫోర్మెన్ బంగళాకు చెందిన సుమారు 70 నుంచి 100 మంది విద్యార్థులు వస్తారు. ఫస్ట్ ఫ్లోర్‌తో సహా నాలుగు గదులతో పాఠశాల ఉంది. దీనిలో ఒకదాన్ని కార్యాలయానికి కేటాయించారు. మిగిలిన మూడు గదులు చిన్నవి. ఇవి విద్యార్థులకు సరిపోవడం లేదు. దీంతో కొంతకాలం క్రితం వరకు కొంతమంది విద్యార్థులకు శిథిలావస్థకు చేరిన రేకుల షెడ్డులో పాఠాలు బోధించారు. షెడ్డు గోడలు పెచ్చులు ఊడటంతోపాటు పలుచోట్ల రేకులు పగలిపోయాయి. దీంతో పక్కన ఉన్న భవనంలోనే అందరినీ కూర్చోపెడుతున్నారు. ప్రస్తుతం ఆ రేకుల షెడ్డులోనే మధ్యాహ్న భోజన సామగ్రిని ఉంచి అక్కడే వంట చేస్తున్నారు. ఎప్పుడు షెడ్డు కూలుతుందోనని వారు



అధ్వానం.. షెడ్డు

భయపడుతున్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మరికొన్ని రోజుల్లో పరిష్కారం

పాఠశాలలో రేకుల షెడ్డు మరమ్మతులకు గురికావడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమే. సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లా. ఇటీవల జరిగిన కౌన్సిల్ పెట్టాను. మరికొన్ని రోజుల్లో సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. **- బీజాన్‌బి, కార్పొరేటర్**



షెడ్డులోనే 'మధ్యాహ్నం' వంట

పొంగుతున్న మ్యాన్‌హోల్



ఊర్మిళానగర్ రోడ్డులో కొంతకాలంగా యూజీడీ మ్యాన్‌హోల్ లీకవుతోంది. మురుగునీరు రోడ్డుపైకి చేరడంతో వాహనాలు వెళ్లినప్పుడు మురుగు చింది పాదచారులపై పడుతోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది. -కబేళా

నాయీ బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయండి



కార్యవర్గ సమావేశంలో నాయీ బ్రాహ్మణ సంఘం నేతలు

కబేళా : నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వి.రామారావు కోరారు. విద్యాధరపురం నాలుగు స్తంభాల సెంటర్‌లో మంగళవారం నాయీ బ్రాహ్మణ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని చెప్పారు. కాపు కార్పొరేషన్ తరహాలో తమకూ ఏర్పాటుచేయాలన్నారు. ప్రత్యేకంగా రుణాలు ఇవ్వాలని, షాపులకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్‌ను అందించాలని డిమాండ్ చేశారు. పేరు చివర నాయీ అని పెట్టుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నేతలు మల్లేశ్వరరావు, ఎ.శివముక్తి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు

అజిత్‌సింగ్‌నగర్ : దేవినగర్‌లో మురుగునీటి సమస్యను అధిగమించడానికి డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు నడుం బిగించారు. ఈ సమస్యను ఇప్పటికే కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లిన ఆయన మంగళవారం సర్కిల్-2 ఈఈ శ్రీనివాస్‌తో కలసి ఈ ప్రాంతంలో పర్యటించారు. రైల్వేట్రాక్ వెంట దేవినగర్ ఏడో రోడ్డులో కాలువ నిర్మాణ పనులకు సంబంధించి చర్చించారు. ప్రణాళికలు రూపొందించి, త్వరలోనే పనులు చేపడతామని అధికారులు చెప్పారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులతో పాటు డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గొట్టుముక్కల శేషంరాజు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

● 53వ డివిజన్ బుడమేరు మధ్యకట్టలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కార్మికుడికి చంద్రన్న బీమా పథకం నుంచి తక్షణ సాయంగా మంజూరైన రూ. 5 వేలను మంగళవారం సంబంధిత సిబ్బంది, డిప్యూటీ మేయర్ రమణారావు, ఆ కుటుంబసభ్యులకు అందజేశారు. నెలలో మరో రూ.25 వేలు మంజూరవుతాయని తెలిపారు.

ప్రకృతి నుంచి ఆరోగ్యం

వన్‌టౌన్ : ప్రకృతి నుంచి మానవులకు చక్కటి ఆరోగ్యం లభిస్తుందని బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా ఇథనో బోటనిస్ట్, వృక్ష శాస్త్ర వేత్త డాక్టర్ కొప్పుల హేమాద్రి అన్నారు. పాత బస్తీలోని కేబీఎన్ కళాశాల వృక్ష శాస్త్ర విభాగం రోల్ ఆఫ్ ట్రైబల్ మెడిసిన్ ప్లాంట్స్ అంశంపై మంగళవారం సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గిరిజన వైద్య విధానం విశేషమైనదన్నారు. ఔషధ మొక్కలపై లోతైన అధ్యయనం జరగాలన్నారు. ఎలిట్రెరియా అనే శాస్త్రీయ నామంతో పిలిచే మొక్క ద్వారా క్యాన్సర్‌ను, సర్పగంధిని దెబ్బలు త్వరగా నయం చేయటానికి వినియోగించవచ్చన్నారు. ఇలాంటి వాటిని గిరిజన మొక్కలుగా పిలుస్తున్నారని వివరించారు. వీటిపై మరింత అధ్యయనం కొనసాగాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ డాక్టర్ హేమాద్రి సుమారు 25 రకాల నూతన మొక్కలను ప్రపంచానికి పరిచయం చేయటం గొప్ప విషయమన్నారు. సుదీర్ఘ కాలం మొక్కలపై అధ్యయనం చేసిన ఆయన ప్రకృతికి విలువైన సేవలందించారని, మానవాళికి విలువైన సమాచారాన్ని సేకరించారని కొనియాడారు. కార్యక్రమంలో జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వి.సుభాషిణి, అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, వృక్ష శాస్త్ర విభాగాధిపతి సీహెచ్ రాధిక తదితరులు పాల్గొన్నారు.



కేబీఎన్‌లో జరిగిన సదస్సులో విద్యార్థులు (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న హేమాద్రి

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా..

చిట్టినగర్ : టీడీపీ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని 30వ డివిజన్ కార్పొరేటర్ గుర్రం కనకదుర్గ అన్నారు. ఇటీవల ఓ రోడ్డు ప్రమాదంలో డివిజన్‌కు చెందిన మురళి మరణించాడు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ గుర్రం కనకదుర్గ అతని భార్య విజయకు వితంతు పింఛన్ మంజూరు చేయించారు. ఈ మేరకు మంగళవారం కె.ఎల్.రావుపార్కు రోడ్డులోని కార్పొరేటర్ కార్యాలయంలో.. మంజూరైన పింఛన్‌ను అందజేశారు. ఆమె మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి ప్రమాద బీమా రూ. 2 లక్షలు వచ్చేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టీడీపీ నగర ఉపాధ్యక్షుడు గుర్రం కొండ, ఏఎంహెచ్‌వో రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల మానవహారం

వన్‌టౌన్ : సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కాంట్రాక్ట్, ద్వాక్వా, సీఎంఈవై కార్మికులు మంగళవారం పాత బస్తీ నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద మానవహారాన్ని ఏర్పాటుచేశారు. సి.ఐ.టి.యు. పశ్చిమ నగర ప్రధాన కార్యదర్శి బి.సత్య బాబు, ఎ.ఐ.టి.యు.సి. మున్సిపల్ అధ్యక్షుడు జె.జేమ్స్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తమ ఉపాధిని కాలరాసే జీవో 279 రద్దు చేయాలని, కాంట్రాక్ట్ విధానం వద్దని పోరాటం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నిరంకుశ జీవోలు రద్దు చేయాలని సంఘాల ఆధ్వర్యాన పలు కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎ.ఐ.టి.యు.సి. జిల్లా నేత జె.రమేష్, మునిసిపల్ నగర గౌరవాధ్యక్షుడు టి.నాగేశ్వరరావు, పద్మ, సి.ఐ.టి.యు. వెస్ట్ కమిటీ అధ్యక్షుడు ఇ.వి.నారాయణ, జాయింట్ సెక్రటరీ ఎస్.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తట్టు, రుబెల్లాను తరిమికొడదాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జలీల్‌ఖాన్


చిన్నారులకు టీకాలు వేస్తున్న కార్పొరేటర్ గుర్రం కనకదుర్గ

వన్‌టౌన్ : తట్టు (మీజిల్స్), రుబెల్లా అనే ప్రాణాంతక వ్యాధులను తరిమికొట్టాలని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ అన్నారు. పాతబస్తీలోని అట్కిన్‌సన్ స్కూల్‌లో మంగళవారం టీకాలు వేసే కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు తట్టు, రుబెల్లా వ్యాధుల నుంచి చిన్నారులను కాపాడాలంటూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. పిల్లలకు టీకాలను వేయించడంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి వచ్చే నెల 8 వరకు టీకాల కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అట్కిన్‌సన్ స్కూల్ ప్రిన్సిపాల్ బాలపుష్పం, డాక్టర్ భారతి, సీవో సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

● **చిట్టినగర్** : 2020లోపు తట్టు-రుబెల్లా లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని 30వ డివిజన్ కార్పొరేటర్ గుర్రం కనకదుర్గ అన్నారు. మంగళవారం కె.ఎల్.రావు పార్కు రోడ్డులో ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రంలో పలువురు చిన్నారులకు కార్పొరేటర్ గుర్రం కనకదుర్గ ఎంఆర్ టీకాలను వేశారు. ఆమె మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు తప్పకుండా టీకాలు వేయించాలన్నారు.కార్యక్రమంలో హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంలా ఎంఆర్

పాయకాపురం : మీజిల్స్(తట్టు), రుబెల్లా వ్యాధుల నియంత్రణకు ప్రభుత్వం చేపట్టిన టీకాల కార్యక్రమం శివారు ప్రాంతంలో మంగళవారం ఉద్యమంలా జరిగింది. ఆరోగ్యకేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆరోగ్య సిబ్బంది చిన్నారులకు ఉచితంగా టీకాలు వేశారు.

శాంతినగర్, రాజీవ్‌నగర్ కండ్రికకాలనీ, ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో పలువురు తల్లిదండ్రులు పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకాలను వేయించారు. కార్యక్రమంలో కండ్రికకాలనీ ఆరోగ్యకేంద్రం డాక్టర్ లావణ్య, ఏఎన్ఎంలు దుర్గాలక్ష్మి, వీణ క్రిస్టియానా పాల్గొన్నారు.

● ఆగస్టు ఒకటో తేదీనుంచి టీకాలను వేసే కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ చేపట్టింది. సెప్టెంబర్ 8వరకు పిల్లలకు ఉచితంగా టీకాలు వేస్తారు. స్థానికంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు, వీఎంసీ ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఈ టీకాలు అందుబాటులో ఉంటాయి. తొమ్మిది నెలల నుంచి 15సంవత్సరాల పిల్లల వరకు ప్రతి ఒక్కరికీ ఈ టీకాలు వేయించడం తప్పనిసరి.



సింగ్‌నగర్‌లో అవగాహన ర్యాలీ

ఉపయోగాలు ఇవీ

మీజిల్స్ (తట్టు) టీకాలు వేయిస్తే ప్రాణాంతకమైన న్యుమోనియా, మెదడువాపు, విరేచనాలు దరిచేరవు. రుబెల్లా టీకాలు వేయిస్తే కంటి, వినికిలోపం, గుండె, మెదడు సంబంధిత వ్యాధులు చిన్నారుల దరిచేరవు.

పిల్లలకు మీజిల్స్- రుబెల్లా వ్యాక్సిన్ వేయిద్దాం

అజిత్‌సింగ్‌నగర్ : తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు మీజిల్స్- రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలని కోరుతూ లయన్స్‌క్లబ్ ఆఫ్ విజయవాడ సుప్రీమ్, వివేకానంద సెంటినరీ స్కూల్ విద్యార్థులు మంగళవారం అజిత్‌సింగ్‌నగర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఏపీ మల్టీపుల్ కౌన్సిల్ ఛైర్మన్, లయన్ ముల్పూరి ఉపేంద్రరావు మాట్లాడుతూ 40 రోజుల పాటు నగరంలోని అన్ని ప్రభుత్వ హాస్పటల్స్, పాఠశాలలు, ఆరోగ్యకేంద్రాల్లో పిల్లలకు వ్యాక్సిన్ వేయించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. దీనిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.అప్పలరాజు, చక్రధర్, జోనల్ ఛైర్‌పర్సన్ సాయిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.వి.రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మకు వందనం


తేలప్రోలు రాజా హైస్కూల్లో పిల్లలకు తల్లుల దీవెనలు

చిట్టినగర్ : సృష్టిలో తియ్యనైన పదం అమ్మ అని పిల్లల వైద్యురాలు వి. శ్రీదేవి అన్నారు. మంగళవారం కొత్తపేట తేలప్రోలు రాజా హైస్కూల్లో అమ్మకు వందనం అనే కార్యక్రమం నిర్వహించారు. ప్లే స్కూల్ నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థుల తల్లులు పాల్గొని తమ పిల్లలకు దీవెనలు అందించారు. తొలుత విద్యార్థులు, వారి తల్లులు అంతా కలిసి స్కూల్ ప్రాంగణంలో సరస్వతీదేవికి పూజలు చేశారు. ఆమె మాట్లాడుతూ విలువ కట్టలేనిది అమ్మ ప్రేమ అన్నారు. పిల్లల పెంపకంలో తల్లికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. అమ్మను జీవితాంతం గుర్తుంచుకోవాలని, ప్రతి ఒక్కరిలో తల్లిని చూడాలని సూచించారు. ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ అనురాగానికి ఆప్యాయతకు మారుపేరు అమ్మ అని, కానీ నేటి సమాజంలో ఆమెను కొందరు నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.


సరస్వతి పూజలో డాక్టర్ శ్రీదేవి, తదితరులు

గడువు ముగిసినా పార్కింగ్ ఫీజు వసూలు!


సిల్కో షోరూం ఎదురుగా వాహనాల పార్కింగ్

విజయవాడ, సెంట్రల్ : లెనిన్ సెంటర్‌లో అనధికారకంగా పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారని వాహనచోదకులు ఆరోపిస్తున్నారు. లెనిన్ సెంటర్‌లో కార్పొరేషన్ పార్కింగ్ ఫీజు వసూలుకు ఆక్షన్ పెట్టింది. లీజు దారునికి గత నెల 19వ తేదీతో కాలపరిమితి ముగిసింది. అయినా తనకు కార్పొరేషన్ గడువు పొడిగించిందని చెబుతూ లీజు దారుడు లెనిన్ సెంటర్‌లో పార్కు చేసిన ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలకు ఫీజు వసూలు చేస్తున్నాడని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ద్విచక్రవాహనానికి రూ. 5, కారుకు రూ. 10 తీసుకుంటున్నారని వాపోతున్నారు. కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం ఉండటం లేదని, ఇప్పటికైనా దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లీజు ముగిసిన తర్వాత కూడా అనధికారికంగా వసూలు చేయడంపై అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు డిమాండ్ చేస్తున్నారు.

మరో అక్రమ నిర్మాణం కూల్చివేత

● రంధ్రాలు కాదు.. పూర్తిగా తొలగించిన సిబ్బంది


కట్టర్‌తో ఇనుపచువ్వలు తొలగిస్తున్న సిబ్బంది

ఆంధ్రజ్యోతి, విజయవాడ : వీఎంసీ కమిషనర్ మరో అక్రమ భవనాన్ని కూల్చివేయించారు. అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాన్ని నేలమట్టం చేయించారు. గవర్నర్‌పేటలోని తిలోత్తమ హోటల్ వద్ద ఓ అపార్ట్‌మెంట్‌లో పెంట్ హౌస్ నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం సాయంత్రం కూల్చివేశారు. అయితే కేవలం రంధ్రాలు చేయడంతో సరికాదని, పూర్తిగా కూల్చివేయాలన్న కమిషనర్ జె.నివాస్ ఆదేశాల మేరకు ఇనుపచువ్వలతో సహ నిర్మాణాన్ని పూర్తిగా తొలగించారు.

తల్లి పాల వారోత్సవ ర్యాలీ

పాయకాపురం : స్థానిక 55వ డివిజన్ శాంతినగర్‌లో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ మంగళవారం జరిగింది. తల్లిపాల విశిష్టతను అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, మహిళలకు వివరించారు. అనంతరం పలు వీధుల్లో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పిరియా జగదాంబ, టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు దాసరి కనకారావు, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు పిరియా సోమేశ్వరరావు, పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అమరనాథ్ పాల్గొన్నారు.



శాంతినగర్‌లో తల్లిపాల వారోత్సవ ర్యాలీలో టీడీపీ నేతలు

ఎమ్మెల్యే డైరీ



ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు బుధవారం నగరంలో ఉండరు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి ప్రచారం నిమిత్తం అక్కడకు వెళ్లారు.

ఎమ్మెల్సీ డైరీ



ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న బుధవారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

సింగ్‌నగర్, పాయకాపురం, సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, గవర్నర్‌పేట, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 8885972333 -సత్యనారాయణపురం

గోతుల రోడ్లు.. తస్మాత్ జాగ్రత్త

గోతుల రోడ్లపై అప్రమత్తంగా ఉండకపోతే ఇబ్బందులు పడటమే. ఇటీవల ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు 56వ డివిజన్ వాంబేకాలనీ రోడ్లు గోతులమయంగా మారాయి. పైపులరోడ్డు నుంచి వాంబేకాలనీకి వెళ్లే రహదారిపై శ్మశానవాటికల వద్ద రోడ్డు మధ్యలో గొయ్యి పడింది. దీంతో వాహనచోదకులు అవస్థ పడుతున్నారు. రిజర్వాయర్ వైపు నుంచి వాంబేకాలనీకి వెళ్లే ప్రధాన రహదారిపై అడుగుకో గొయ్యి ఏర్పడింది. 56వ డివిజన్ టీడీపీ ఆఫీస్, కార్పొరేటర్ కార్యాలయం సమీపంలో నాలుగురోడ్ల జంక్షన్‌లో రోడ్డుపై కంకరరాళ్లు పైకి తేలి కనిపిస్తున్నాయి. బస్సులు, ఇతర భారీ వాహనాలు వెళ్లినప్పుడు ఆ రాళ్లు ఎగిరి పాదచారులు, ఇతర వాహనచోదకులపై పడుతున్నాయి. నిత్యం ఈ రోడ్లపై గోతులను దాటుకుంటూ వెళ్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు వాటిని పూడ్చేందుకు చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. రాత్రి పూట రాకపోకలు సాగించే వారు రోడ్డేదో.. గొయ్యేదో కనబడక ప్రమాదాలబారిన పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లకు మోక్షం కల్పించాలని వాంబేకాలనీ వాసులు కోరుతున్నారు. - అజిత్‌సింగ్‌నగర్



వాంబేకాలనీ ముఖ్యకూడలిలో గోతులు



పైపులరోడ్డు శ్మశానవాటిక ఎదురుగా రోడ్డుపై గొయ్యి



శ్రీరాం ఎనర్జీ ప్లాంట్ ఎదురుగా..



వాంబేకాలనీ ప్రధాన రోడ్డుపై

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

సత్యనారాయణపురం : ముత్యాలంపాడు సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం పలుప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని డీఈ మురళీమోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మీనగర్, శ్రీనగర్, టీచర్స్ కాలనీ, రైల్వేకాలనీల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ ఉండదని పేర్కొన్నారు.

వెలుగునివ్వని ఎల్ఈడీ



ఎల్‌బీఎస్‌నగర్ పుచ్చలపల్లి సుందరయ్య స్కూల్ పక్కవీధిలో వెలగని ఎల్ఈడీ దీపాలు

పాయకాపురం : పాయకాపురం ఎల్‌బీఎస్ నగర్, ప్రకాష్‌నగర్ ప్రాంతాల్లో పలుచోట్ల వీధి దీపాలు వెలగడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ లైట్లు అధికారుల నిర్వహణ లోపంతో వెలుగులను పంచలేకపోతున్నాయి. ఎల్‌బీఎస్‌నగర్ పుచ్చలపల్లి సుందరయ్య ఎలిమెంటరీస్కూల్ పక్క వీధిలో పదిరోజులుగా దీపాలు పని చేయడం లేదని స్థానికులు చెబుతున్నారు. వీధి మొత్తం లైట్లు వెలగక చీకట్లో వెళ్తున్నామని అయినా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఇక ప్రకాష్‌నగర్‌లో పరిస్థితి చెప్పక్కర్లేదు. అధికారులు స్పందించి వీటికి మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు.

'నంద్యాల'లో ప్రచారానికి 'సెంట్రల్' శ్రేణులు



నంద్యాలలో ప్రచారానికి వెళ్లిన సెంట్రల్ ఎమ్మెల్యే ఉమాను కలిసిన టీడీపీ సెంట్రల్ శ్రేణులు

అజిత్‌సింగ్‌నగర్ : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఇప్పటికే అక్కడ రెండు దఫాలుగా ప్రచారం నిర్వహించారు. స్థానికంగా పరిచయాలు ఉన్న అర్బన్ కార్యాలయ కార్యదర్శి కళ్లే నాగేశ్వరరావు సెంట్రల్ టీడీపీ శ్రేణులతో కలసి అక్కడ ప్రచారంలో పాల్గొంటున్నారు. తొగట చేనేత కులసంఘం నేతలను కలసి టీడీపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరడంతో వారు సానుకూలంగా స్పందించి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. 47వ డివిజన్ కార్పొరేటర్ గండూరి మహేష్ బ్రాహ్మణ వర్గాలను కలసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఒక విడత ప్రచారం ముగించి వచ్చిన నేతలు తిరిగి సోమవారం అర్ధరాత్రి నంద్యాల బయలుదేరి వెళ్లారు. ఎమ్మెల్యే బొండా ఉమాను కలసి ప్రచార ప్రణాళికలు రూపొందించుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు వేమూరి రమేష్‌చౌదరి, తొగట చేనేత కులసంఘం రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ పి.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు

డిప్యూటీ మేయర్ రమణారావు



దేవినగర్‌లో అధికారులకు మురుగునీటి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తున్న డిప్యూటీ మేయర్ గోగుల

అజిత్‌సింగ్‌నగర్ : స్థానిక 53వ డివిజన్ పరిధిలోని దేవినగర్‌లో మురుగునీటి సమస్యను అధిగమించడానికి డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు నడుం బిగించారు. ఈ సమస్యను ఇప్పటికే కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లిన ఆయన మంగళవారం సర్కిల్-2 ఈఈ శ్రీనివాస్‌తో కలసి ఈ ప్రాంతంలో పర్యటించారు. రైల్వేట్రాక్ వెంట దేవినగర్ ఏజ్ రోడ్డులో కాలువ నిర్మాణ పనులకు సంబంధించి చర్చించారు. ప్రణాళికలు రూపొందించి, త్వరలోనే పనులు చేపడతామని అధికారులు చెప్పారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులతో పాటు డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గొట్టుముక్కల శేషంరాజు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు అండగా చంద్రన్న బీమా

అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన చంద్రన్న బీమా పేదకుటుంబాలకు అండగా నిలుస్తుందని డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు అన్నారు. 53వ డివిజన్ బుడమేరు మధ్యకట్టలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కార్మికుడికి చంద్రన్న బీమా పథకం నుంచి తక్షణ సాయంగా మంజూరైన రూ. 5 వేలను మంగళవారం సంబంధిత సిబ్బంది, డిప్యూటీ మేయర్, ఆ కుటుంబసభ్యులకు అందజేశారు. నెలలో మరో రూ.25 వేలు మంజూరవుతాయని డిప్యూటీ మేయర్ తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టుముక్కల శేషంరాజు, కెవిఎల్.రాజు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయండి



కార్యవర్గ సమావేశంలో నాయీ బ్రాహ్మణ సంఘం నేతలు

కబేళా : నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వి.రామారావు కోరారు. విద్యాధరపురం నాలుగు స్తంభాల సెంటర్‌లో మంగళవారం నాయీ బ్రాహ్మణ సంఘ కార్యవర్గ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని చెప్పారు. కాపు కార్పొరేషన్ తరహాలో తమకు ఏర్పాటుచేయాలన్నారు. ప్రత్యేకంగా రుణాలు ఇవ్వాలని, షాపులకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్‌ను అందించాలని డిమాండ్ చేశారు. పేరు చివర నాయీ అని పెట్టుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నేతలు మల్లేశ్వరరావు, ఎ.శివముక్తి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కండ్రికలో పింఛన్ల పంపిణీ

పాయకాపురం : కండ్రికకాలనీ, రాజీవ్‌నగర్, శాంతినగర్ కమ్యూనిటీ హాళ్లలో మంగళవారం పింఛన్ల పంపిణీ చేశారు. స్థానిక కార్పొరేటర్లు, వీఎంసీ యూసీడీ విభాగం సీఓలు, సోషల్‌వర్కర్లు వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పైడి తులసి, పిరియా జగదాంబ, సూపర్‌బజార్ డైరెక్టర్ పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాల వారోత్సవ ర్యాలీ

పాయకాపురం : స్థానిక 55వ డివిజన్ శాంతినగర్‌లో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ మంగళవారం జరిగింది. తల్లిపాల విశిష్టతను అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, మహిళలకు వివరించారు. అనంతరం పలు వీధుల్లో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పిరియా జగదాంబ, టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు దాసరి కనకారావు, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు పిరియా సోమేశ్వరరావు, పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అమరనాధ్ పాల్గొన్నారు.



ఉద్యమంలా ఎంఆర్



కండ్రికకాలనీ ఆరోగ్యకేంద్రంలో చిన్నారికి టీకా



సింగ్‌నగర్‌లో విద్యార్థులు, లయన్స్ సభ్యుల అవగాహన ర్యాలీ

తట్టు, రుబెల్లా వ్యాధుల నియంత్రణకు ఉచితంగా టీకాలు

పాయకాపురం : మీజిల్స్(తట్టు), రుబెల్లా వ్యాధుల నియంత్రణకు ప్రభుత్వం చేపట్టిన టీకాల కార్యక్రమం శివారు ప్రాంతంలో మంగళవారం ఉద్యమంలా జరిగింది. ఆరోగ్యకేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆరోగ్య సిబ్బంది చిన్నారులకు ఉచితంగా టీకాలు వేశారు. శాంతినగర్, రాజీవ్‌నగర్ కండ్రికకాలనీ, ప్రకాష్‌నగర్ ప్రాంతాల్లో పలువురు తల్లిదండ్రులు పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకాలను వేయించారు. కార్యక్రమంలో కండ్రిక కాలనీ ఆరోగ్యకేంద్రం డాక్టర్ లావణ్య, ఏఎన్ఎంలు దుర్గాలక్ష్మి, వీఈ క్రిస్టియానా పాల్గొన్నారు.

● ఆగస్టు ఒకటో తేదీనుంచి టీకాలను వేసే కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ చేపట్టింది. సెప్టెంబర్ 8వరకు పిల్లలకు ఉచితంగా టీకాలు వేస్తారు. స్థానికంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు, వీఎంసీ ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఈ టీకాలు అందుబాటులో ఉంటాయి. తొమ్మిది నెలల నుంచి 15సంవత్సరాల పిల్లల వరకు ప్రతి ఒక్కరికీ ఈ టీకాలు వేయించడం తప్పనిసరి.

ఉపయోగాలు ఇవీ

మీజిల్స్ (తట్టు) టీకాలు వేయిస్తే ప్రాణాంతకమైన న్యుమోనియా, మెదడువాపు, విరేచనాలు దరిచేరవు. రుబెల్లా టీకాలు వేయిస్తే కంటి, వినికి లోపం, గుండె, మెదడు సంబంధిత వ్యాధులు చిన్నారుల దరిచేరవు.

పిల్లలకు మీజిల్స్- రుబెల్లా వ్యాక్సిన్ వేయిద్దాం

అజిత్‌సింగ్‌నగర్ : తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు మీజిల్స్- రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలని కోరుతూ లయన్స్‌క్లబ్ ఆఫ్ విజయవాడ సుప్రీమ్, వివేకానంద సెంటినరీ స్కూల్ విద్యార్థులు మంగళవారం అజిత్‌సింగ్‌నగర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఏపీ మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్మన్, లయన్ ముల్పూరి ఉపేంద్రరావు మాట్లాడుతూ 40 రోజుల పాటు నగరంలోని అన్ని ప్రభుత్వ హాస్పటల్స్, పాఠశాలలు, ఆరోగ్యకేంద్రాల్లో పిల్లలకు వ్యాక్సిన్ వేయించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. దీనిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.అప్పలరాజు, చక్రధర్, జోనల్ ఛైర్‌పర్సన్ సాయిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.వి.రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 279ని రద్దు చేయండి



పైపులరోడ్డులో పారిశుధ్య కార్మికుల మానవహారం

అజిత్‌సింగ్‌నగర్ : జీవో నెంబర్ 279ని రద్దు చేయాలని పారిశుధ్య కార్మికులు డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్మికులకు పని భద్రత లేకుండా చేసే జీవో నెంబర్ 279ని రద్దు చేయాలని కోరుతూ మునిసిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యాన పారిశుధ్య కార్మికులు మంగళవారం సాయంత్రం పైపులరోడ్డు కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. జేఏసీ నేత కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం మునిసిపల్ కార్మికులను ఇంటికి పంపించే కుట్రకు పాల్పడుతూ జీవో విడుదల చేసిందన్నారు. పాలకుల తీరు మారకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కరోతి దుర్గారావు, సాంబిరెడ్డి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ కలయిక..



వైసీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణును మంగళవారం ఆ పార్టీకి చెందిన 54వ డివిజన్ నేతలు కలిశారు. ఎన్.శివప్రసాద్ ఆధ్వర్యంలో డివిజన్ ముఖ్యనేతలు మల్లాదిని కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్‌మీరా, ఎన్.సాయిబాబు, వేణు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.
- అజిత్‌సింగ్‌నగర్

గడువు ముగిసినా పార్కింగ్ ఫీజు వసూలు!





సిల్కో షోరూం ఎదురుగా వాహనాల పార్కింగ్ (ఇన్‌సెట్‌లో) బీసెంట్ రోడ్డులో నిలిపిన వాహనాలు

విజయవాడ, సెంట్రల్ : లెనిన్ సెంటర్‌లో అనధికారికంగా పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారని వాహనచోదకులు ఆరోపిస్తున్నారు. లెనిన్ సెంటర్‌లో కార్పొరేషన్ పార్కింగ్ ఫీజు వసూలుకు ఆక్షన్ పెట్టింది. లీజు దారునికి గత నెల 19వ తేదీతో కాలపరిమితి ముగిసింది. అయినా తనకు కార్పొరేషన్ గడువు పొడిగించిందని చెబుతూ లీజు దారుడు లెనిన్ సెంటర్‌లో పార్కు చేసిన ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలకు ఫీజు వసూలు చేస్తున్నాడని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ద్విచక్రవాహనానికి రూ. 5, కారుకు రూ. 10 తీసుకుంటున్నారని వాపోతున్నారు. కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం ఉండటం లేదని, ఇవ్వకపోతే దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లీజు ముగిసిన తర్వాత కూడా అనధికారికంగా వసూలు చేయడంపై అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రకృతి నుంచి ఆరోగ్యం





కేబీఎన్‌లో జరిగిన సదస్సులో విద్యార్థులు (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న హేమాద్రి

వన్‌టౌన్ : ప్రకృతి నుంచి మానవులకు చక్కటి ఆరోగ్యం లభిస్తుందని బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా ఇథనో బోటనిస్ట్, వృక్ష శాస్త్రవేత్త డాక్టర్ కొప్పుల హేమాద్రి అన్నారు. పాతబస్తీలోని కేబీఎన్ కళాశాల వృక్ష శాస్త్ర విభాగం రోల్ ఆఫ్ ట్రైబల్ మెడిసిన్ ప్లాంట్స్ అంశంపై మంగళవారం సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గిరిజన వైద్య విధానం విశేషమైనదన్నారు. ఔషధ మొక్కలపై లోతైన అధ్యయనం జరగాలన్నారు. ఎలిట్రెరియా అనే శాస్త్రీయ నామంతో పిలిచే మొక్క ద్వారా క్యాన్సర్ వ్యాధిని, సర్పగంధిని దెబ్బలు త్వరగా నయం చేయటానికి వినియోగించచ్చని తెలిపారు. ఇలాంటి వాటిని గిరిజన మొక్కలుగా పిలుస్తురన్నారని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ డాక్టర్ హేమాద్రి సుమారు 25 రకాల నూతన మొక్కలను ప్రపంచానికి పరిచయం చేయడం గొప్ప విషయమన్నారు. సుదీర్ఘ కాలం మొక్కలపై అధ్యయనం చేసిన ఆయన ప్రకృతికి విలువైన సేవలందించారని, మానవాళి కోసం విలువైన సమాచారాన్ని సేకరించారని కొనియాడారు. కార్యక్రమంలో జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వి.సుభాషిణి, అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, వృక్ష శాస్త్ర విభాగాధిపతి సీహెచ్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

మరో అక్రమ నిర్మాణం కూల్చివేత

● రంధ్రాలు కాదు.. పూర్తిగా తొలగించిన సిబ్బంది



కట్టర్‌తో ఇనుపచువ్వలను తొలగిస్తున్న సిబ్బంది

ఆంధ్రజ్యోతి, విజయవాడ : వీఎంసీ కమిషనర్ మరో అక్రమ భవనాన్ని కూల్చివేయించారు. అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాన్ని నేలమట్టం చేయించారు. గవర్నర్‌పేటలోని తిలోత్తమ హోటల్ వద్ద ఓ అపార్ట్‌మెంట్‌లో పెంట్ హౌస్ నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం సాయంత్రం కూల్చివేశారు. అయితే కేవలం రంధ్రాలు చేయడంతో సరికాదని, పూర్తిగా కూల్చివేయాలన్న కమిషనర్ జె.నివాస్ ఆదేశాల మేరకు ఇనుపచువ్వలతో సహా నిర్మాణాన్ని పూర్తిగా తొలగించారు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ బుధవారం నగరంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న బుధవారం పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

అయ్యప్పనగర్, పటమట, ఆటోనగర్, పటమటలంక, బెంజ్‌సర్కిల్, భారతీనగర్ మొగల్రాజపురం, గుణదల, కృష్ణలంక, రాణిగారితోట, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. క్లుప్తంగా సమస్య రాసి, మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నెంబర్ 9959545058 (పటమట)

మరో అక్రమ నిర్మాణం కూల్చివేత



కట్టర్‌తో ఇనుప చువ్వలను తొలగిస్తున్న సిబ్బంది

ఆంధ్రజ్యోతి, విజయవాడ : వీఎంసీ కమిషనర్ మరో అక్రమ భవనాన్ని కూల్చివేయించారు. అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాన్ని నేలమట్టం చేయించారు. గవర్నర్‌పేటలోని తిలోత్తమ హోటల్ వద్ద ఓ అపార్ట్‌మెంట్‌లో పెంట్ హౌస్ నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం సాయంత్రం కూల్చివేశారు. అయితే కేవలం రంధ్రాలు చేయ డంతో సరికాదని, పూర్తిగా కూల్చివేయాలన్న కమిషనర్ జె.నివాస్ ఆదేశాల మేరకు ఇనుపచువ్వలతో సహా నిర్మాణాన్ని పూర్తిగా తొలగించారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలివే

భారతీనగర్ : రింగ్‌రోడ్డు సెక్షన్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రింగ్ రోడ్డు సెక్షన్ ఏఈ కె.వీరయ్య చౌదరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ ప్రాంతాలలో సిద్ధార్థ నగర్, పాలీక్లినిక్ రోడ్డు, మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు.

పేదలకు మెరుగైన ఆరోగ్యం

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట: పేదలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. 11, 12 డివిజన్లకు చెందిన వారికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ 2,34,610 విలువజేసే చెక్కులను, స్వీట్ ప్యాకెట్లను ఆయన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ చెక్కులను 11వ డివిజన్‌కు చెందిన పురంశెట్టి విజయలక్ష్మికి రూ 30 వేలు, పొన్నంగంటి శివ లక్ష్మణ సతీష్‌కు రూ 80 వేలు, కొల్లి లక్ష్మికి రూ 16 వేలు, 12వ డివిజన్‌కు చెందిన గుత్తికొండ సరోజినికి రూ 1,08,610లు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అందజేశారు.

అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా

●కార్పొరేటర్ గొరిపర్తి నర్సింహారావు



కొత్తగా పెన్షన్ మంజూరైన వారికి రూ. వెయ్యి నగదును అందిస్తున్న కార్పొరేటర్ గొరిపర్తి నర్సింహారావు తదితరులు

కృష్ణలంక : అర్హులందరూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పొందాలని 23వ డివిజన్ కార్పొరేటర్ గొరిపర్తి నర్సింహారావు తెలిపారు. కృష్ణలంక శివశంకరపురంలోని బర్మా సీతారామయ్య ఎలిమెంటరీ స్కూల్ ఆవరణలో పెన్షన్ల పంపిణీ మంగళవారం జరిగింది. గొరిపర్తి మాట్లాడుతూ డివిజన్‌లో ఇప్పటి వరకు 1034 ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వుండగా ఈనెలలో కొత్తగా మరో ఐదు పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. టీడీపీ నాయకులు వెన్నా శంకరరావు, పోడూరి పవన్, బ్యాంకు కో ఆర్డినేటర్ శిల్ప తదితరులు పాల్గొన్నారు.

నేత్ర దానంతో అంధత్వ నిర్మూలన

పటమట : మరణించిన వారి నేత్రాలను దానం చేయడం ద్వారా అంధత్వాన్ని నిర్మూలించవచ్చుపని వాకర్స్ జిల్లా గవర్నర్ కొల్లూరి అన్నారు. యాదవుల బజారులోని ఉషోదయ పాఠశాలలో ఇంటర్నేషనల్ వాకర్స్, యనమలకుదురు వాకర్స్ క్లబ్, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నేత్రదానంపై అవగాహన సదస్సు జరిగింది. యనమలకుదురు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పొత్తూరి సీతారామారావు, వాసవీ క్లబ్ సభ్యురాలు దారా కరుణశ్రీ, పాఠశాల హెచ్ఎమ్ అక్కి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రజకుల సమస్యలు పరిష్కరిస్తా

రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ

కృష్ణలంక : కృష్ణలంక దోబీఘాట్‌లో సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు ఆర్.నారాయణ హామీ ఇచ్చారు.. ఆయన స్థానిక టీడీపీ నాయకులతో కలిసి కృష్ణలంక దోబీఘాట్‌ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రజకులు ఉతకాల్సిన బట్టలు నిలువ వుంచుకొనే రేకుల షెడ్డు అధ్వానంగా వుందని ఆయనకు తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ నిధుల నుంచి కొత్త రేకులు వేయడానికి రూ.30 వేలు మంజూరు అయినట్లు తెలిపారు. ఇక్కడ మెరుగైన డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిందిగా రజకులు విజ్ఞప్తి చేశారు. దోబీఘాట్‌లో సరైన మరుగుదొడ్లు లేవని, మంచినీరు సౌకర్యం లేదని నారాయణకు విన్నవించారు. వీటిని త్వరలోనే ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ దృష్టికి తీసుకెళ్లి బాగుచేయిస్తానని హామీ ఇచ్చారు. నారాయణ వెంట స్థానిక టీడీపీ, తెలుగు యువత నాయకులు అన్నారావు, గజ్జలకొండ కృష్ణ, మధు, నరేంద్ర, భార్గవ్, వకీల్ శ్రీను, సంజీవ్, సుందరయ్య, అప్పారావు, సుబ్రమణ్యం, శేషయ్య, నాగేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను గౌరవించాలి

సెంట్రల్ రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్

పటమట : విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులను గుర్తించి వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని విజయవాడ సెంట్రల్ రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ జి.వి. రామారావు అన్నారు. పటమటలోని గోవిందరాజులు మున్సిపల్ హైస్కూల్ పదో తరగతి 2017 ఫలితాల్లో అధిక శాతం ఉత్తీర్ణత రావడానికి కృషి చేసిన పాఠశాలకు చెందిన 22 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

జి.వి. రామారావు మాట్లాడుతూ సామాజిక దృక్పథంతో రోటరీ క్లబ్ సభ్యులంతా వివిధ రకాల సేవలను అందిస్తున్నామని అన్నారు. పూర్వం ఈ పాఠశాలకు కొన్ని వసతులను కల్పించామని తెలిపారు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు తమ వంతు సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎమ్ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు మీడియంలో 109 మందికి గాను 101 మంది ఉత్తీర్ణత సాధించగా, ఇంగ్లీషు మీడియంలో 104 మందికి గాను 101 మంది ఉత్తీరణత సాధించారన్నారు.

అనంతరం ఆయా సబ్జెక్టులకు వారీగా ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు జి. బాలగంగాధర్ తిలక్, కార్యదర్శి వి. కేశవరావు, ప్రోగ్రామ్ కమిటీ ఛైర్మన్ సిహెచ్ ఆంజనేయులు, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్కారం అందుకున్న ఉపాధ్యాయులతో గోవిందరాజులు పాఠశాల సిబ్బంది



యూజీడీ పైపు లైను లీక్

● వారం రోజులుగా రోడ్డు మీదే మురుగు నీరు

మొగల్రాజపురం: మొగల్రాజపురం ఆదాయ పన్ను శాఖ కార్యాలయం రోడ్డులోని వీకేఆర్ టవర్స్ ఎదురుగా యూజీడీ పైపు లైను వారం రోజు ల క్రితం పగిలింది. దీని నుంచి ఉదయం, సాయం త్రం వేళల్లో మల మూత్రాలతో కూడిన మురుగు నీరు రోడ్డు మీదకు వస్తోంది. ఈ నీరు కల్వర్టు వద్దకు నిలబడి పోతున్నాయి. ఈ కల్వర్టును ఇటీవలే ఎత్తు పెంచారు. దీని వల్ల ఈ నీరు కాల్వలోకి వెళ్లెడానికి మార్గం లేక అక్కడే నిలబడిపోయి మడుగులా తయారవుతోంది. ఇదే వీధిలో కళాశాల కూడా వుంది. కళాశాలకు వెళ్లే విద్యార్థులు, పాదచారులు ముక్కు మూసుకుని ఆ మురుగులో నడవలేక అవస్థలు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు, పాదచారులు వాపోతున్నారు.



రోడ్డు మీదుగా పారుతున్న మురుగునీరు



డ్రెయిన్‌లోకి వెళ్లే మార్గం లేక కల్వర్టు వద్ద మడుగులా తయారైన మురుగు నీరు

దత్తపీఠంలో మహాలక్ష్మి సుదర్శన యాగం 6న

పటమట : గణపతి సచ్చిదానంద స్వామి ఆదేశాను సారం పటమట దత్తపీఠంలో ఈ నెల 6న మహాలక్ష్మి సుదర్శన యాగం నిర్వహించనున్నట్లు దత్తపీఠ నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు నూట పదకొండు (111) హోమగుండాలతో 111 మంది దంపతులతో మహా పూర్ణాహుతి జరుగుతుందని తెలిపారు. యనమండ్రు వేణుగోపాల శాస్త్రి, వారి శిష్యులు మల్లాది సోదరుల పర్యవేక్షణలో యాగం జరుగుతుందని తెలియజేశారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు యాగం నిర్వహిస్తారన్నారు. యాగంలో పాల్గొనదలిచిన దంపతులు దత్తపీఠంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఎంఆర్ నివారణకు 15 సంవత్సరాల లోపు పిల్లలకు

టీకాలు వేయించండి

పటమట : తొమ్మిదేళ్ల నుంచి 15 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లల్లో వచ్చే రుబెల్లా, తట్టు (మీజిల్స్) (ఎంఆర్) వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా టీకాలను వేయించుకోవాలని మేయరు కోనేరు శ్రీధర్ పిలుపునిచ్చారు. పటమటలంకలోని నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం దగ్గరుండి టీకాలు వేయించారు. మేయర్ మాట్లాడుతూ నగరంలో వున్న సుమారు 12 లక్షల మంది జనాభాలో 2,09,628 మంది పిల్లలకు ఈ టీకాను వేయాల్సివుందని తెలిపారు.. అన్ని పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కేంద్రాలు, కమ్యూనిటీ హాల్స్ వద్ద టీకాలను వేస్తారని తెలిపారు. తల్లిదండ్రుల సూచన మేరకు ఏ ప్రాంతానికైనా వచ్చి ఆరోగ్య సిబ్బంది టీకాలను అందజేస్తారని తెలియజేశారు. టీకాలు వేయించే ముందు పిల్లలకు ఆరోగ్య సమస్యలుంటే వైద్యుల సలహాలు తీసుకుని తదుపరి టీకాలు వేయించుకోవాలని సూచించారు. శిక్షణ పొందిన, అనుభవజ్ఞులైన ఆరోగ్య కార్యకర్తల ద్వారా టీకాలను వేయిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య విభాగపు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **పాయకాపురం :** మీజిల్స్(తట్టు), రుబెల్లా వ్యాధుల నియంత్రణకు ప్రభుత్వం చేపట్టిన టీకాల కార్యక్రమం శివారు ప్రాంతంలో మంగళవారం ఉద్యమంలా జరిగింది. ఆరోగ్యకేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆరోగ్య సిబ్బంది చిన్నారులకు ఉచితంగా టీకాలు వేశారు. శాంతినగర్, రాజీవ్‌నగర్ కండ్రికకాలనీ, ప్రకాష్‌నగర్ ప్రాంతాల్లో పలువురు తల్లిదండ్రులు పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకాలను వేయించారు. కార్యక్రమంలో కండ్రికకాలనీ ఆరోగ్యకేంద్రం డాక్టర్ లావణ్య, ఏఎన్‌ఎంలు దుర్గాలక్ష్మి, వీఈ క్రిస్టియానా పాల్గొన్నారు.


విద్యార్థులకు టీకాలు వేయిస్తున్న మేయర్ కోనేరు శ్రీధర్

పిల్లలు టీకాలు వేసిన మేయర్ శ్రీధర్

● ఆగస్టు ఒకటో తేదీనుంచి టీకాలను వేసే కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ చేపట్టింది. సెప్టెంబర్ 8వరకు పిల్లలకు ఉచితంగా టీకాలు వేస్తారు. స్థానికంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు, వీఎంసీ ఆరోగ్యకేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఈ టీకాలు అందుబాటులో ఉంటాయి. తొమ్మిది నెలల నుంచి 15సంవత్సరాల పిల్లల వరకు ప్రతి ఒక్కరికీ ఈ టీకాలు వేయించడం తప్పనిసరి.

ఉపయోగాలు ఇవీ

మీజిల్స్ (తట్టు) టీకాలు వేయిస్తే ప్రాణాంతకమైన న్యుమోనియా, మెదడువాపు, విరేచనాలు దరిచేరవు. రుబెల్లా టీకాలు వేయిస్తే కంటి, వినికిలోపం, గుండె, మెదడు సంబంధిత వ్యాధులు చిన్నారుల దరిచేరవు.

తల్లి పాల వారోత్సవ ర్యాలీ

పాయకాపురం : స్థానిక 55వ డివిజన్ శాంతినగర్‌లో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ మంగళవారం జరిగింది. తల్లిపాల విశిష్టతను అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, మహిళలకు వివరించారు. అనంతరం పలు వీధుల్లో ర్యాలీని నిర్వహించారు.

ప్రకృతి నుంచి ఆరోగ్యం


విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతున్న హేమాద్రి



వన్‌టౌన్ : ప్రకృతి నుంచి మానవులకు చక్కటి ఆరోగ్యం లభిస్తుందని బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా ఇథనో బోటనిస్ట్, వృక్ష శాస్త్రవేత్త డాక్టర్ కొప్పుల హేమాద్రి అన్నారు. పాతబస్తీలోని కేబీఎన్ కళాశాల వృక్ష శాస్త్ర విభాగం రోల్ ఆఫ్ ట్రైబల్ మెడిసిన్ ప్లాంట్స్ అంశంపై మంగళవారం సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గిరిజన వైద్య విధానం విశేషమైనదన్నారు. ఔషధ మొక్కలపై లోతైన అధ్యయనం జరగాలన్నారు. ఎలిట్రెరియా అనే శాస్త్రీయ నామంతో పిలిచే మొక్క ద్వారా క్యాన్సర్ వ్యాధిని, సర్పగంధిని దెబ్బలు త్వరగా నయం చేయటానికి వినియోగించచ్చని తెలిపారు. ఇలాంటి వాటిని గిరిజన మొక్కలుగా పిలుస్తురన్నారని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ డాక్టర్ హేమాద్రి సుమారు 25 రకాల నూతన మొక్కలను ప్రపంచానికి పరిచయం చేయడం గొప్ప విషయమన్నారు. సుదీర్ఘ కాలం మొక్కలపై అధ్యయనం చేసిన ఆయన ప్రకృతికి విలువైన సేవలందించారని, మానవాళి కోసం విలువైన సమాచారాన్ని సేకరించారని కొనియాడారు. కార్యక్రమంలో జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వి.సుభాషిణి, అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, వృక్ష శాస్త్ర విభాగాధిపతి సీహెచ్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

అమ్మకు వందనం

చిట్టినగర్ : సృష్టిలో తియ్యనైన పదం అమ్మ అని పిల్లల వైద్యురాలు వి. శ్రీదేవి అన్నారు. మంగళవారం కొత్తపేట తేలప్రోలు రాజా హైస్కూల్లో అమ్మకు వందనం అనే కార్యక్రమం నిర్వహించారు. ప్లే స్కూల్ నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థుల తల్లులు పాల్గొని తమ పిల్లలకు దీవెనలు అందించారు. తొలుత విద్యార్థులు, వారి తల్లులు అంతా కలసి స్కూల్ ప్రాంగణంలో సరస్వతీదేవికి పూజలు చేశారు. ఆమె మాట్లాడుతూ పిల్లల పెంపకంలో తల్లికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రిన్సిపాల్ గంగాధర్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.


తేలప్రోలు రాజా హైస్కూల్లో పిల్లలకు తల్లుల దీవెనలు

పెండింగ్‌లోని వేతనాలు చెల్లించండి

ముస్లిం సంక్షేమ సమితి



మాట్లాడుతున్న ముక్తార్ అలి

లబ్బీపేట : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఇమాం మౌజన్‌ల వేతనాలను వెంటనే చెల్లించాలని ముస్లిం సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముక్తార్ అలి డిమాండ్ చేశారు. లబ్బీపేటలోని ఆయన కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇమాం, మౌజన్‌ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం వివరాలు సేకరించి చాలాకాలం అయిందని కానీ వాటిలో పది శాతం మాత్రమే ఫలితాలు అందాయని తెలిపారు. నగరంలో 147 మసీదులు ఉంటే వాటిలో కూడా సుమారు 20 శాతం లోపు వాటికి మాత్రమే ఫలితాలు అందజేశారని ముస్లిం సంక్షేమ శాఖకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా గౌరవ వేతనాల చెల్లింపుల్లో కాలయాపన చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం ప్రయోజనాలను ఇప్పటికీ అందరూ అందుకోలేక పోతున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇమాం మౌజన్‌ల వేతనాలు సాధ్యమైనంత త్వరగా వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు సమితి సభ్యులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 279ని రద్దు చేయండి


పైపులరోడ్డులో పారిశుధ్య కార్మికుల మానవహారం

అజిత్‌సింగ్‌నగర్ : జీవో నెంబర్ 279ని రద్దు చేయాలని పారిశుధ్య కార్మికులు డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్మికులకు పని భద్రత లేకుండా చేసే జీవో నెంబర్ 279ని రద్దు చేయాలని కోరుతూ మునిసిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యాన పారిశుధ్య కార్మికులు మంగళవారం సాయంత్రం పైపులరోడ్డు కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు.

ఉచిత ఫిజియో థెరపి శిబిరం నేడు

పటమట: న్యూఆర్టీసీ కాలనీలో బుధవారం ఉచిత ఫిజియోథెరపి శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వాసవి ఫిజియో థెరపి వారు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఫిజియో థెరపిస్టు సోమరాజు గుప్తా ఆధ్వర్యంలో ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం రాత్రి ఏడు గంటల వరకు శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మెడ, కీళ్ల నొప్పులు, సయాటికా, ఆర్థరైటిస్ సమస్యలను ఫిజియో థెరపీ ద్వారా నియంత్రించు కోవడానికి సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు.